


తెలుగు జాతీయ దినపత్రిక

# వార్త

epaper.vaartha.com WWW.VAARTHA.COM





తాడేపల్లిగూడెం : fb.com/vaartha

Published from Tadepalligudem, Vijayawada, Hyderabad, Visakhapatnam, Rajahmundry, Guntur, Nizamabad, Ongole, Warangal, Tirupathi, Kadapa, Kurnool, Anantapur, Karimnagar, Mahabubnagar, Khammam, Nellore, Nalgonda, Srikakulam

8-5-2024 బుధవారం సంపుటి: 30 సంచిక: 98 పేజీలు: 10+4 వెల: 6.50







## ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర వికాసానికి
## మోదీ గ్యారెంటీ

భారత ప్రధాని శ్రీ నరేంద్ర మోదీ గారు పాల్గొంటున్న
ఎన్నికల ప్రచార కార్యక్రమాలకు లక్షలాదిగా తరలిరండి!
ఎన్డీఏతోనే ఆంధ్రప్రదేశ్ అని మోదీకి చెప్పండి!!



### భారీ బహిరంగ సభ

తేదీ: మే 8, 2024 (బుధవారం)
మధ్యాహ్నం 2:00 గంటలకు
స్థలం: కలికిరి, రాజంపేట పార్లమెంట్ నియోజకవర్గం

భారత ప్రధాని
**శ్రీ నరేంద్ర మోదీ గారు**

తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి
**శ్రీ నారా లోకేష్ గారు**

జనసేన పార్టీ ప్రధాన కార్యదర్శి
**శ్రీ నాగేంద్రబాబు గారు**

### రోడ్ షో

తేదీ: మే 8, 2024 (బుధవారం)
సాయంత్రం 5:00 గంటల నుండి
విజయవాడ ఇందిరాగాంధీ స్టేడియం నుంచి బెంజిసర్కిల్ వరకు

భారత ప్రధాని
**శ్రీ నరేంద్ర మోదీ గారు**

తెలుగుదేశం అధినేత
**శ్రీ నారా చంద్రబాబు నాయుడు గారు**

జనసేన అధినేత
**శ్రీ పవన్ కళ్యాణ్ గారు**

**ఎన్డీయే కూటమికి ఓటేద్దాం - బాబును మళ్ళీ రప్పిద్దాం**



మంగళవారం అహ్మదాబాద్‌లో ఓటువేసినట్లు చూపుతున్న అమిత్‌షా, కుటుంబ సభ్యులు

# అరాచకాలకు చెక్

>> ఇప్పటి వరకు దాడులు జరగని రోజు లేదని,అక్రమాలు జరగలేదని,కేసులు పెట్టని రోజులు లేవన్నారు. తన పార్టీ తమ్ముళ్లపై దాడులు చేసి,అక్రమకేసులు పెట్టించి పోలీసులు అరెస్టులు చేయించారన్నారు. సదుంలో రాజారెడ్డిని కిడ్నాప్‌చేసి కాళ్ళు చితక కొట్టారని,పుంగనూరులో టిడిపి కార్యాలయ అధ్యక్షుడన్ని కూల్చడానికి కుట్రపన్నారని, చౌడేపల్లిలో మృత్యుంజయస్వామి ఆలయాన్ని నిర్మించిన ఎస్‌కే రమణారెడ్డిని ఎస్సీ,ఎస్టీ అట్రా కింద కేసులు పెట్టి జైలుకి కూడా రాకుండా చేశారన్నారు.రామచంద్రయాదవ్ సదుంలో మంత్రి గ్రామానికి పోతే ఎనిమిది కార్లు కాల్చేశారని,పెద్దిరెడ్డి కొవ్వు కరిగిస్తానని, కబడ్దార్ జాగ్రత్తగా ఉండాలని ఆగ్రహించారు. చౌడేపల్లి పక్కన గువ్వల రమేష్‌రెడ్డి వైసిపి జెండాకు అభ్యంతరం పెడితే 49మందిపై ఎస్సీ,ఎస్టీ కేసులు పెట్టారన్నారు. తాను గతేడాది రోడ్‌షోకు వస్తే తనపై దాడులకు పాల్పడ్డారని, పుతలపట్టుకు వెళ్లడానికి తాను రాగా రాళ్లదాడులు చేయించారన్నారు.తనపై కూడా కేసులు పెట్టారన్నారు. ఈదాడుల తామే చేశామని 800మందిపై కేసులు పెట్టారని,450మందిని జైల్లో పెట్టించారని, తన గుండెరగిలిపోతుందని, పుంగనూరు ఎవదబ్బ సొత్తని, ఎవడి జాగీర్దారు కాదని ఆగ్రహించారు.రాష్ట్రంలో జగన్‌కు పాలనరాదని, తండ్రి పేరుచెప్పి అధికారంలోకి వచ్చి ఇపుడు ధరలతో బాదుడే బాదుడు కార్యక్రమం చేశారన్నారు. తాను పరిపాలన చేసినపుడు అరవై రూపాయల క్వార్టర్ ఇపుడు రెండువందలుందన్నారు. మద్యంలో పాపాల పెద్దిరెడ్డి,జగ్గుభాయ్ వాటాలున్నాయన్నారు. పుంగనూరు ప్రజలు సహనం,ఓపిక పక్కన పెట్టి,రోషంతో పెద్దిరెడ్డిని తరిమికొట్టాలన్నారు. జగన్ కోడికత్తి డ్రామా తీరిపోయి, గులకరాయి డ్రామా ఆడుతున్నా"న్నారు. జగన్ వద్ద,పాపాల పెద్దిరెడ్డి వద్దనే రాష్ట్రంలోని డబ్బంతా జగన్,పెద్దిరెడ్డిల వద్ద ఉందని, జూన్ 4న ఆడబ్బంతా కక్కిస్తానన్నారు. ఇందుకు ప్రజలు సిద్ధం కావాలని ఎంపి టిక్కెట్టుకు కిరణ్ కుమార్‌రెడ్డికి, అసెంబ్లీ అభ్యర్థిగా చల్లా బాబుకు సైకిల్ గుర్తుపై ఓటేసి గెలిపించాలన్నారు.మిథున్ పార్లమెంటులో సిఎఎ,ఎన్నార్సీ సమర్థించి. పుంగనూరులో గల్లీలో రాజకీయాలు చేస్తున్నాన్నారు. పుంగనూరును కుప్పంతో సమానంగా అభివృద్ధి చేస్తానన్నారు. కిరణ్‌కుమార్‌రెడ్డి మాట్లాడుతూ డిసిసి అధ్యక్షుడు పదవి కోసం తన కాళ్ళవద్దకు పెద్ది రెడ్డి వచ్చాడని, తనకు అబద్దాలు చెప్పే అలవాటు లేదన్నారు.పెద్దిరెడ్డి ఏడాదికి పాల కమీషన్ ద్వారా 132 కోట్లు,మామిడి కాయల ద్వారా 150కోట్ల రూపాయలు కమీషన్ ద్వారా పొందుతున్నారన్నారు.మూడు రిజర్వాయర్ల అ క్రమనిర్మాణంలో మూడువేల కోట్లురూపాయల వరకు దోచుకోవడానికి ప్రణాళిక వేశారన్నారు. కార్యక్రమంలో పార్టీ అభ్యర్థి చల్లారామచంద్రారెడ్డి,తెలుగుదేశం పార్టీ నాయకుడు వెంకటరమణరాజు, రాష్ట్ర వాల్మీకి సంఘ అధ్యక్షుడు కే.సుకుమార్‌బాబు,బిజెపి,జనసేన నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

## పీసీసీ అధ్యక్షురాలు షర్మిలపై బద్వేలులో కేసు నమోదు

**బద్వేలు, మే 7 ప్రభాతవార్త:** ఎన్నికల ప్రచారంలో భాగంగా పీసీసీ అధ్యక్షురాలు షర్మిలా బద్వేలు ప్రచారంలో వివేకా హత్య కేసుపై కోడ్ ఉల్లంఘన చేశారని బద్వేలు పోలీసులు కేసు నమోదు చేశారు. ఎన్నికల ప్రచారంలో వివేకా హత్యకేసు కోర్టులో ఉన్నప్పటికీ ఎంపీ అవినాష్‌రెడ్డిపై పదేపదే వ్యాఖ్యలు చేయడంపై మండిపడ్డ నాయకులు ఫిర్యాదు చేశారు. దీంతో మున్సిపల్ కమిషనర్ ఫిర్యాదు మేరకు బద్వేలు స్టేషన్‌లో షర్మిలాపైకేసు నమోదు చేసినట్లు తెలిసింది.ఈ విషయాన్ని షర్మిలా నోటీసు ద్వారా తెలిపినట్లు సమాచారం.

# ఢిల్లీ పీఠం దద్దరిల్లాలి

>> వేస్తే కొండ చిలువ నోట్లో తల పెట్టడమేనని అన్నారు. గడచిన 58 నెలల్లో నాడునేడు స్కూళ్లు, ఇంగ్లీష్‌మీడియం, 6వ తరగతి విద్యార్థులకు డిజిటల్ క్లాస్‌రూంలు, 8వ తరగతి విద్యార్థులకు ట్యాబ్‌లు, 3వ తరగతి నుంచే టోఫెల్ తరగతులు, బైలాంగ్వల్ పుస్తకాలు అందిస్తున్నామని, ఐబి దాకా ఈ ప్రయాణం కొనసాగుతుందని అన్నారు. విద్యాకానుక, గోరుముద్ద, అమ్మఒడి పథకాలతో విద్యార్థులను ఆర్వర్డ్ స్టాన్‌ఫోర్డ్ వంటి యూనివర్శిటీలకు వెళ్లే విధంగా శిక్షణ ఇస్తున్నామని అన్నారు. 3వేల రూపాయల పింఛను ఇంటి వద్దకే రావాలన్నా, రేషన్ ఇంటి వద్దకే రావాలన్నా, పౌరసేవలు ఇంటి వద్దకే అందాలన్నా మరోసారి ఓటు వేసి గెలిపించాలని కోరారు. రైతులకు ఇన్‌పుట్ సబ్సిడీ, ఉచిత విద్యుత్, పంటల బీమా, రైతుభరోసా కేంద్రాలు, ఆటో, ట్యాక్సీలకు వాహనమిత్ర, నేతన్న నేస్తం, మత్స్యకార భరోసా, చేదోడు, ఆసరా, లా నేస్తం, ఈబిసి నేస్తం, కాపునేస్తం వంటి మేనిఫెస్టోలో చెప్పిన పథకాలు 99 శాతం పథకాలు అమలుచేశామని అన్నారు. 2014లో ఇదే ఉమ్మడి మేనిఫెస్టోతో వచ్చిన చంద్రబాబు రైతు రుణమాఫీ, డ్వాక్రా రుణమాఫీ చేస్తానని మోసం చేశారని, 2024లో మరోసారి అవే పార్టీలు ఒక్కటిగా చేరి సూపర్‌సిక్స్ మేనిఫెస్టోతో మోసం చేసేందుకు సిద్ధంగా ఉన్నాయని అన్నారు. విలేజ్ క్లీనిక్‌లు, ఆరోగ్య సురక్ష, మహిళా పోలీస్, దిశా వంటి పథకాలే కాకుండా 30లక్షల మంది మహిళలకు ఇళ్ల పట్టాలు ఇచ్చామని అన్నారు. ఉత్తరాంధ్రను ఆరు జిల్లాలుగా విభజించి పరిపాలన వికేంద్రీకరణ చేస్తున్నామని, మూడు రాజధానుల్లో ఒకటైన విశాఖపట్నంలో జూన్ 4న మరోసారి సీఎంగా ప్రమాణం చేస్తామని అన్నారు. జిల్లాలో 4400 కోట్ల రూపాయలతో మూలపేట పోర్టు నిర్మాణంతో పాటు బుడగట్ల పాలెం, మంచినీళ్లపేట, ఫిషింగ్ హార్బర్‌లు, బోగాపురం విమానాశ్రయం, విశాఖపట్నం వరకు ఆరు లైన్ల రహదారి, అదాని డేటా సెంటర్, ఇన్ఫోసిస్ సెంటర్ ఏర్పాటు చేశామని అన్నారు. ఉద్దానం కిడ్నీ సమస్య కోసం 760 కోట్ల రూపాయలతో తాగునీరు అందిస్తున్నామని, 80కోట్ల రూపాయలతో కిడ్నీ రిసెర్చ్ సెంటర్, కిడ్నీ ఆసుపత్రి నిర్మించామని చెప్పారు. ఉత్తరాంధ్రలోనే నాలుగు మెడికల్ కళాశాలలు పార్వతీపురం, పాడేరు, నర్సీపట్నం, విజయనగరంలో ఏర్పాటు చేశామని జెఎన్‌టియు యూనివర్శిటీ విజయనగరంలో ఏర్పాటు చేశామని, సాలూరులో గిరిజన యూనివర్శిటీ, కురుపాంలో ట్రైబల్ ఇంజనీరింగ్ కాలేజ్ ఏర్పాటుచేశామని అన్నారు. గిరిజన ప్రాంతాల్లో 400 కోట్ల రూపాయలతో 400 టవర్లు ఏర్పాటు చేశామని, ఐటిడిఎను అభివృద్ధి చేశామని అన్నారు. పింఛన్లు ఇంటి వద్దకు రాకుండా చంద్రబాబు అడ్డుకున్నారని బడ్జెట్‌లో కేటాయించిన పథకాలుకూడా ఎన్నికల కోడ్ పేరుతోకుట్రలు పన్ని అడ్డుకుంటున్నారని, కోర్టులకు వెళ్లి ఆ పథకాలు అమలు జరిగేలా పోరాటం చేస్తున్నామని అన్నారు. తమ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి కేలండర్ ప్రకారం పథకాలు అమలు చేస్తామని అన్నారు. ఢిల్లీ పీఠం కదలలంటే శ్రీకాకుళం ఎంపీ ఓటును పేరాడ తిలక్‌కు వేసి ఇక్కడ నుంచే తొలి అడుగు పడాలని అన్నారు. ఇచ్ఛాపురం ఎమ్మెల్యే అభ్యర్థిగా పిరియా విజయను గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఉత్తరాంధ్ర జిల్లాల కోఆర్డినేటర్ వై.వి.సుబ్బారెడ్డి, రీజనల్ కోఆర్డినేటర్ మద్ది చిన్నశ్రీను, జిల్లా అధ్యక్షులు ధర్మాన కృష్ణదాస్, రెడ్డి శాంతి, మున్సిపల్ చైర్‌పర్సన్ పిలక రాజ్యలక్ష్మి, ఎంపీపిలు బోర పుష్ప, పైల దేవదాసురెడ్డి, నిమ్మన దాసు, ఎమ్మెల్సీ నర్తు రామారావు, మాజీ ఎమ్మెల్యే పిరియా సాయిరాజ్, తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్రంలో పలు చోట్ల భారీ వర్షాలు

>> ఎన్టీఆర్ జిల్లా నందిగామ, జగ్గయ్యపేట ప్రాంతాల్లో 40మిమీ వర్షపాతం పడినట్లు సమాచారం, కృష్ణా జిల్లా అంతటా భారీ వర్షాలు పడ్డాయి.గుడివాడ, మచిలీపట్టణం, గుంటూరు.,పల్నాడు జిల్లాల్లో ఉరుములు మెరపులతో కూడిన వానలు పడ్డాయి.గుంటూరు జిల్లా అచ్చంపేట,అమరావతి,క్రోసూరు మం డలాల్లో అకాల వానలకకు మిర్చి,మొక్కజొన్న పంటలు దెబ్బతిన్నాయి. ఏలూరు జిల్లా భీమ డోలు మండలంలో ఈదురుగాలులతో భారీ వర్షం పడింది.జిల్లాలోని ఏలూరు,వట్లూరు.,ఇతర ప్రాం తాల్లో విద్యుత్తు స్తంభాలు పడిపోవడంతో విద్యుత్తు సరఫరాకు అంతరాయం కలిగింది. కాకినాడ, రాజమండ్రి జిల్లాల్లోను ,ఒంగోలు,నెల్లూరు ప్రాంతాల్లో వర్షాలు పడ్డాయి.ఈ ఉదయం నుంచి మధ్యాహ్నం వరకు రాష్ట్రమంతటా సగటున 39 డిగ్రీల ఉష్ణోగ్రత నెలకుంది.బాగా ఉబ్బదీయడంతో జనం ఉక్కిరిబిక్కిరి అయ్యారు.అయితే మధ్యాహ్నం తరువాత వాతావరణ చల్లబడి వర్షం కురవడంతో అన్ని ప్రాంతాల ప్రజలు ఉపశమనం పొందారు.రాష్ట్రంలో మరో రెండు రోజులు వర్షాలు కురిసే అవకాశం ఉందంటున్నారు.



మంగళవారం సాయంత్రం హైదరాబాద్ వచ్చిన ప్రధాని మోడీని రాజ్‌భవన్‌లో కలుసుకున్న పివి కుటుంబ సభ్యులు వాణిదేవి, రాజేశ్వరరావు తదితరులు

## నేడు రాష్ట్రంలో పర్యటించనున్న ప్రధాని మోడీ

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి హైదరాబాద్,మే7:** ప్రధాని నరేంద్రమోడీ ఆంధ్రప్రదేశ్‌కు వస్తున్నారు. లోక్‌సభ ఎన్నికల ప్రచారంలో భాగంగా కూటమి తరఫున మోడీ రాష్ట్రంలో ప్రచారం చేయనున్నారు. బుధవారం ప్రత్యేక విమానంలో తిరుపతి విమానాశ్రయానికి చేరుకోనున్నారు. మధ్యాహ్నం 3.35 నిమిషాలకు తిరుపతి నుంచి హెలికాప్టర్‌లో రాజంపేటలోని కలికిరికి చేరుకోనున్నారు. మధ్యాహ్నం 3.45 నిమిషాలకు బహిరంగ సభ ప్రాంగణానికి చేరుకుని ప్రజలను ఉద్దేశించి ప్రసంగించనున్నారు. ఇక సాయంత్రం 5.20 సభా ప్రాంగణం నుంచి మోడీ హెలికాప్టర్‌లో బయల్దేరి తిరుపతి విమానాశ్రయానికి చేరుకుంటారు. సాయంత్రం 6.25కు గన్నవరం ఎయిర్‌పోర్టుకు చేరుకుంటారు. గన్నవరం నుంచి రోడ్డు మార్గాన బందర్ రోడ్డులో ఇందిరాగాంధీ స్టేడియానికి రాత్రి 7 గంటలకు చేరు కుంటారు. స్టేడియం నుంచి బెంజి సర్కిల్ వరకు గంటసేపు ప్రధాని మోడీ రోడ్ షో నిర్వహించనున్నారు. అనంతరం గన్నవరం నుంచి నేరుగా ఢిల్లీకి ప్రధాని మోడీ వెళ్తారు.

# డెల్టాలో వరికి ముసురు
# వాయుగుండంతో రైతుల్లో ఆందోళన

**ప్రభాతవార్త: నరసాపురం:** పశ్చిమ డెల్టాలో వరి రాశులపై వర్షం ప్రభావం జోరుగా వుంది. గత వారం రోజులుగా వీచిన వడగాల్పులకు వర్షంతో జనం వాతావరణం చల్లబడి సేదతీరారు అయితే వర్షం జోరువల్ల వరి రైతుల్లో ఆందోళన మొదలైంది.ఇప్పటికి ఎగువ డెల్టాలో దాదాపు 75శాతం వరికోతలు పూర్తయి ధాన్యం గట్టుకు చేరింది. ఇందులో 50శాతం ధాన్యం మిల్లులకు వెళ్ళింది.తీర ప్రాంతం గోదావరి పరివాహక ప్రాంతంలో మాత్రం కోయాల్సిన వరి ఇంకా 40శాతం పైగానే వుంది. నరసాపురం,పాలకొల్లు,ఆచంట,వీరవాసరం,ఆకివీడు,ఉండి,భీమవరం ప్రాంతాలలో మాత్రం వరినూర్పిడిలు పూర్తికాలేదు.చాలా వరకు ధాన్యం రోడ్ల మీద కల్లాల్లోను ఉంది.రైతులు బరకాలు కప్పి వుంచారు. సగటున పశ్చిమ డెల్టాలో 45 నుండి 50 బస్తాలు వరకు ఎకరాకు దిగుబడి వచ్చింది.ధాన్యాన్ని రైతు భరోసాకు తోలిన వెంటనే ఖాతాల్లోకి ధాన్యం సొమ్ము సక్రమంగా పడుతుందని రైతులు ఆనందం వ్యక్తంచేస్తున్నారు కానీ ఇంతవరకు నూర్పిడిలు పూర్తికాని రైతులు మాత్రం తీవ్ర ఆందోళనలో వున్నారు.వర్షం జోరు పెరిగితే నష్టంకూడా తీవ్రంగా వుంటుంది.

## ఎన్‌కౌంటర్‌లో ముగ్గురు ఉగ్రవాదులు హతం!

**శ్రీనగర్, మే 7:**జమ్మూ -కశ్మీర్‌లో చోటు చేసుకున్న ఎన్‌కౌంటర్‌లో ముగ్గురు ఉగ్రవాదులు హతమయ్యారు. కుల్గాం జిల్లాలో మంగళవారం భద్రతా బలగాలకు ఉగ్రవాదులక మధ్య భారీ ఎన్‌కౌంటర్ చోటు చేసుకుంది.

ఈ ఘటనలో ముగ్గురు ఉగ్రవాదులు హతమయ్యారు. అయితే మృతి చెందిన ఉగ్రవాదుల సమాచారం ఇంకా తెలియరాలేదని అధికారులు తెలిపారు.అధికారులు తెలిపిన వివరాల ప్రకారం కుల్గాంలోని రెడ్‌వానీ ప్రాం తంలో ఉగ్రవాదుల కదలికల గురించి భద్రతా దళాలకు సమాచారం అందించారు. దీంతో నిన్న అర్ధరాత్రి ఆ ప్రాంతంలో సెర్చ్ ఆపరేషన్ చేపట్టారు. ఈ క్రమంలో భద్రతా బలగాలకు ఉగ్రవాదులకు మధ్య కాల్పులు జరిగాయి. ఈ ఎన్‌కౌంటర్‌లో భద్రతా బలగాలు ముగ్గురు ఉగ్రవాదులను మట్టుబెట్టాయని అధికారులు తెలిపారు. చొగ్రు గాలా ప్రాంతంలోని పనామా గ్రామంలో ఎన్‌కౌంటర్ చోటుచేసుకున్నట్లుగా వెల్లడించింది.

| SINGAM KUIL GREEN TUESDAY DrawDate on:07/05/24 | | ROSA DEAR SUPER TUESDAY DrawDate on:07/05/24 | |
|---|---|---|---|
| DAY - SINGAM SERIES Dr No:238 | DAY - KUIL SERIES Dr No:238 | DAY - ROSA SERIES Dr No:238 | DAY - DEAR SERIES Dr No:238 |
| 1st Prize Rs.100000/- 843126 | 1st Prize Rs.100000/- 291639 | 1st Prize Rs.100000/- 345599 | 1st Prize Rs.100000/- 982570 |
| 2nd Prize Rs.7000/- 12363 | 2nd Prize Rs.7000/- 41730 | 2nd Prize Rs.7000/- 16824 | 2nd Prize Rs.7000/- 22345 |
| 3rd Prize Rs.3500/- | 3rd Prize Rs.3500/- | 3rd Prize Rs.3500/- | 3rd Prize Rs.3500/- |
| 03148 04823 08768 19836 32234 | 10043 20800 28801 32176 33195 | 16545 19739 31448 53390 55304 | 03583 06446 10934 20926 27539 |
| 46724 62890 80546 83267 93537 | 48921 55543 73067 83583 97593 | 61447 62693 68711 85945 99767 | 30787 46104 82093 89405 95607 |
| 4th Prize Rs.200/- | 4th Prize Rs.200/- | 4th Prize Rs.200/- | 4th Prize Rs.200/- |
| 0811 1950 3256 3986 4497 6303 6881 | 1508 2222 3546 4125 5293 5961 6212 | 1070 1609 2894 3775 4436 6668 7765 | 0052 0262 1380 1502 1702 2554 3612 |
| 7141 8312 8546 | 7667 8173 9001 | 8198 8882 8888 | 5704 9781 9995 |
| 5th Prize Rs.100/- | 5th Prize Rs.100/- | 5th Prize Rs.100/- | 5th Prize Rs.100/- |
| 1721 1919 4645 4798 5244 5342 6139 | 0096 0574 1260 1319 2013 2301 3186 | 0407 1965 3955 4826 5999 7185 7353 | 1105 1275 1476 2154 2773 3065 3335 |
| 6537 8344 8697 | 4003 6874 8804 | 9029 9765 9992 | 4341 5481 8770 |
| 6th Prize Rs.50/- | 6th Prize Rs.50/- | 6th Prize Rs.50/- | 6th Prize Rs.50/- |
| 0078 2320 4027 6115 7730 8587 9299 | 0127 1355 2507 3889 5538 6739 8890 | 0004 1615 3350 4545 6734 7681 9013 | 0127 1617 2930 4241 5407 7241 9177 |
| 0395 2328 4230 6132 7775 8626 9381 | 0142 1411 2540 4041 5632 6830 8916 | 0075 1668 3367 4616 6917 7814 9019 | 0255 1655 2939 4259 5424 7284 9398 |
| 0401 2372 4340 6236 7792 8665 9389 | 0173 1467 2570 4270 5736 7332 8953 | 0091 1866 3509 4991 6974 7839 9067 | 0289 1832 2964 4263 5436 7317 9441 |
| 0499 2476 4394 6360 7873 8720 9477 | 0201 1734 2651 4336 5922 7430 9157 | 0302 1913 3618 5038 7013 7901 9073 | 0531 1846 2982 4275 5523 7700 9493 |
| 0560 2504 4481 6455 7879 8838 9632 | 0507 1846 2774 4351 6014 7462 9241 | 0315 1991 3652 5166 7224 7980 9114 | 0569 2115 3027 4419 5666 8187 9549 |
| 0644 2702 5102 6740 8045 8841 9802 | 0534 1891 2811 4517 6056 7465 9386 | 0587 2020 3703 5305 7266 8027 9132 | 0638 2293 3098 4800 5726 8309 9568 |
| 0886 2752 5186 6972 8052 8861 9839 | 0888 1914 2847 4599 6130 7557 9512 | 0588 2243 3880 5582 7296 8057 9336 | 0860 2301 3197 4914 5828 8367 9900 |
| 0933 2786 5334 7118 8129 8871 9910 | 0898 1979 3280 4610 6311 7743 9580 | 0591 2361 3903 5685 7338 8060 9343 | 0932 2408 3261 4923 5884 8437 9907 |
| 1314 2896 5570 7147 8142 8932 9927 | 0980 1992 3293 4688 6325 7756 9705 | 0635 2367 3938 6000 7358 8116 9779 | 1015 2465 3381 4924 6132 8498 9929 |
| 1417 3115 5616 7162 8197 8962 9943 | 1144 2075 3334 5016 6441 7765 9832 | 0845 2475 4047 6411 7382 8183 9895 | 1034 2466 3387 4953 6621 8501 9999 |
| 1707 3365 5619 7398 8221 9075 | 1218 2136 3446 5066 6461 8114 | 0860 2713 4110 6437 7426 8194 | 1041 2596 3598 4975 6731 8625 |
| 2081 3416 5727 7407 8260 9087 | 1233 2180 3585 5187 6473 8233 | 1056 2754 4178 6485 7428 8421 | 1079 2648 3676 4980 6737 8652 |
| 2122 3496 5888 7492 8298 9100 | 1239 2283 3681 5198 6555 8465 | 1133 2957 4352 6586 7448 8564 | 1253 2748 3714 5177 6785 8758 |
| 2140 3631 6060 7512 8482 9157 | 1261 2352 3724 5434 6615 8721 | 1200 3087 4416 6627 7473 8906 | 1317 2754 3739 5231 6867 8842 |
| 2269 3791 6068 7555 8487 9165 | 1333 2428 3805 5535 6636 8875 | 1204 3344 4542 6726 7548 8930 | 1418 2810 3960 5255 6928 9043 |

| THANGAM VAIRAM CHANCE TUESDAY DrawDate on:07/05/24 | | NALLANERAM MANI CHANCE TUESDAY DrawDate on:07/05/24 | |
|---|---|---|---|
| DAY - THANGAM SERIES Dr No:238 | DAY - VAIRAM SERIES Dr No:97 | DAY - NALLANERAM SERIES Dr No:238 | DAY - MANI SERIES Dr No:97 |
| 1st Prize Rs.100000/- 446448 | 1st Prize Rs.50000/- 638818 | 1st Prize Rs.50000/- 176936 | 1st Prize Rs.50000/- 527324 |
| 2nd Prize Rs.7000/- 78567 | 2nd Prize Rs.7000/- 67132 | 2nd Prize Rs.7000/- 42270 | 2nd Prize Rs.7000/- 57342 |
| 3rd Prize Rs.3500/- | 3rd Prize Rs.3500/- | 3rd Prize Rs.3500/- | 3rd Prize Rs.3500/- |
| 26239 27439 30258 58277 62593 | 04964 05272 29314 33326 41919 | 07833 24210 24299 35075 39949 | 06427 36527 38047 55247 55267 |
| 84522 88022 90711 95906 97828 | 50777 61160 74344 74679 82166 | 40317 47651 63114 73543 75501 | 65453 70284 72723 82773 97084 |
| 4th Prize Rs.200/- | 4th Prize Rs.200/- | 4th Prize Rs.200/- | 4th Prize Rs.200/- |
| 1991 2777 3879 4345 4769 5129 5962 | 0639 0872 2352 2441 2870 3984 4881 | 1464 2424 5595 6512 7086 7923 8393 | 0953 1667 2685 4106 6364 6808 7769 |
| 7767 8318 8583 | 5905 7774 9153 | 8565 8697 9445 | 9089 9243 9323 |
| 5th Prize Rs.100/- | 5th Prize Rs.100/- | 5th Prize Rs.100/- | 5th Prize Rs.100/- |
| 0747 2263 3887 5497 5699 5945 6236 | 1403 1984 2081 2667 2671 2886 4012 | 0393 1779 1821 4248 5090 6223 6437 | 0164 1824 3541 4725 5220 6504 6964 |
| 7598 8292 8632 | 7121 7135 9240 | 6549 8009 8116 | 8703 9737 9937 |
| 6th Prize Rs.50/- | 6th Prize Rs.50/- | 6th Prize Rs.50/- | 6th Prize Rs.50/- |
| 0177 2003 3914 5023 6403 7821 8819 | 0090 1619 2481 3801 5507 7411 8527 | 0151 1994 3533 4987 6162 7168 8583 | 0391 1455 2768 4392 5183 7007 8376 |
| 0298 2472 3917 5030 6476 7911 8881 | 0158 1648 2483 3953 5557 7524 8634 | 0247 1998 3578 4998 6210 7169 8669 | 0484 1544 2864 4402 5212 7059 8591 |
| 0316 2486 4039 5037 6496 8017 9343 | 0188 1665 2566 4101 5602 7555 8715 | 0257 2079 3742 5141 6273 7213 8753 | 0573 1622 3089 4405 5486 7110 8681 |
| 0413 2626 4054 5076 6500 8126 9412 | 0220 1690 2859 4150 6227 7595 8746 | 0373 2134 3746 5302 6324 7459 8789 | 0608 1650 3094 4411 5500 7116 8939 |
| 0552 2770 4127 5267 6569 8174 9442 | 0373 1701 2869 4305 6273 7631 8877 | 0507 2190 3786 5402 6461 7927 8808 | 0679 1654 3166 4580 5719 7228 9036 |
| 0622 2889 4326 5321 6593 8253 9486 | 0376 1896 3145 4368 6457 7794 8944 | 0629 2569 3847 5435 6533 7972 8918 | 0722 2003 3181 4608 5759 7409 9216 |
| 0733 3040 4361 5387 6607 8260 9498 | 0447 2021 3154 4480 6735 7824 9308 | 0633 2732 3879 5520 6708 7980 8950 | 0801 2219 3210 4709 5856 7473 9298 |
| 0897 3081 4364 5537 6654 8327 9616 | 0836 2029 3184 4481 6778 7883 9320 | 0641 2806 4183 5547 6782 8094 8982 | 0854 2350 3291 4741 5924 7500 9425 |
| 1349 3143 4390 5969 6760 8398 9781 | 0944 2092 3245 4548 6818 7921 9396 | 1015 2927 4186 5561 6804 8131 9190 | 1070 2433 3445 4751 5989 7631 9532 |
| 1356 3551 4645 5990 6787 8482 9814 | 1306 2151 3346 4784 6852 8003 9645 | 1138 3027 4263 5652 6818 8151 9449 | 1082 2438 3461 4767 6124 7824 9956 |
| 1413 3600 4653 6154 6973 8537 | 1331 2283 3392 4790 6894 8113 | 1188 3099 4335 5792 6863 8220 | 1091 2466 3495 4849 6245 7985 |
| 1451 3677 4727 6197 7122 8673 | 1488 2293 3444 4899 6999 8255 | 1190 3205 4518 5803 6944 8263 | 1107 2550 3846 4878 6271 8096 |
| 1475 3735 4821 6295 7540 8723 | 1505 2335 3588 5076 7027 8264 | 1462 3295 4752 5832 7001 8354 | 1138 2648 3890 4967 6286 8131 |
| 1546 3756 4940 6297 7648 8744 | 1543 2448 3666 5119 7329 8273 | 1646 3304 4907 5873 7138 8363 | 1233 2683 3967 5086 6754 8138 |
| 1983 3787 5012 6386 7698 8763 | 1614 2471 3741 5174 7350 8440 | 1906 3385 4969 5978 7157 8498 | 1265 2691 4187 5110 6824 8200 |

| KUMARAN VISHNU MOON TUESDAY DrawDate on:07/05/24 | | SWARNALAXMI LION CORAL TUESDAY DrawDate on:07/05/24 | |
|---|---|---|---|
| DAY - KUMARAN SERIES Dr No:238 | DAY - VISHNU SERIES Dr No:238 | SWARNALAXMI SERIES Dr No:238 | DAY - LION SERIES Dr No:97 |
| 1st Prize Rs.50000/- 746892 | 1st Prize Rs.50000/- 578935 | 1st Prize Rs.50000/- 241761 | 1st Prize Rs.50000/- 638887 |
| 2nd Prize Rs.7000/- 13635 | 2nd Prize Rs.7000/- 94639 | 2nd Prize Rs.7000/- 37493 | 2nd Prize Rs.7000/- 47239 |
| 3rd Prize Rs.3500/- | 3rd Prize Rs.3500/- | 3rd Prize Rs.3500/- | 3rd Prize Rs.3500/- |
| 10485 19836 33420 46653 48148 | 01451 07417 13651 27458 36480 | 13732 25770 34872 44744 59797 | 13650 24805 38476 46464 53456 |
| 52574 60306 66351 78192 99336 | 39147 40629 44491 71707 72699 | 63407 71456 81231 92644 99781 | 65927 73461 77749 86757 95788 |
| 4th Prize Rs.200/- | 4th Prize Rs.200/- | 4th Prize Rs.200/- | 4th Prize Rs.200/- |
| 0019 0367 3295 5071 5966 6281 7193 | 0060 0614 1250 1446 5059 5210 5705 | 2088 2578 5279 5403 5535 6892 7178 | 0158 0502 0768 0878 3706 4201 4370 |
| 7701 7776 9574 | 6336 7866 8075 | 7767 9316 9785 | 7464 7663 8719 |
| 5th Prize Rs.100/- | 5th Prize Rs.100/- | 5th Prize Rs.100/- | 5th Prize Rs.100/- |
| 0803 1103 2040 2483 3949 5530 5901 | 2115 2135 2435 2760 4208 4563 5263 | 0452 2212 2510 2801 2929 3370 4589 | 2140 2288 2367 2741 5359 5560 7740 |
| 5995 6487 9716 | 5325 6621 8575 | 5151 8102 9047 | 8813 9226 9299 |
| 6th Prize Rs.50/- | 6th Prize Rs.50/- | 6th Prize Rs.50/- | 6th Prize Rs.50/- |
| 0040 1555 3641 4911 6089 6953 8963 | 0093 1623 2928 4191 5894 7146 9376 | 0134 1725 2474 3823 5697 7448 9553 | 0024 1220 2748 4182 5714 7311 8950 |
| 0088 1578 3708 4961 6103 7082 9011 | 0116 1670 2999 4321 5915 7234 9461 | 0151 1888 2574 3989 5846 7522 9573 | 0049 1314 2752 4293 5725 7390 8956 |
| 0145 1606 3710 4971 6114 7407 9022 | 0191 1720 3020 4592 6247 7267 9472 | 0344 1948 2592 4082 5887 7664 9752 | 0084 1352 2756 4367 5754 7662 8990 |
| 0159 1723 3796 5044 6307 7495 9068 | 0338 1947 3081 4605 6270 7335 9554 | 0378 1949 2600 4134 6244 7859 9885 | 0230 1360 2957 4670 5791 7757 9056 |
| 0371 1758 3848 5235 6331 7559 9233 | 0682 2007 3275 4638 6344 7560 9606 | 0403 1980 2667 4169 6338 7875 9894 | 0271 1483 2995 4676 5796 7768 9439 |
| 0424 1787 3889 5265 6418 7564 9263 | 0703 2017 3420 4790 6389 7922 9680 | 0484 1993 2833 4313 6581 7879 9918 | 0557 1668 3233 4732 6012 7787 9584 |
| 0753 2016 3916 5281 6510 7678 9353 | 0709 2101 3440 4955 6445 8019 9684 | 0697 2023 2849 4314 6663 8034 9936 | 0585 1693 3450 4828 6138 7802 9685 |
| 0772 2053 4236 5359 6517 7916 9354 | 0752 2433 3476 5114 6462 8165 9900 | 1021 2122 2905 4370 6702 8089 9944 | 0671 1751 3520 4897 6241 7840 9875 |
| 0919 2195 4298 5517 6640 7936 9507 | 0850 2438 3578 5445 6689 8281 9948 | 1032 2143 3059 4694 6736 8385 9989 | 0723 1970 3527 4912 6265 7911 9888 |
| 0924 2218 4456 5526 6693 7980 9974 | 1052 2444 3660 5469 6751 8371 9978 | 1041 2166 3157 4971 6920 8571 9993 | 0762 2100 3661 5017 6463 8361 9974 |
| 0967 2763 4477 5598 6713 8035 | 1139 2580 3724 5619 6772 8597 | 1069 2321 3192 4997 7011 8596 | 0831 2139 3752 5116 6473 8504 |
| 1137 2796 4577 5664 6731 8188 | 1145 2731 3842 5680 7004 8661 | 1078 2337 3350 5153 7108 8772 | 0972 2160 3762 5219 6484 8594 |
| 1210 2817 4608 5815 6768 8641 | 1162 2741 3860 5766 7046 8726 | 1470 2405 3461 5467 7216 9004 | 1049 2334 3765 5433 6509 8611 |
| 1328 3158 4651 5937 6856 8672 | 1192 2796 3870 5782 7085 8864 | 1472 2409 3608 5537 7266 9044 | 1090 2542 3970 5468 7068 8644 |
| 1516 3314 4731 6006 6906 8838 | 1201 2886 3992 5872 7130 8916 | 1531 2419 3729 5636 7304 9245 | 1168 2615 4105 5548 7100 8827 |

# మూడో విడతలో 64.4% పోలింగ్
## 93 నియోజకవర్గాల్లో ఎన్నికలు
## ప్రధాని మోడీ సహా ఓటు వేసిన పలువురు ప్రముఖులు



**న్యూఢిల్లీ, మే 7:** దేశవ్యాప్తంగా 12 రాష్ట్రాలు కేంద్ర పాలిత ప్రాంతాల్లో జరిగిన మూడో విడత సార్వత్రిక ఎన్నికల పోలింగ్‌లో 64.4శాతం నమోదయినట్లుతేలింది. మొత్తం 93 నియోజకవర్గాల్లో పోలింగ్ జరిగింది. మూడో విడత పోలింగ్‌లో అత్యధికంగా బిజెపికి పట్టున్న రాష్ట్రాలే ఉన్నాయి. 2019 ఎన్నికల్లో 93 స్థానాలకుగాను 72 స్థానాలను బిజెపి గెలిచింది. వాటిలో 26స్థానాలుఒక్క గుజరాత్‌లోనే ఉన్నాయి. జమ్ముకాశ్మీర్‌లోని అనంత్‌నాగ్‌రాజౌరి నియోజకవర్గానికి జరగాల్సిన ఎన్నిక మాత్రం ఈనెల 25వ తేదీకి వాయిదా పడింది. రాత్రి ఎనిమిది గంటలతర్వా తెన్నికల కమిషన్ విడుదలచేసిన గణాం కాలప్రకారం 61.45 శాతం పోలింగ్ నమోద యినట్లు వెల్లడి అయింది. అయితే క్యూల్లో ఇంకా ఓటర్లు నిలిచి ఉండటంతో పూర్తి అయిన తర్వాత మరింతగాపెరిగే అవకాశం ఉంది. మూడోదశతో మొత్తం 543 లోక్‌సభ నియోజకవర్గాల్లో సగానికిపైగా పూర్తి అయ్యాయి. మహారాష్ట్రలో 48 స్థానాల్లో 11 స్థానాలు మంగలవారం పోలింగ్‌కు వచ్చాయి. బారామతిలో పవార్‌వర్సెస్‌పవార్ వర్గాలుపోటీపడుతున్నాయి. అస్సాంలో నాలుగు, బీహార్‌లో ఐదు, ఛత్తీస్‌ఘర్‌లో ఏడు, గోవాలోరెండు, గుజరాత్‌లో 25, కర్ణాటకలో 14, మధ్యప్రదేశ్‌లో ఎనిమిది,మహారాష్ట్రలో 11, ఉత్తరప్రదేశ్‌లో పది, పశ్చిమబెంగాల్‌లోనాలుగు, దాద్రా నాగర్ హవేలి, డామన్‌డయ్యూల్లో రెండు స్థానాల్లో మూడో విడత పోలింగ్ జరిగింది. మాయావతి బహుజన్‌సమాజ్‌పార్టీ బేతుల్ అభ్యర్థి మృతిచెందడంతో రెండో విడత జరగాల్సిన ఎన్నిక ఈరోజు జరిగింది. మూడో విడత ఎన్నికల్లో అస్సాం, గోవా, పశ్చిమబెంగాల్ రాష్ట్రాల్లో అత్యధిక శాతం పోలింగ్ జరగింది. 75.01, 74.22శాతం, 73.93శాతం పోలింగ్ నమోదయింది. మధ్యప్రదేశ్‌లో ఒక పోలింగ్‌కేంద్రానికి మొదటిసారి ఓటు హక్కుసాధించిన ఓటర్లు ఒక ప్రత్యేకరథంలో తరలి వచ్చారు. ఓటర్లను ఆకట్టుకునేందుకు సాంప్రదాయ దుస్తులు ధరించి గిరిజన నృత్యాలతో ఎక్కువప్రదర్శనలు చేసారు. గుజరాత్‌లోని దహోద్‌లో సాంస్కృతిక ప్రదర్శనలతో ఓటర్లకు అభివాదంచేసారు. కొత్తగా పెళ్లి అయిన వారుకూడా పోలింగ్‌కేంద్రాలకు తరలివచ్చారు. కర్ణాటకలో మంత్రి ప్రియాంక్ ఖర్గే సేదామ్, చిత్తాపూర్‌నియోజకవర్గాల్లో బిజెపి ఓటర్లకు డబ్బులు పంపిణీచేసిందని ఆరోపించారు.పోలింగ్‌కేంద్రంలో ఎన్సీపీ అభ్యర్థి రూపాలి చకాంకర్ పూజలుచేయడంపై వివాదం చెలరేగింది. పూణె సిటీ పోలీసులకు అందిన పిర్యాదుతో కేసునమోదుచేసారు. చకాంకర్ రాష్ట్ర మహిళా కమిషన్ ఛైర్‌పర్సన్, అజిత్‌పవార్ ఎన్సీపీ రాష్ట్ర మహిళా విభాగం ఛైర్మన్‌గా ఉన్నారు. భాగల్‌వాడి ప్రాంతంలో మాఢా లోక్‌సభ నియోజకవర్గంలో ఒక వ్యక్తి ప్రవేశించి ఇవిఎంను దగ్ధంచేసేందుకు ప్రయత్నించాడు. పోలీసులు ఆతడిని వెంటనే అదుపులోకి తీసుకున్నారు. స్వామినారాయణ్‌మఠం సభ్యులు సిబ్బంది అందరూ కూడా పోలింగ్‌కేంద్రానికి వచ్చి ఓటువేసారు. మహారాష్ట్రలోని బారా మతిలో ఎన్సీపీ పవార్ అభ్యర్థి సుప్రియా సూలే అజిత్‌వర్గం ఎమ్మెల్యేపై ఫిర్యాదుచేసారు. తమ పార్టీ కార్యకర్తను ఎమ్మెల్యే దత్తాత్రేయ భార్నే బెదిరిస్తున్నారని సోషల్‌మీడియాలో వచ్చిన విడియోను జతచేసారు.ఉత్తరప్రదేశ్‌లోని ఎస్పీనేత శివపాల్‌యాదవ్ ఎన్నికల సంఘం ఆదేశాలమేరకు బదౌన్ నియోజకవర్గం వీడి వెళ్లాల్సి వచ్చింది. బీహార్‌లోని సుపౌల్ పోలింగ్‌కేంద్రంలో ప్రిసైడింగ్ అధికారి గుండెపోటుతో చనిపోయారు. ఆయన పేరును శైలేంద్రకుమార్‌గా అధికారులు గుర్తించారు. పోలింగ్ పరంగా పశ్చిమబెంగాల్, ఉత్తరప్రదేశ్, బీహార్ రాష్ట్రాల్లో చెదురుమదురు సంఘటనలు జరిగాయి.

## అఖిలేష్‌యాదవ్ ప్రత్యేక పూజలు: ఆలయాన్ని శుద్ధి చేసిన బిజెపి శ్రేణులు

**కనౌజ్, మే 7:** కనౌజ్ లోక్‌సభ అభ్యర్థి, సమాజ్‌వాదీ పార్టీ అధ్యక్షుడు అఖిలేష్‌యాదవ్ స్థానిక సిద్ధపీట్ బాబా గౌరీశంకర్ మహదేశ మందిర్‌లో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆయన తన ఎన్నికల ప్రచారాన్ని ప్రారంభించారు. అయితే ఆయన దేవాలయం నుంచి వెళ్లిన తర్వాత.. బిజెపి శ్రేణులు ఆ దేవాలయాన్ని గంగాజలంతో శుద్ధి చేశాయి. అందుకు సంబంధించిన వీడియో.. సోషల్ మీడియాలో వైరల్ అవుతుంది. అఖిలేష్‌యాదవ్‌తోపాటు పలువురు ముస్లిం నాయకులు.. కాళ్లకు బూట్లు ధరించి దేవాలయ ప్రాంగణంలోకి వచ్చారని బిజెపి శ్రేణులు ఆరోపించాయి. అందుకే శుద్ధి చేసినట్లు వెల్లడించాయి. ఇక కనౌజ్ నగర బిజెపి అధ్యక్షుడు శివేంద్ర కుమార్ గవాల్ దీనిపై వివరణ ఇచ్చారు. అఖిలేష్‌యాదవ్ ఆలయంలోకి వెళితే ఇబ్బందిలేదు. ఎందుకంటే.. అతడు హిందువు అని తెలిపారు. కానీ దేవాలయం బయట.. సనాతనేతరులు ఆలయంలో ప్రవేశం నిషేధం అని బోర్డు తగిలించి ఉందని గుర్తు చేశారు. మరోవైపు ఈ ఘటనపై సమాజ్‌వాదీ పార్టీ నాయకుడు ఐపి సింగ్ స్పందించారు. అఖిలేష్‌యాదవ్.. వెనుకబడిన వర్గాలకు చెందిన వ్యక్తి అని అందుకే బిజెపి శ్రేణులు.. ఆ దేవాలయాన్నీ శుద్ధి చేశాయని తెలిపారు. గతంలో ఇదే బిజెపి శ్రేణులు.. లక్నోలోని ముఖ్యమంత్రి బంగ్లాను సైతం గంగాజలంతో శుద్ధి చేసిన విషయాన్ని ఈ సందర్భంగా ఆయన గుర్తు చేశారు.

## వారం - వర్జ్యం

తేది : 08-05-2024, బుధవారం
శ్రీ క్రోధి నామ సంవత్సరం,
చైత్రమాసం, ఉత్తరాయనం,
వసంత ఋతువు, బహుళపక్షం,
అమావాస్య ఉ.8.52, భరణి మ.1.33
వర్జ్యం రా.12.44-2.13,
దు.సా.ఉ.11.47-12.38
రాహుకాలం - మ.12.00-1.30

## వార్తాఫలం

**మేషం :** జీవిత భాగస్వామితో స్వల్ప స్పర్థలు చోటు చేసుకుంటాయి.మీలోని ఉత్సాహాన్ని మరింతగా పెంచుతాయి.

**వృషభం :** వ్యాపారంలో ఒడి దుదుకులు చోటు చేసుకుంటాయి. పలువురి ప్రశంసలను అందుకుంటారు.

**మిథునం:** ఆర్థిక వ్యవహారాలు సానుకూలంగా ఉండటం ఊరటను కలిగిస్తాయి. మీకంటూ ఓ ప్రత్యేకతను ఏర్పరచుకుంటారు.

**కర్కాటకం :** కుటుంబ సభ్యులు అండగా నిలుస్తారు. సాంకేతిక పరమైన ఇబ్బందులు చోటు చేసుకుంటాయి.

**సింహం :**ఆర్థిక వ్యవహారాలు సానుకూలంగా ఉండటం ఊరటను కలిగిస్తుంది. రాజకీయాలు అమితంగా ఆకర్షిస్తాయి.

**కన్య :** శత్రువుల వ్యూహాలను భగ్నం చేస్తారు. నూతన వ్యక్తుల తోటి పరిచయాలు ఏర్పడతాయి.

**తుల :** పూర్వపు మిత్రులను కలిసి సంతోషంగా గడుపుతారు. వాహనాలు, స్థలాలు కొనుగోలు చేస్తారు.

**వృశ్చికం:**పనులలో ఎదురైన పనులలో ఆటంకాలు తొలగుతాయి. ఆకస్మిక ప్రయాణాలు లాభసాటిగా సాగుతాయి.

**ధనుస్సు:** ముఖ్యమైన పనులలో సన్నిహితుల సహాయం తీసుకుంటారు. మిత్రులతో పరిచయాలు ఏర్పడతాయి.

**మకరం :** సంఘంలో గౌరవం లభిస్తుంది. చిన్ననాటి మిత్రులను కలిసి ఉల్లాసంగా గడుపుతారు.

**కుంభం :** ఆస్తి వివాదాలు పరిష్కారమై లబ్ది పొందుతారు. బంధువుల ద్వారా శుభవార్తలు వింటారు.

**మీనం :** ఆర్థిక పరిస్థితి కొంతవరకు మెరుగుపడుతుంది. ఋణాలు తీరుస్తారు.

- శ్రీమతి ములుగు శివజ్యోతి, కోఠి, హైదరాబాద్


ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ

epaper.vaartha.com WWW.VAARTHA.COM

తెలుగు జాతీయ దినపత్రిక

# వార్త

తాడేపల్లిగూడెం  fb.com/vaartha

Published from Tadepalligudem, Vijayawada, Hyderabad, Visakhapatnam, Rajahmundry, Guntur, Nizamabad, Ongole, Warangal, Tirupathi, Kadapa, Kurnool, Anantapur, Karimnagar, Mahabubnagar, Khammam, Nellore, Nalgonda, Srikakulam

8-5-2024 బుధవారం సంపుటి: 30 సంచిక: 98 పేజీలు: 10+4 వెల: 6.50

నిలిచిపోయిన సునీత రోదసీ యాత్ర 5లో

నేను ముస్లింలకు వ్యతిరేకం కాదు: ప్రధాని మోడీ


స్కూలుకు వెళ్ళే ప్రతి విద్యార్థికి ఏడాదికి రూ.15,000 కోసం
బాబును మళ్ళీ రప్పిద్దాం
Issued by Telugu Desam Party

# అరాచకాలకు చెక్

## రోడ్‌షోకు వస్తే దాడులు చేస్తారా?

### రిజర్వాయర్ల పేరుతో మూడువేలకోట్లుపైగా దండుకున్న పెద్దిరెడ్డి

### అతడిని ఊరికే వదలను: పుంగనూరు బహిరంగసభలో చంద్రబాబు

### సభలో పాల్గొన్న మాజీ సిఎం కిరణ్‌కుమార్

**పుంగనూరు,మే 7 ప్రభాతవార్త:** చిత్తూరు జిల్లా, పుం గనూరులో అరాచకాలు,అక్రమాలు చేస్తూ, దౌర్జన్యాలతో హింసలకు పాల్పడుతూ,450 మంది తెలుగుదేశం కార్యకర్తలను జైల్లో పెట్టించిన ఘటనలతో తన గుండె రగిలిపోతోందని, పెద్దిరెడ్డిని తాను వదిలిపెట్టేది లేదనిమాజీ ముఖ్య మంత్రి,తెలుగుదేశం పార్టీ అధినేత నారా చంద్రబాబునాయుడు ఉగ్రుడై వాఖ్యానించారు. మంగళవారం సాయంత్రం యువగళం కార్యక్ర మంలో భాగంగా ఆయన ఎన్టీఆర్ సర్కిల్ వద్ద జరిగిన బహిరంగసభలో ప్రసంగించారు. ఆయన ప్రసంగంలో అధికశాతం సమయంపాటూ మం త్రి పెద్దిరెడ్డిపై తీవ్రంగా వాఖ్యలు చేశారు. గత ఏడాది జరిగిన దారుణ హింసాకాండకు, తగిన గుణపాఠం చెప్పి తన కార్యకర్తలు అనుభవించిన క్షోభను పెద్దిరెడ్డికి చూపిస్తానని ప్రధాన పాత్ర వహించిన పెద్దిరెడ్డి తెలుగుదేశంకు చెందిన వందలాది కుటుంబాలను దిక్కులేకుండా చేశారని, పెద్దిరెడ్డిని వదిలే ప్రసక్తేలేదని వాఖ్యా నించారు. పాపాల పెద్దిరెడ్డి పాలు,మామిడి రైతుల కమీషన్లను తీసుకుంటున్నాడని, మరోవైపు రిజర్వాయర్లపేరుతో మూడువేల కోట్లకుపైగా డబ్బులు తింటున్నారన్నారు. మంత్రులు,ఎంపిలు, కాంట్రాక్టుల, మైనింగ్,ఇసుక,మద్యం అన్నీ వాళ్ళే ఊడ్చేశారని,ఇప్పటి వరకు ముప్పైవేల కోట్లరూపాయలు అవినీతిలో సంపాదించాడని, కుప్పం నియోజకవర్గంలో గ్రానైట్‌లన్నీ పెద్దిరెడ్డి కొట్టేశాడని ఆరోపించారు. పుంగనూరులో >>2



మంగళవారం పుంగనూరు యువగళం సభలో మాట్లాడుతున్న చంద్రబాబునాయుడు, సభకు హాజరైన ప్రజలు



మంగళవారం ఇచ్ఛాపురం బహిరంగసభలో ప్రసంగిస్తున్న సిఎం జగన్, హాజరైన అశేషజనవాహిని

# ఢిల్లీ పీఠం దద్దరిల్లాలి

## చంద్రబాబుకు ఓటేస్తే అభివృద్ధి పథకాలు ముగిసినట్లే

### పెన్షన్, రేషన్ ఇంటివద్దకు రావాలా, వద్దా?

### మేనిఫెస్టో హామీలు 99% అమలు చేశాం: ఇచ్ఛాపురం రోడ్‌షోలో సిఎం జగన్

**ఇచ్ఛాపురం (శ్రీకాకుళం జిల్లా), మే 7 ప్రభాతవార్త:** ఈ ఎన్నికల్లో ఎంపీ అభ్యర్థికి వేసే ఓటుతో ఢిల్లీ పీఠం దద్దరిల్లిపోవాలని ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి అన్నారు. ఆయన ఎన్నికల ప్రచారంలో భాగంగా శ్రీకాకుళం జిల్లా ఇచ్ఛాపురంలో జరిగిన రోడ్‌షో బహిరంగ సభలో మాట్లాడారు. ప్రస్తుతం జరుగుతున్న ఎన్నికలు ఎంపీ, ఎమ్మెల్యే ఎన్నికలు మాత్రమే కాదని, రాబోయే ఐదేళ్ల అభివృద్ధి పథకాల కొనసాగింపునకు జరుగుతున్న ఎన్నికలని జగన్‌కు ఓటు వేస్తే పథకాలు కొనసాగుతాయని ఇంటింటా అభివృద్ధి జరుగుతుందని, చంద్రబాబుకు ఓటు వేస్తే పథకాలకు ముగింపు పలికినట్లేనని అన్నారు. చంద్రబాబు మోసం చరిత్ర చెప్పిన సత్యమని అన్నారు. డిబిటి పథకం ద్వారా నేరుగా 2.70లక్షల కోట్ల రూపాయలు ఖాతాలో జమ చేశామని అదే చంద్రబాబు హయాంలో తన ఖాతాలో జమ చేసుకున్నారని అన్నారు. చంద్రబాబుకు ఓటు >>2

# పోలింగ్ తర్వాతే పథకాలు అమలు

## ప్రతి ప్రభుత్వ ఉద్యోగి ఓటుకు భద్రత

### ఎన్నికల అధికారులకు ఆదేశాలు జారీ చేసిన సిఇఓ మీనా



**విజయవాడ, మే 7, ప్రభాతవార్త ప్రతినిధి:** ప్రభుత్వం ఇచ్చే పథకాలు ఆపాలని ఈసీ ఎటువంటి ఆదేశాలు ఇవ్వలేదని, ఎన్నికల పోలింగ్ తరువాత ఇవ్వాలని మాత్రమే చెప్పామని రాష్ట్ర ప్రధాని ఎన్నికల అధికారి ముఖేష్ కుమార్ మీనా తెలిపారు.ప్రతి ప్రభుత్వ ఉద్యోగి ఓటుకు భద్రత కల్పిస్తామన్నారు.ఉద్యోగులు కోరినట్లుగా పోలింగ్ పోస్టల్ ఓటింగ్ తేదిని పెంచలేమన్నారు.విజయవాడలో మంగళవారం నిర్వహించిన మీడియా సమావేశంలో ఓట్లు బ్యాలెట్‌లో తప్పిదాల వల్ల ఓటు వేయలేకపోయిన వారికి తిరిగి ఓటు వేసే అవకాశం కల్పిస్తామన్నారు.పల్నాడుకు సంబంధించి వచ్చిన ఆరోపణలపైన స్పందిస్తామన్నారు.ఈ నెల 9న కుడా ఓటు వినియోగానికి అవకాశం కల్పించామన్నారు.


ముఖేష్‌కుమార్ మీనా మీడియాతో మాట్లాడుతూ ఎన్నికల విధుల్లో ఉన్న ఉద్యోగి ఓట్లు హక్కును ఎట్టి పరిస్థితుల్లోనూ తిరస్కరించవద్దని, స్పాట్ లోనే ఫార్మ్ 12ను స్వీకరించి అర్హులైన ఉద్యోగులందరికీ ఓటు హక్కును కల్పించాలని జిల్లా ఎన్నికల అధికారులకు, ఆర్వోలకు ఆదేశాలు జారీచేశారు. ఎన్నికల విధుల్లో ఉన్న కొందరు ఓటర్లు ఫారం-12 ను సకాలంలో సమర్పించం లేకపోవడం వల్ల తమ ఓటును వినియోగించుకోలేకపోతున్నారనే విషయం తమ దృష్టికి వచ్చినట్లు ఆయన తెలిపారు. ఎన్నికల విధుల్లో ఉన్న ఏ ఉద్యోగి/ఓటరు హక్కును తిరస్కరించరాదని పునరుద్ఘాటించారు. అనివార్య పరిస్థితుల కారణంగా ఎన్నికల విధుల్లో ఉన్న ఓటరు 1మే 2014 లోపు ఫారమ్-12ను సమర్పించలేకపోతే ఏ ఆర్వో పరిధిలో ఆ ఉద్యోగి ఓటరుగా నమోదు అయ్యారో, ఆ ఆర్వోకు ఫార్మ్ 12 సమ ర్పించేందుకు మరియు ఆ ఫెసిలిటేషన్ కేంద్రంలో ఓటు హక్కును వినియోగించేకొనేందుకు అనుమతించాలని ఆయన ఆదేశించారు. నేడు,రేపు,ఎల్లుండి ఉదయం 10 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు ఆ ఫెసిలిటీషియన్ కేంద్రాలు పని చేస్తాయని ఆయన తెలిపారు.

ఉద్యోగులకు మంజూరు చేసిన స్పెషల్ ఫెసిలిటీ సెంటర్లో ఓటు హక్కు అవకాశాన్ని వినియోగిం చుకోవచ్చు అన్నారు. ఇసిఐ మార్గదర్శకాల ప్రకారం నిర్ణీత గడువులోగా ఎన్నికల విధుల్లో ఉన్న అర్హులైన ఓటర్లందరి ఓటు హక్కును తప్పకుండా సద్వినియోగం చేసుకునేలా ఆర్వోలు అందరూ సహకరించాలని ఆయన ఆదేశించారు. ఓటర్ల వివరాలు అపాయింట్‌మెంట్ ఆర్డర్ యొక్క నిర్ణీత ధృవీకరణ తర్వాత మరియు పోస్టల్ బ్యాలెట్ ఇప్పటికే జారీ చేయబడలేదని నిర్ధారించుకున్న తదుపరి ఓటు హక్కును వినియోగించుకోవడానికి అనుమతించాలని ఆర్వోలకు ఆయన సూచించారు.

ఇసిఐ మార్గదర్శకాల అమల్లో ఏమైనా తేడా వస్తే అందుకు సంబంధిత ఆర్వోలు బాధ్యత వహించాల్సి ఉంటుందని, అటువంటి అధికారు లపై తక్షణమే క్రమశిక్షణా చర్యలు తీసుకోవడం జరుగుతుందని ఆయన హెచ్చరించారు. నిబంధనలను పాటించని ఉద్యోగులపై చర్యలుంటాయన్నారు.,విధి నిర్వహణలో నిర్లక్ష్యంగా వ్యవహరించిన ఒక కానిస్టేబుల్‌ను సస్పెండ్ చేసామన్నారు.

# రాష్ట్రంలో పలు చోట్ల భారీ వర్షాలు

## ఈదురు గాలులకు విరిగిపడిన చెట్లు



**విజయవాడ,మే7,ప్రభాతవార్తప్రతినిధి:** ఏపీలో వాతావరణం ఒక్కసారిగా చల్లబడింది. మంగళవారం మధ్యాహ్నం తరువాత నుంచి పలు చోట్ల భారీ వర్షాలు కురిసాయి.ఈదురుగాలులతోను, ఉరుములు,మెరపులతో ఆరంభమైన వర్షాలు కుంభవృష్టులుగా సాగాయి.కొన్ని ప్రాంతాల్లో ఈదురు గాలులకు చెట్ల కొమ్మలు విరిగిపడ్డాయి. ఇప్పటివరకు లభించిన సమాచారాన్ని అనుసరించి పలు చోట్ల పిడుగులు పడ్డాయి.పిడుగు పాట్లుకు ఇద్దరు వ్యక్తులు,నాలుగు పాడిగేదేలు మరణించినట్లు సమాచారం. విజయవాడలో ఈదురుగాలులు కురిసాయి. >>2

# పథకాలపై ఇసి ఆంక్షలు: హైకోర్టులో పిటిషన్

**విజయవాడ,మే7,ప్రభాతవార్తప్రతినిధి:** ఏపీలో సంక్షేమ పథకాల నిధులు విడుదల నిలిపివేయాలని ఎన్నికల కమీషన్ ఇచ్చిన ఆదేశాలను సవాల్ చేస్తూ ఏపీ హైకోర్టులో లంచ్‌మోషన్ పిటిషన్ దాఖలైంది.ఈసీ ఆదేశాలతో రైతులకు ఇన్‌పుట్ సబ్సీడీ నిలిచిపోయిందని హైకోర్టుకు పిటిషనర్ వివరించారరు.దీనిపై హైకోర్టు విచారణ చేపట్టింది.ఏపీలో కరువు మండలాల్లో రైతులు ఇబ్బందులను గుర్తించడానికి 2023లో ప్రభుత్వం కలెక్టర్లుతో కమిటీ వేసిందని పిటిషనర్ పేర్కొన్నారు.108 కరువు మండలాల్లో 6.95 లక్షల రైతులను గుర్తించి గత ఏడాది అక్టోబరులో కమిటీ రిపోర్టు ఇచ్చినట్లు పిటిషనర్ తెలిపారు. ఎన్నికల కోడ్ రాక ముందే లబ్దిదారుల గుర్తింపు,జీవో విడుదల చేసినట్లు పిటిషనర్ హైకోర్టు తెలిపారు.ఎన్నికల కోడ్‌కు 4 నెలల కింద జరిగిన ప్రక్రియ అని పిటిషనర్ తరపు న్యాయవాది హైకోర్టు దృష్టికి తీసుకుని వెళ్ళారు.ఇప్పుడు కేవలం లబ్దిదారులకు సొమ్ము జమ చేస్తున్నామని హైకోర్టుకు తెలిపారు. ఇది ఎన్నికల సమయంలో కొత్తగా తీసుకుని వచ్చిన పథకం కాదన్నారు.వరదలు,ఆన్‌గోయింగ్ స్కీమ్స్, అత్యవసర పరిస్థితుల్లో సాయం ఆపాల్సిప అవసరంలేదని ఎన్నికల కమీషన్ రూల్స్ లో ఉందని పిటిషనర్ హైకోర్టుకు తెలిపారు.గత ఏడాదిలో నాలుగు దశల్లో జరిగిన ఈ ప్రక్రియకు చివరగా నగదు జమ చేస్తున్నారు తప్పించి. కొత్తగా ఏమీ చేయడం లేదన్నారు. మోడల్ కోడ్ ఆఫ్ కండక్ట్ అమలులోకి రావడానికి ముందు నాలుగు నెలల కితమే ఈ ప్రక్రియ చేపడితే ఎన్నికల సంఘం ఇప్పుడు నిలిపివేస్తూ ఆదేశాలు ఇస్తుందని పేర్కొన్నారు.ఇది ఏ విధంగా ఎన్నికల నిబంధనలను అతిక్రమించినట్లు అవుతుందో న్యాయస్థానం గమనించాలన్నారు. కరువు మండలాల్లో రైతులకకు మే,జూన్.జూలై నెలలో సాయం చేస్తామని,ఇప్పుడు అది తందకపోతే రైతులు ఇబ్బంది పడతారని పిటిషనర్ కోర్టు తెలిపారు.

## మరో ఇద్దరు పోలీసు అధికారులపై ఇసి వేటు

**విజయవాడ,మే7,ప్రభాతవార్తప్రతినిధి:** ఆంధ్రప్రదేశ్‌లో మరో ఇద్దరు పోలీసు అధికారులపై ఈసీ బదిలీ వేటువేసింది.చిత్తూరు జిల్లా పలమనేరు డీఎస్పీ మహేశ్వరరెడ్డి, సదుం ఎస్ఐ మారుతిపై ఎన్నికల సంఘం నిబంధనలు అతిక్రమించారనే అభియోగంపై విధులుకు దూరం పెట్టింది.వారికి ఎన్నికల విధులులేని ఇతర పోస్టుల్లో నియమించాలని ఆదేశించింది.వారి బాధ్యతలను కింది స్థాయి అధికారులకు అప్పగించాలని ప్రభుత్వాన్ని ఆదేశించింది. బీసీవై పార్టీ అధ్యక్షుడు రామచంద్రయాదవ్‌పై దాడి ఘటన సందర్భంలో పోలీసులు వైఖరిపై ఈసీకి చేసిన ఫిర్యాదుకు స్పందనగా ఈ దాడి జరిగినట్లు సమాచారం.ఇటీవల ఎన్నికల సంఘం డీజీపీ రాజేంద్రనాథ్‌రెడ్డి, అనంతపురం రేంజీ డీఐజీ ఆర్ఎస్ అమ్మిరెడ్డిని ఎన్నికల సంఘం బదిలీ చేసింది.ఈ క్రమంలో కొత్త డీజీపీగా హరిష్‌కుమార్ గుప్తా నియమితులయ్యారు. ఇక ఈసీ మరి కొందరు పోలీసు అధికారులపై రేపటిలోపు బదిలీకి సిఫార్సు చేయనున్నట్లు సమాచారం.

# ఇఫ్కో భూకేటాయింపుపై పిల్ కొట్టివేత

## మరికొన్ని వ్యాజ్యాలను కూడా కొట్టివేసిన హైకోర్టు





**విజయవాడ,మే7,ప్రభాతవార్తప్రతినిధి:** యూరియా, అమోనియా ప్లాంట్ నిర్మాణం కోసం ఉమ్మడి నెల్లూరు జిల్లాలో ఇండియన్ ఫార్మర్స్ ఫెర్టిలైజర్స్ కో ఆపరేటివ్ లిమిటెడ్ (ఇఫ్కో)కు భూములు కేటాయించడాన్ని సవాలు చేస్తూ..2017లో దాఖలైన పిల్‌ను కొట్టేస్తూ హైకోర్టు తీర్పు వెల్లడించింది. భూ కేటాయింపుల్లో అక్రమాలు చోటు చేసుకున్నందున సీబీఐ ద్వారా దర్యాప్తు చేయించాలని కోరారు. మరోవైపు తమ భూములను తీసుకొని పరిహారం చెల్లించకుండా ఇఫ్కోకు ఇచ్చారని పేర్కొంటూ మరికొందరు హైకోర్టులో వ్యాజ్యం వేశారు. ఈ వ్యాజ్యాలపై ఇటీవల విచారణ జరిపిన ధర్మాసనం నిర్ణయాన్ని ప్రకటించింది. 1009 ఎకరాలు శ్రీ కోదండరామస్వామి దేవస్థానికి చెందినవి కాదని..ప్రభుత్వ భూములంటూ ఈ ఏడాది ఫిబ్రవరిలో హైకోర్టు తీర్పు ఇచ్చిందని ధర్మాసనం గుర్తుచేసింది. ఇఫ్కో కోసం కేటాయించిన భూమిని ప్రైవేటు ప్రయోజనం కోసం ఇచ్చినట్లు భావించలేమంది. స్విస్ ఛాలెంజ్ విధానంలో ఇఫ్కోకు భూములు కేటాయించి ఉండాల్సిందన్న పిటిషనర్ల వాదనను తోసిపుచ్చింది. ఇఫ్కోకు 1997లో భూములు కేటాయించినప్పుడు ఆ విధానంఅమల్లో లేదని గుర్తుచేసింది. ఎరువుల ప్లాంట్‌కు కేంద్రం అనుమతివ్వలేదని తెలిపింది. ఇఫ్కోకు కేటాయించిన భూమిని అనంతరం కిసాన్‌ఎస్ఈజడ్ ఏర్పాటుకు ప్రభుత్వం అనుమతిచ్చిందని పేర్కొంది. ఎస్ఈజడ్ పరిధిలో లేని భూములను మాత్రమే కోకాకోలా, సోలార్ ప్లాంట్ ఏర్పాటు కోసం కేటాయించారంది. ప్రభుత్వం కేటాయించిన నీటిని కనిగిరి రిజర్వాయర్ నుంచి కోకాకోల సంస్థ వినియోగిస్తుందని పేర్కొంటూ దాఖలైన వ్యాజ్యాలను కొట్టేసింది. భూములు, సహజ వనరుల కేటాయింపు, వేలం నిర్వహించడం లాంటి ప్రక్రియల్లో ఏది సరైనదని నిర్ణయించుకునే విచక్షణాధికారం ప్రభుత్వానికే ఉంటుందని పేర్కొంది. పారిశ్రామికాభివృద్ధి ఆకాంక్షిస్తూ భూముల కేటాయింపు జరపొచ్చంది. ఇఫ్కోకు కేటాయించిన భూములకు బహిరంగ వేలం నిర్వహించినట్లయితే ప్రభుత్వానికి మరింత ఆదాయం వచ్చేదని పిటిషనర్ల తరపు న్యాయవారులు చేసిన వాదనను తోసిపుచ్చింది. హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ ధీరజ్‌సింగ్ ఠాకుర్, జస్టిస్ ఆర్ రఘునందన్‌రావుతో కూడిన ధర్మాసనం సోమవారం ఈ మేరకు తీర్పు ఇచ్చింది.

**కేసు నేపథ్యం:** శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా కోవూరు మండలం కొత్తూరు పరిధిలోని శ్రీ కోదండరామస్వామి వారి దేవస్థానానికి చెందిన 1009 ఎకరాలతోపాటు కొడవలూరు మండలం బొడ్డువారిపాళెం, రేగడి చెలిక, రాచర్లపాడు, తలమంచి తదితర గ్రామాల రైతులకు చెందిన 1767 ఎకరాల పట్టాభూములతో కలుపుకొని మొత్తం 2776 ఎకరాలను ఇఫ్కోకు ఇచ్చారని పేర్కొంటూ..కొడవలూరు మండల అప్పటి జడ్పీటీసీ సభ్యులు ఈ శ్రీధర్ రెడ్డితో పాటు మరో ముగ్గురు 2017లో హైకోర్టులో ప్రజాహిత వ్యాజ్యం దాఖలు చేశారు.

నేడు రాష్ట్రంలో ప్రధాని మోడీ పర్యటన 2లో

వార్త


మనిషి ఆకలితో ఉన్నప్పుడు అభిమానం, కులం, విద్య, జ్ఞానం, హోదా, అనురాగం అన్నీ మర్చిపోతాడు.

-అవ్వైయార్

# ప్రజాస్వామ్యమా! పైసల స్వామ్యమా?

ఎన్నికల సందర్భంగా దేశంలో పంపిణీ అవుతున్న డబ్బు, ఏరులైపారుతున్న మద్యం, కొందరు అభ్యర్థులు పెడుతున్న ఖర్చు ప్రజాస్వామ్య వాదులకే విస్మయం కలిగిస్తున్నది. ఇది ప్రజాస్వామ్యమా? పైసల స్వామ్యమా? అనే అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. ఒకపక్క కోట్లాది రూపాయలు పట్టుబడుతున్నా మరొకపక్క జంకుబొంకు లేకుండా నిరాటంకంగా ఈ పంపిణీ కార్యక్రమాలు జరిగిపోతున్నాయి.ఎన్నికల సంఘం ఎన్ని హెచ్చరికలు చేసినా, మరొక పక్క ఆకస్మిక దాడులు నిర్వహించి పెద్దఎత్తున మద్యం, డబ్బు స్వాధీనం చేసుకొని కేసులు పెట్టి అరెస్టులు చేస్తున్నారు. అయినా ఇవేమీ ఆగడం లేదు. తాజాగా జార్ఖండ్ రాజధాని రాంచిలోని ఒక ఫ్లాట్‌లో సోమవారం ఇడి అధికారులు చేసిన దాడిలో గుట్టలు గుట్టలుగా నోట్ల కట్టలు బయటపడ్డాయి. ఆ ఇంట్లో ఏ మూల ఏసంచిని కదిలించినా నోట్ల కట్టలు బయటకు వచ్చాయి. అలాగే అదే రాష్ట్రంలో మరో రెండుచోట్ల జరిపిన దాడుల్లో మూడు కోట్ల రూపాయలకుపైగా నగదును పట్టుకున్నారు. గత యేడాది అవినీతి ఆరోపణలపై అరెస్టు అయిన జార్ఖండ్ గ్రామీణ విద్యుత్‌శాఖ చీఫ్ ఇంజినీర్ వీరేంద్రకుమార్ రామ్‌కు సంబంధించిన హవాలా కేసు దర్యాప్తులో భాగంగా ఆరుచోట్ల ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ దాడులు నిర్వహించింది. ఇందులో భాగంగా రాష్ట్ర గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి ఆలంగీర్ ఆలం ప్రైవేట్ కార్యదర్శి సంజీవ్ లాల్ పనిమనిషి జహింగీర్‌ఆలం నివాసంలో సోదాలు జరిగాయి. ఈ సోదాల్లో విస్తుపోయేలా ఆ పనిమనిషి ఇంట్లో ముప్ఫైరెండు కోట్లకుపైగా నగదు పట్టుబడింది. ఇక్కడే కాదు ఎన్నికల సందర్భంగా రోజూదేశంలో ఎక్కడో ఒక చోట కోట్లాది రూపాయలు పట్టుబడుతూనే ఉన్నాయి. గత నెలలో తమిళనాడులో ఎన్నికల సందర్భంగా దాదాపు పదమూడువందల అరవై ఒక్క కోట్లకుపైగా డబ్బు, వివిధ రకాల వస్తువులు సీజ్ చేశారు. చెన్నై నుంచి తిరునెల్వేలికి రైలులో తరలిస్తున్న నాలుగుకోట్ల రూపాయలు అధికారులు పట్టుకున్నారు. అది ఒక రాజకీయ పార్టీకి చెందిందని దర్యాప్తులో బయటపడింది. అలాగే అన్నాడిఎంకె మద్దతుదారు పంచాయతీరాజ్ అధ్యక్షురాలు ఇంట్లో జరిపిన దాడిలో కోటికిపైగా డబ్బు సీజ్ చేశారు. ఇక వేలాది చీరలు, బహుమతుల కింద ఇచ్చేందుకు నిలువ చేసిన చిన్నచిన్న బంగారు ఆభరణాలు కూడా ఇలా పట్టుబడిన వాటిలో ఉన్నాయి. తమిళనాడులోనే కాదు అటు కర్ణాటకలోనూ భారీఎత్తునే డబ్బు పట్టుబడింది. తెలుగు రాష్ట్రాల్లో ఇప్పటికే వందలాది కోట్ల రూపాయల నగదు, మద్యం పట్టుకున్నారు. చెక్‌పోస్టులు పెట్టి గట్టి నిఘాఏర్పాటు చేసినట్లు అధికార యంత్రాంగం ప్రకటిస్తున్నా ఈ పంపిణీ కార్యక్రమం ఆగే పరిస్థితి కన్పించడం లేదు. శతకోటి దరిద్రాలకు అనంతకోటి ఉపాయాలన్నట్లు ఏదో ఒక మార్గం ద్వారా పంపిణీ కార్యక్రమం చేస్తున్నారు. ఆశ్చర్యకరంగా కొన్ని ప్రాంతాల్లో అంబులెన్స్‌ల్లో రోగుల్లాగా కొందరిని పడుకోబెట్టి ఆక్సిజన్ సిలిండర్లు కూడా ఏర్పాటు చేసి పెద్దఎత్తున డబ్బు తరలించే కార్యక్రమం జరుగుతున్నట్లు చెప్తున్నారు. ఇలా రకరకాలుగా డబ్బును పంపిణీ చేసేందుకు మార్గాల అన్వేషణలో ఉన్నారు. వాస్తవంగా పట్టుబడుతున్న డబ్బు కానీ, మద్యం కానీ పంపిణీ అవుతున్న దాంట్లో పదోవంతు కూడా ఉండకపోవచ్చునని అధికార వర్గాలు కూడా అంగీకరిస్తున్నాయి. ఫలితంగా ప్రజాస్వామ్యస్ఫూర్తికి ధన ప్రభావం తూట్లు పొడుస్తున్నది. దీనిని కట్టడి చేసేందుకు ఎన్నికల కమిషన్ ఎన్ని ప్రయత్నాలు చేస్తున్నా ఆశించిన ఫలితాలు చేకూరడం లేదు. వాస్తవంగా ఆర్థిక స్తోమతతో సంబంధం లేకుండా అభ్యర్థులందరికీ సమాన అవకాశాలు కల్పించేందుకు వారి ఎన్నికల ప్రచారఖర్చుపై ఇసి నియంత్రణ పెట్టింది.ఒక అభ్యర్థి తన ఎన్నికల ప్రచారం కోసం చట్టబద్ధంగా వెచ్చించదగిన వ్యయపరిమితిని నిర్ణయించారు. ప్రజాప్రాతినిధ్య చట్టం 1951లోనూ సెక్షన్ 77(1) ప్రకారం అభ్యర్థులు తమ ప్రచార ఖర్చుకు సంబంధించిన లెక్కలు పక్కాగా నిర్వహించాలి. నామినేషన్ వేసిన తేదీ నుంచి ఎన్నికల ఫలితాలు వచ్చేవరకు వీటినే కొనసాగించాలి. ఇందులో బహిరంగ సభలు, ర్యాలీలు, ప్రకటనలు పోస్టర్లు, బ్యానర్లు వాహనాలకు సంబంధించిన ఖర్చును నమోదు చేయాలి. అయితే అభ్యర్థుల ప్రచార ఖర్చులపై మాత్రమే పరిమితిని నిర్ణయించిన ఇసి ఎన్నికల కోసం రాజకీయ పార్టీలు వెచ్చించే మొత్తాలపై ఎలాంటి ఆంక్షలు లేకపోవడంతో ఖర్చు అదుపు తప్పిపోతున్నది. స్వతంత్ర భారతంలో 1951-52లో జరిగిన తొలి ఎన్నికల్లో లోక్‌సభ అభ్యర్థికి వ్యయపరిమితి ఇరవైఐదువేలుగా నిర్ణయించారు. ఆ తర్వాత దశలవారీగా పెంచుకుంటూ ప్రస్తుతం లోక్‌సభ అభ్యర్థి తొంభైఐదు లక్షలుగా వ్యయపరిమితిని నిర్ధారించారు. అరుణాచల్‌ప్రదేశ్, సిక్కిం దాన్ని డెబ్బైఐదు లక్షలుగా నిర్ణయించారు. ఇక అసెంబ్లీ స్థానాలకు సంబంధించి ప్రస్తుతం పెద్ద రాష్ట్రాల్లో నలభై లక్షలు, చిన్న రాష్ట్రాల్లో ఇరవైఎనిమిది లక్షల వరకు ఖర్చుపెట్టవచ్చు. కానీ అభ్యర్థులు ఖర్చుపెడుతున్న కొన్ని స్థానాల్లో వందలాది కోట్లు ఖర్చుపెడుతున్నారు. ఇలా కోట్లాది రూపాయలు ఖర్చుపెట్టి ప్రజాప్రతినిధులుగా ఎన్నికైనవారు తాము పెట్టిన పెట్టుబడికి రెండింతలు సంపాదించి మళ్లీ ఎన్నికలకు సిద్ధమవుతున్నారు.అడ్డదారులే రాజమార్గాలైపోతున్నాయి. రాజకీయమే జీవన సరళిగా సాగించే కుటుంబాలు కనుమరుగైపోతున్నాయి. ఇలాగే పరిస్థితి కొనసాగితే ప్రజాసేవకే అర్థం మారిపోతుంది. ప్రజాస్వామ్యానికి ప్రమాదం వాటిల్లుతుంది.

చదువుని మించిన ధనం అన్నది లేనేలేదు. అది మంచి రోజుల్లో ఆభరణంగా ఉంటూ చెడు రోజుల్లో ఆశ్రయాన్ని కల్పిస్తుంది.



అరిస్టాటిల్

తెలివిగల వ్యక్తికి తప్పనిసరిగా ఎల్లప్పుడూ ఉండే లక్షణం ప్రతి విషయాన్ని తెలుసుకోవాలనే ఆతృత.



శామ్యూల్ జాన్సన్

# రాజకీయాల్లో ఫలించని 'అనుకరణ'!

**రాజకీయాల్లో ఎప్పుడు కూడా శాశ్వత మిత్రత్వాలు, శాశ్వత శత్రుత్వాలు వుండవు. కాబట్టి సామాన్యపౌరుడికి 'జర భద్రం కొడుకో' అని మరొక్కసారి గుర్తు చేయాలి. ఎవరు ఎవరితో చేతులు కలిపారు, ఎవరు ఎవరికి అమ్ముడైపోయారు, ఎవరు ఎవరి జెండా భుజాలకెత్తుకున్నారు, ఎవరు ఎవరిని గుండెల్లో పెట్టుకున్నారు. మొదలైన విషయాలన్ని బహిర్గతం కావాలన్నా, సామాన్యుడు చేయబోయే అసమాన్యకార్యాన్ని చూడాలన్నా ఇంకా కొన్ని రోజులు వేచి చూడాల్సిందే.**



డా. ఉడుము ఝాన్సీ

ఒక తరం నుండి మరొక తరానికి సంక్రమించేదే వారసత్వం.ఇంకొక మాటలో చెప్పాలంటే ఒక మూలపురుషుడి నుండి పరంపరగా వచ్చేది అని చెప్పవచ్చు. అది సంతతి కావచ్చు, ఆస్తి కావచ్చు,పేరు ప్రఖ్యాతులు కావచ్చు. ఒక వంశానికి చెందిన మూలపురుషుడు పెద్దగా ఏమి సాధించలేకపోతే,ఆ తరువాతి తరం వారు,ఆ మూల పురుషుని వారసులమని చెప్పుకోవడానికి అసలు ఇష్టపడరు.ఒకవేళ అదే గొప్ప విజయాలు సాధించి, ఉన్నత శిఖరాలను అధిరోహిస్తే, కొన్నితరాలపాటు అతనిని తమ మూలపురుషుడిగా, వంశోద్ధారకుడిగా చెప్పుకుంటారు.అతని పేరు పెట్టుకుని తద్వారా లబ్ది పొందేవారిని సమాజంలో చూస్తూ వుంటాము. దాదాపు ఏ రంగం కూడా దీనికి అతీతం కాదు. అది సాహిత్య, సంగీత, సినిమా, రాజకీయం ఇలా చెప్పుకుంటూ పోతే ప్రతీరంగం ఈ వారసత్వపు మూసలో ఇమిడిపోతుంది. బహుశా ఇలాంటి సంప్రదాయం నుండే 'చెట్టుపేరు చెప్పి కాయలమ్ముకోవడం" అని సామెత పుట్టిందేమో అనిపిస్తుంది. ఈ వివరణంతా అక్షరానుసారమైన లేదా భౌతికమైన వారసత్వానికి సంబంధించినది. అయితే నిజమైన వారసత్వం అనేది 'గొప్పగుణలక్షణాలతో' కూడినది. ఈ రోజుల్లో అనేకమంది భౌతికమైన వారసత్వాన్ని చెప్పుకుని పబ్బం గడుపుకునే ధోరణి కనిపిస్తోంది. ప్రస్తుత ఎన్నికల పోరులో ఉన్న రాజకీయ నేతలను చూస్తుంటే ఈ విషయం మనకు ప్రస్ఫుటమౌతోంది. ఈ సందర్భంలో అసలైన వారసులు ఎవరు అనే అంశాన్ని లోతుగా పరిశీలిస్తే, అక్షరార్థమైన వారసత్వం కంటే, ప్రజాసంక్షేమమే ధ్యేయంగా కలిగి, ప్రజల హృదయాలలో చోటు సంపాదించుకోవడానికి కారణమైన గుణలక్షణాలను పుణికిపుచ్చుకుని, ఆ మహనీయుల తదనంతరం కూడా వారు కలలుకన్న 'నవసమాజ స్థాపనకై' శ్రమించే వారే నిజమైన వారసులు. అదే నిజమైన వారసత్వం, అదే చరిత్రలో చిరస్థాయిగా నిలిచిపోతుందని నిర్మొహమాటంగా చెప్పొచ్చు.నేటి సమాజంలో అనేకమంది స్వతంత్రించుకుంటున్న లేదా అందిపుచ్చుకుంటున్న కొన్ని వారసత్వాల గురించి చూద్దాం. మొదటిగా అంబ్కేదరిస్టుల గురించి చూద్దాం. ప్రపంచ స్థాయి మేధావుల వరుసలో ప్రప్రథమంగా చెప్పుకోదగినవాడుఅంబేద్కర్. నేటికీ అనేకమంది కులమతాలకు అతీతంగా, ఆయనకున్న జ్ఞానాన్ని బట్టికావొచ్చు, కార్యదక్షతను బట్టి కావొచ్చు, ఇంత గొప్ప రాజ్యాంగాన్ని నిర్మించినందుకు కావొచ్చు, అట్టడుగు వర్గాల కోసం తీసుకొచ్చిన రిజర్వేషన్ వ్యవస్థ గురించి కావచ్చు, అన్నింటికంటే మించి 'సామాజిక న్యాయం' కావచ్చు, ఇలా రకరకాల కారణాల వల్ల ఆయనను అభిమానించే వారు, అంబేద్కర్‌ని తమ నాయకుడిగా చెప్పుకుంటూ, అంబేద్కరిస్టులమని అంటూ తమను తాము సగర్వంగా అభివర్ణించుకుంటూ వుంటారు. మంచిదే. అయితే, అంబ్కేరిస్టులమని చెప్పుకునేవారు. ఆయన ఆశయసాధనకై ఎంతరకు పాటుపడుతున్నారు? బోధించు, సమీకరించు, పోరాడు అనే నినాదాన్ని ఎంతవరకు కార్యాచరణలోపెడుతున్నారు?అసమానతలు లేని సమాజ స్థాపనకై ఎంతమంది కృషి చేస్తున్నారు. అనేది ఆలోచించాల్సిన విషయం.అయితే ప్రస్తుతం వై.యెస్.ఆర్.సీ.పీ 'అంబేద్కర్ భావజాలంలో' ముందుకు వెళ్తున్నట్లు స్పష్టం మౌతుంది. రెండవది గాంధేయ వాదులు. స్వాతంత్ర్య సమరంలో గాంధీ పాత్ర ఎంతో గొప్పది. ఆయన తదనంతరం అనేక మంది గాంధేయవాదులమని బయలుదేరారు. అయితే వారు పేరుకు మాత్రమే గాంధేయ వాదులుగా కనిపిస్తున్నారు. కానీ రాజకీయ లబ్ది కోసం హింసాత్మక ధోరణిప్రదర్శిస్తున్నారు.వీరు గాంధీకలలు కన్న 'గ్రామ స్వరాజ్యస్థాపకులు' ఎలా అవుతారు? గాంధేయులు ఎలాఅవుతారు? సంఘ విద్రోహశక్తులు స్త్రీ ప్రాణ మానాలకే 'గంగలో కలిపివేస్తున్నా, నిమ్మకు నీరెత్తినట్లున్నారు ఎందుకు?



ఇవన్నీ ప్రశ్నార్థకాలుగా మిగిలిపోతున్నాయి. ఆనాటి ప్రముఖ నాయకులైన నెహ్రూ,ఇందిరా గాంధీ, రాజీవ్ గాంధీ ,వారసులమని చెప్పుకుని, కొంత మంది ఆ మహనీయుల త్యాగఫలాన్ని పొందారు కానీ, ఆ తరువాత కాలంలో, దాన్ని కొనసాగించలేకపోయారు. తద్వారా ప్రజల నమ్మకాన్ని పోగొట్టుకున్నారు. 'కాంగ్రెస్ అడ్డా'గా పేరొందిన సొంత నియోజకవర్గాలైన అమేథి, రాయ్‌బరేలీ గడ్డపై కాంగ్రెస్‌కి ఓటమి తప్పలేదు. ప్రజలు విశ్వసనీయతను పొంది,దానిని కాపాడుకోలేకపోతే, ప్రజలు దానికి తగిన తీర్పు ఇస్తారు. ఎవరైనా ఎంతకాలం ముందు తరాలలో ఉన్న గొప్పనాయకుల పేర్లు చెప్పుకుంటూ నెట్టు కొస్తారు? అలా చెప్పుకుని ఒకసారి, లేదా రెండుసార్లు గెలవగలమేమో కానీ ఎప్పుడూ అదే మంత్రం జపిస్తే, పని జరిగిపోతుంది అనేది అపోహ మాత్రమేమని నేతలు గ్రహించాలి. తండ్రి పేరు పెట్టుకునో, స్టార్ ఫ్యామిలి అనో,సెంటిమెంటల్ పొలిటిక్స్ అనో, తండ్రి లాంటి హావభావాలు ప్రదర్శిస్తేనో ఓటరన్న దయదలచడు. ఓటరన్నకి కావలసింది నాయకుడు' ప్రజల కోసం ఏమి చేశాడు' అనేదే ముఖ్యమైన విషయం. ఓటరు నాయకుని 'పనితనం' చూస్తాడు. 'ఇంకానా.. ఇక సాగదు అంటూ' ఓటరు,విశ్వసనీయతకు పట్టం కట్టే రోజు దగ్గరవుతుంది. రాష్ట్రఎన్నికలు చూస్తే కొన్ని పార్టీలు 'అస్తిత్వ సంక్షోభం'లో ఉన్నట్లు స్పష్టమౌతోంది. పార్టీ ప్రచార సభలు ఎద్దేవ సభలుగా, బూతుపురాణంగా, కుటుంబ,వ్యక్తిగత విషయాలే పార్టీ అజెండానేమో' అన్నట్లు వున్నాయి. పొలిటికల్ ఓనర్‌షిప్ అనేది'పేటెంట్' హక్కుకాదు. సర్వకాలా లలో, సర్వఅవస్థల్లో అదిమారుతూనే ఉంటుంది. ఉత్తర భారతదేశ రాజకీయాల్లో కొంతమంది మోడీని ఛాయ్‌వాలా అని తక్కువచేసి మాట్లాడారు కానీ 'నవ్విన నాపచేనే పండునన్న రీతి'గా ప్రజలు, మోడీకి పట్టంకట్టారు. పొలిటికల్ ఓనర్‌షిప్ అనేది 'పేటెంట్' హక్కులకాదు అనే విషయం సుస్పష్టమౌతోంది. దాన్ని ఒప్పుకుని తీరాల్సిందే. ఇంటిరచ్చ ఇంటిలో తేల్చుకోవాలి.దాన్ని ప్రజానీకంపై రుద్దడంవల ప్రజలు విని, విని విసిగి వేసారిపోతున్నారు. ముఖ్యంగా కడపజిల్లా పులివెందుల రాజకీయాలు చూస్తుంటే ఈవిషయం సుస్పష్టమౌతోంది.ప్రచారసభలో మాట్లాడడానికి ఎన్నో అంశాలున్నాయి. అవన్నీవదిలేసి, ఇంటిపోరునే రాష్ట్రపోరుగా మార్చేయడం ఎంతవరకు సబబు?నార్లశతకంలో చెప్పినట్లు 'కొత్తనీరు రాని కోనేరు పసరెక్కు అన్నట్లు ఎవరైన ఎంతకాలం 'పాత చింతకాయ పచ్చడి' మాటలు చెప్పుకుని బతుకు తారు కొత్తనీరు రావాలి. కొత్తబ్రాండ్ రావాలి. బ్రాండ్‌కి తగిన పాలన సాగాలి.'రాజకీయ జీవితం' అనేది ఎప్పటికీ వారసత్వం కాదు, కాకూడదు.ఇది ఎవరికివారు కృషీవలుడిలా కష్టించి పనిచేసి, స్వతంత్రించుకోవాలి. ప్రజల ఆదరాభిమానాలు పొందాలి.అప్పుడే ప్రజలు బ్రహ్మరథం పడతారు. సాహిత్య పరిభాషలో చెప్పాలంటే, వర్షాకాలం కప్పల్లాగ 'ఎన్నికల సమయంలో' బెకబెక మన్నంత మాత్రాన ఒరిగే దేమీ వుండదు.ఒక రాష్ట్ర ఎన్నికలు ముగిసేసరికి మరొకరాష్ట్రంలో గుడారం వేసుకున్నంత మాత్రాన ఏమైనా ప్రయో జనం చేకూరుతుందా? తెలుగులో మనకి 'పండిత పుత్ర పరమ, శుంఠ' అని ఒక నానుడివుంది. పండితుడి కడుపున పండితుడే పుడతాడు.పామరుడి కడుపున పామరుడే పుడతాడు అనే సిద్ధాంతం యేమిలేదు. ఏ రంగంలోనైనా, స్వతహాగా శక్తిసామర్థ్యాలు లేకపోతే పైకిఎదగడం కష్టం మరీముఖ్యంగా ప్రజా నాయకుడిగా వెలుగొందాలంటే,నాయకత్వపు లక్షణాలు తప్పనిసరి. 'అనుకరణ' అనేది అన్ని వేళల ఫలభరితం కాదు అనేవిషయం ఇప్పటికే చరిత్రలో చాలాసార్లు రుజువైంది.ఒక సినీనాయకుడిని అత్యధిక మెజారిటీతో గెలిపించి, ముఖ్యమంత్రిని చేసినప్రజలే, మరో సినీనాయకుడి పార్టీని తట్టాబుట్టా సర్దించేశారు. ఎవరికి వారే ప్రత్యేకమైన వారు. ఎవరిది వారిదే ప్రత్యేకమైన శైలి. ఒకరు మరొకరిని చూసి అనుకరించాలనుకుంటే అది 'పులినిచూసి నక్కవాతలు పెట్టుకున్నట్టే'. ఇది చరిత్రలో అనేకసార్లు రుజు వైంది. రుజువైన ఈ పాఠం,వ్యక్తిగత 'గుణపాఠం' కాక ముందే ఎవరికి వారు గ్రహిస్తే మంచిది. ఇక మిగిలిన ఈ కొద్ది సమయంలోనైనా నేర్పరితనంతో వ్యవహరిస్తే కొంతైనా ఫలితందక్కొచ్చు. రాజకీయాల్లో ఎప్పుడు కూడా శాశ్వతమిత్రత్వాలు, శాశ్వత శత్రుత్వాలు వుండవు. కాబట్టి సామా న్యపౌరుడికి 'జర భద్రం కొడుకో' అని మరొక్కసారి గుర్తు చేయాలి. ఎవరు ఎవరితో చేతులు కలిపారు,ఎవరు ఎవరికి అమ్ముడైపోయారు, ఎవరు ఎవరి జెండా భుజాలకెత్తుకున్నారు,ఎవరు ఎవరిని గుండెల్లో పెట్టుకున్నారు. మొదలైన విషయాలన్ని బహిర్గతం కావాలన్నా, సామాన్యుడు చేయబోయే అసమాన్య కార్యాన్ని చూడాలన్నా ఇంకా కొన్ని రోజులు వేచి చూడాల్సిందే. ●

# ఉచితాలతో సంపద సృష్టి సాధ్యమేనా?

జోస్యుల వేణుగోపాల్

మన తెలుగు రాష్ట్రాలలోనే కాదు దేశం మొత్తం మీద సంపద సృష్టి చేయగలిగిన ఆర్థిక బ్రహ్మగా, నాయకుణ్ణి నేనేనంటూ చెప్పుకుంటున్న నాయకులు, వారికి వంతపాడే ఆర్థిక మేధావులు కోకొల్లలు. దశాబ్దాలుగా ఎన్నికల ముందు సభల్లో సహస్రనామార్చనలా వినపడే ఈ సంపద మాత్రం అధికారంలోకి రాగానే వారికి వినపడని నిశ్శబ్ద తంత్రమై సుదీర్ఘకాలం తాము అధికారంలో ఉన్నా కూడా పేదల బతుకుల్లోకి ఈ సంపద జొరబడదు. పరిధి దాటిన అప్పుల కుప్పలతో జీతాలు కూడా ఇవ్వలేని స్థితిలో ఖజానా ఖాళీగా దర్శనమిస్తుంటుంది. ఇక కేంద్ర ప్రభుత్వం విధిస్తున్న జిఎస్టీ, ఏక పన్ను వివిధ రాష్ట్రాల్లో విభిన్న విశ్వరూపమై ఏది కొన్నా, ఏది తిన్నా జేబులు ఖాళీ చేస్తోంది. ఇది కేవలం ప్రభుత్వాల మాత్రమే సంపద సృష్టి. కేంద్రం వివిధ పథకాలకు రాష్ట్రాల వాటా కింద ఇస్తున్న నిధులు పక్కదారి పట్టి ఏ ఖాతాలోనో సంపదగా పోగై ఉండవచ్చు. దేశంలోను, రాష్ట్రాల్లోను సామాజిక బాధ్యతగా మానవ వనరులు సద్వినియోగమై ఆర్థికంగా ప్రజలంతా దిగువ, మధ్యతరగతి గీతదాటి వస్తే సంపద సృష్టి జరిగినట్లే. జాతీయ ఆదాయం పెరిగినట్టే. ప్రభుత్వాల మనుగడ కోసం, స్వార్థపూరితమైన ఆలోచనలతో ఇసుక మొదలు, కరెంటు, వాటర్, ఆస్తి పన్నులు, నిత్యావసర వస్తువుల రేట్లు చుక్కలనంటించి, అన్ని శాఖల్లో పన్నులు విపరీతంగా పెంచి మద్యం ఏరులై పారించి, అదే సృష్టించిన సంపదని భ్రమింపచేస్తే ఆ భారాన్ని భరించలేక ప్రజలు ఇక్కట్లపాలవుతున్నారు. కొన్ని రాష్ట్ర ప్రభుత్వాలైతే, వృత్తిపన్నులు, చెత్తపన్నులు అంటూ కొత్త పన్నుల బాటపట్టాయి. దేశవ్యాప్తంగా రోడ్ల నిర్మాణం జరిగి దశాబ్దాలు దాటుతున్నా కనీసం రిపేర్లకు నోచుకోకపోయినా టోల్‌టాక్స్‌తో తోలు తీసేస్తారు. ఇది చాలదన్నట్లు ఆస్తి వారసత్వపు సంపదపై కూడా పన్నులు విధించాలనే



మెరుపులాంటి ఆలోచనను కూడా సంపద సృష్టిలో భాగస్వామ్యం చేద్దామనుకుంటున్నారు. భూమి, అడవులు, సముద్ర నదీజలాలు, రవాణా, ఖనిజ సంపదలు దోపిడీకి గురవ్వకుండా సద్వినియోగం చేయగలిగితే సంపద సృష్టి జరుగుతుంది. ప్రపంచబ్యాంకుల నుండి అప్పులుతేవడం, పేదల భూములన్నీ తక్కువ రేటుకు లాక్కుని ప్రభుత్వ బిల్డింగులు కట్టడం, అదే సంపద సృష్టి అనుకుంటే దానికి అనుభవం అక్కరలేదు. నాణ్యమైన ఉచిత విద్యనందించడంతోపాటు విదేశీ విద్యకు తోడ్పాటునందిస్తే విదేశాల్లో ఉద్యోగాలు చేసి మనదేశానికి సంపదను పంపుతారు. నాణ్యమైన ఉచిత వైద్యం ప్రభుత్వమే అందించి, ప్రజలకు ఖర్చు తగ్గిస్తే ఆరోగ్యమైన సమాజంతోపాటు ప్రజలకు ఆర్థిక పరిపుష్టి కలుగుతుంది. సన్న,చిన్నకారు రైతులకు నాణ్యమైన సబ్సిడీ విత్తనాలు, సరికొత్త సేద్యపు విధానాలు, నిరంతర నీటి సరఫరా, పంటలకు గిట్టుబాటు ధరలపై ప్రభుత్వం శ్రద్ధపెడితే రైతేరాజై సంపదని సృష్టిస్తాడు. అంతేకాని ఆత్మహత్యల సౌధాలపై ఆర్థిక,జిడిపి లెక్కలు వేయకూడదు. ప్రభుత్వ ఖజానాలను కొల్లగొట్టి దివాలా తీయిస్తున్న ఉచిత పథకాల పునాదుల పిల్లర్లపై పార్టీలను, ప్రభుత్వాలను నిలబెట్టరాదు. అత్యధిక జనాభా కలిగిన దేశంగా ముందువరుసలో ఉన్న మనం ఐక్యరాజ్యసమితి 2019 లెక్కల ప్రకారం సుస్థిరాభివృద్ధి సాధన సూచికలో అమెరికా, డెన్మార్క్ లాంటివి 40వ స్థానం లోపలుంటే మనం 115వ స్థానంలో ఉన్నాం. ఇది మన పాలకుల సుదీర్ఘ కార్యనిర్వాహక సామర్థ్యం. ప్రణాళికబద్ధంగా మానవ వనరుల అభివృద్ధిచేసి వచ్చిన ఆదాయంలో నుంచి పేదవాళ్లకు ప్రభుత్వాలు పన్నురహిత ఉచిత సేవలు అందిస్తూ స్వయం ప్రకాశంగా ఎదిగేందుకు, వారి జీవన ప్రమాణాలు మెరుగుపడేందుకు ప్రయత్నిస్తే అదే సంపదసృష్టి. ప్రభుత్వశాఖల్లో వారి జీతభత్యాలు, ఇతరత్రా ఉచిత సౌకర్యాలతోపాటు, పావలా పనిచేసి పదిరూపాయల ప్రచారం కోసం చేసే ప్రభుత్వ ఖర్చు, ఇవన్నీ తగ్గించే పొదుపు ద్వారా సంపద సృష్టి జరుగుతుంది.అపారమైన నీటివృథా అరికట్టడం, అటవీ వృక్ష సంపదను కాపాడడం ద్వారా ఔషధరూపంలో మందుల ఉత్పత్తి ఖర్చు తగ్గించవచ్చు. ఏదైన మామూలు మనిషి జీవనం మెరుగుపడే విధంగా చేస్తే అదే సంపద సృష్టి. ●

# ప్రజావాక్కు



## ఫార్మాస్యూటికల్ కంపెనీల హవా!

**బహుళజాతి** ఫార్మాస్యూటికల్‌కంపెనీలు భారతీయ మార్కెట్లో అధిక ధరలకు ఔషధాలను సులభతరంగా అమ్మడానికి కేంద్ర ప్రభుత్వం తన పేటెంట్ నిబంధనలను సవరించింది. పేటెంట్ అనేదికొత్తగా కనిపెట్టిన ఉత్పత్తులపైపెట్టుబడిదారీ కంపెనీలు అనుభవిస్తున్న గుత్తాధిపత్యం ఒక రూపం. ఒక ఫార్మా కంపెనీ కొత్త ఔషధం కోసం పేటెంట్ పొందినప్పుడు, ఆ ఔషధాన్ని ఉత్పత్తి చేసి విక్రయించే ఏదైనాఇతర కంపెనీలేదా వ్యక్తి విక్రయించిన ప్రతి యూనిట్‌కురాయల్టీ అనిపిలువబడే రుసుమును పేటెంట్ హోల్డింగ్ కంపెనీకి చెల్లించాలి. అందువలన పే టెంట్లు, పెట్టుబడిదారీ కంపెనీలు సృష్టించే ఏదైనా కొత్త ఉత్పత్తిపై గుత్తాధిపత్యాన్ని కొనసాగడానికి ఉపయోగపడతాయి.

-ఆళవందార్ వేణు మాధవ్, హైదరాబాద్

## 'టెక్'కు ఊతం భారతీయులే

**యేటేటా** అమెరికాకు భారతీయ విద్యార్థులు పోటెత్తుతున్నారు. విశ్వంలోని ఏ దేశానికి లేని క్రేజ్ అమెరికాకే దక్కింది. ఎందుకు అనుకుంటే ఇక్కడ చదివి ఉద్యోగంపొందితే డాలర్ల పంటే. అయితే ప్రస్తుతం ఉద్యోగాలు కొంచం కష్టంగానే ఉన్నాయి.అయినాసరే విద్యార్థులు వేచిచూస్తున్నారు. అమెరికా వాళ్లు కూడా భారతీయులను, వారి పనితీరు విధానం, నడవడి చూసి ముగ్ధులవుతున్నారు. అదే భారతీయులను కట్టిపడేస్తున్నది. ఇక్కడ అధికులు తెలుగు వాళ్లే కనిపిస్తున్నారు. పేరెన్నికగల దిగ్గజ కంపెనీలలో భారతీయులదే హవా. గూగుల్, మైక్రోసాఫ్ట్ వంటికంపెనీలకు భారతీయులే నాయకత్వం వహించడం గొప్ప విషయం. ప్రపంచంలో ఏ దేశంలో కూడా భారతీయుల వంటి నిపుణులు లేరు.

-కనుమ ఎల్లారెడ్డి, అమెరికా

## సిబ్బందికి సౌకర్యాలు

**తీవ్రమైన** వడగాల్పులు, ఉష్ణోగ్రతలు నమోదవుతున్న నేపథ్యంలో ప్రస్తుత లోక్‌సభఎన్నికల విధులలో పాల్గొనే సిబ్బందికి తగినసౌకర్యాలు కల్పించాలి.మంచినీటి వసతి, తరచుగా బటర్ మిల్క్ విరివిగా అందించాలి. వడదెబ్బకు గురి కాకుండా ఎన్నికల ముందురోజు రిసెప్షన్ సెంటర్‌లలో కూలర్స్ ఏర్పాటు చేయాలి. ఎన్నికల విధులు నిర్వహించే పోలింగ్ కేంద్రాల్లో తప్పనిసరిగా ఫ్యాన్లు కానీ కూలర్లు కానీ అందుబాటులో ఉంచి సిబ్బంది ఉక్కపోతతో వడదెబ్బకు గురికాకుండా చూడాలి.

-తోట యోగేందర్, మిర్యాలగూడ, నల్గొండజిల్లా

## భూసార పరీక్ష కేంద్రాల ఏర్పాటు

**రైతులు** ఏదైనా పంటను పండించాలంటే దానికి ముఖ్యంగా కావాల్సింది సాగు భూమి. నాణ్యమైన విత్తనాలు, ఎరువులు, నీరు.ఇవి ప్రధానమైనవి. వీటితోపాటు అప్పుడప్పుడు భూసార పరీక్షలు చేయడంకూడా చాలాఅవసరం. దీనికోసం భూమిలోని మట్టి నమూనాలను సేకరించి పరీక్షలుజరిపించాలి. ఇలా చేయడం వల్ల పంటలకు ఎంత మోతాదులో పోషకాలు అవసరమో తెలుస్తుంది. అలాగే ఎటువంటి ఎరువులను వినియోగించాలో, వాటిని ఏ మేరకు అందించాలో అన్నదాతలకు ఒక అవగాహన వస్తుంది. చాలామంది కర్షకులు భూసార పరీక్షలు చేయించకుండా అధిక మొత్తంలో రసాయనిక ఎరువులను వాడటం వల్ల పెట్టుబడి ఖర్చులు పెరిగి, పంట దిగుబడి తగ్గుతోంది. ఈ విధమైన వృధా ఖర్చులు తగ్గించుకోవాలంటే రైతులు దుక్కిదున్నడానికి ముందుగానే భూసార పరీక్షలు చేయడం చాలా అవసరం. తెలంగాణరాష్ట్రంలో పరీక్షకేంద్రాలు అందరికీ అందుబాటులో లేకపోవడం వల్ల అన్నదాతలు ఇటువంటి విషయాల్లో పెద్దగా ఆసక్తి చూపించడం లేదు.

-శ్రీనివాస్, హైదరాబాద్

## కళ్లు తిరిగే ఆస్తులు

**ఎన్నికల్లో** పోటీ చేస్తున్న అభ్యర్థుల వివరాలు చూస్తుంటే కళ్లు తిరగకమానదు. అంతా కుబేరుడి వారసులుగానే కనిపిస్తున్నారు. ఎక్కువ మంది అభ్యర్థులు వందల కోట్ల ఆస్తులకు అధిపతులు. ఇవి అధికారికంగా ప్రకటించిన ఆస్తుల వివరాలు. ఇక అనధికారికంగా ఎంతఉంటాయో అంచనాలకు అందదు. వీరంతా రేపు ఎన్నికైన తర్వాత తమ ఆస్తులను కాపాడుకోవడానికి, వాటిని పెంచుకోవడానికి ప్రయత్నిస్తారు. అంతేతప్ప ప్రజాసమస్యలను పరిష్కరిస్తారని, ప్రజాసేవపై దృష్టి సారించగలరని విశ్వసించడం కష్టమే. ప్రజల్లారా ఓటు వేసే ముందు ఆలోచించండి.

-తూలుగు రమణారావు, అక్కరాపల్లి

## చారిత్రక కట్టడాలను సంరక్షించాలి

చారిత్రక కట్టడాలను పూర్తిస్థాయిలో సంరక్షించాలి. వీటి గురించి వివిధ ప్రచార సాధనాల ద్వారా ప్రచారం చేయాలి. ఈ కట్టడాలు ఉన్న చోట పర్యాటకులు రాత్రిపూట బస చేయడానికి వసతి కూడా ఏర్పాటు చేయాలి. వారసత్వ సంపద అయిన చారిత్రక కట్టడాలను వాటి విశిష్టతను బయటి ప్రపంచానికి తెలిసే విధంగా కృషి చేయాలి. చిన్న చిన్న కట్టడాలను కూడా గుర్తించి వాటిని కూడా ఆదరణ లభించేలా కృషి చేయాలి.


-షేక్ అస్లాం షరీఫ్, శాంతినగర్

# ఒక్క ఓటుతో ఫలితాలు తారుమారు!



యేచన్ చంద్రశేఖర్

ఎకనామిస్ట్ ఇంటెలిజెన్స్ యూనిట్ 2023లో విడుదల చేసిన డెమోక్రసీ ఇండెక్స్ ప్రకారం ప్రపంచంలోని 167 దేశాలు ప్రజాస్వామ్య పాలనా వ్యవస్థను అనుసరిస్తున్నాయి. భారత రాజ్యాంగంలోని 326 అధికరణం ప్రకారం దేశంలో లింగ, కుల, మత, వర్ణ, వర్గ విభేదాలు లేకుండా 18 సంవత్సరాలు దాటిన ప్రతి పౌరునికి ఓటు హక్కు రాజ్యాంగ హక్కుగా సంక్రమిస్తుంది. అత్యధిక ఓట్లు పొందిన అభ్యర్థి విజేతగా ప్రకటింపబడే మన ప్రజాస్వామ్య వ్యవస్థలో ప్రతి ఒక్క ఓటు అత్యంత విలువైనది. వివిధ సందర్భాల్లో కేవలం ఒకే ఒక్క ఓటుతో పరిస్థితులు తారుమారైన దృష్టాంతాలు చరిత్రలో కోకొల్లలు. 2024లో కర్ణాటక శాసనసభ ఎన్నికలలో సంతేమారహళ్లి రిజర్వుడు నియోజకవర్గం నుండి జనతా దళ్(ఎస్)కు చెందిన ఏఆర్ కృష్ణమూర్తికి 40,751 ఓట్లు రాగా ఆయన ప్రత్యర్థి కాంగ్రెస్‌కు చెందిన ఆర్ ధృవనారాయణ్ 40,752 ఓట్లు దక్కించుకుని కేవలం ఒకే ఒక్క ఓటు ఆధిక్యంతో గెలుపొందారు. 2008 రాజస్థాన్ శాసనసభ ఎన్నికలలో నాథ్వారా నియోజకవర్గంనుండి కాంగ్రెస్ అభ్యర్థి సిపి జోషి 62,215 సాధించగా ఆయన ప్రత్యర్థి భారతీయ జనతా పార్టీ అభ్యర్థి కళ్యాన్ సింగ్ 62,216 దక్కించుకుని కేవలం ఒకే ఒక్క ఓటు ఆధిక్యంతో విజయం సాధించారు. అయితే ఇక్కడ ప్రత్యేకంగా గమనించాల్సిన విషయం ఏమిటంటే కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడిగానే కాక ముఖ్యమంత్రి అభ్యర్థిగా బరిలో నిలిచిన సిపి జోషి తన పార్టీకి విజయం సాధించి పెట్టినప్పటికీ, వ్యక్తిగతంగా ఒకే ఒక్కఓటు తేడాతో పరాజయం పాలయ్యారు. అయితే తన ప్రత్యర్థి భార్య రెండు పోలింగ్ బూత్‌లలో ఓటు వేశారని ఆయన న్యాయ పోరాటం చేసి హైకోర్టులో విజయం సాధించినప్పటికీ సుప్రీం కోర్టులో ఓడిపోవడంతో ఊరట లభించలేదు. అంతేకాదు 2013లో టైమ్స్ ఆఫ్ ఇండియా కథనం ప్రకారం ఆ ఎన్నికలలో సిపి జోషి తల్లి, సోదరి, డ్రైవర్ కూడా తమ ఓటు హక్కును వినియోగించుకోలేదట. అలాగే 2004లో ఓటు హక్కు వినియోగించుకునేందుకు డ్రైవర్ పర్మిషన్ కోరినప్పటికీ అందుకు ఏ ఆర్ కృష్ణమూర్తి నిరాకరించడంతో విని



యోగించుకోలేకపోయాడట. 2018లో మిజోరంలో జరిగిన శాసనసభ ఎన్నికలలో తీవాల్ నియోజకవర్గం నుండి బరిలో నిలిచిన మిజోరం నేషనల్ ఫ్రంట్ అభ్యర్థి లాల్ చంద్‌రాల్టే సిట్టింగ్ కాంగ్రెస్ అభ్యర్థి ఆర్ఎల్ పియాన్మావియాపై కేవలం మూడు ఓట్ల తేడాతో గెలుపొందారు. రాల్టేకు 5,027 ఓట్లు పోలవగా పియాన్మావియాకు 5,204 ఓట్లు వచ్చాయి. అయినా ఆయన రీ కౌంటింగ్ కోరినప్పటికీ లెక్క సరిగ్గా ఉందనితేలడంతో నిరుత్సాహపడక తప్పలేదు. లోక్‌సభ ఎన్నికల సందర్భంగా 1989లో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లోని అనకాపల్లి నియోజకవర్గం నుండి కె. రామకృష్ణ, 1998లో బీహార్‌లోని రాజ్‌మహల్ నియోజకవర్గం నుండి సోమ్ మరాండీ కేవలం తొమ్మిది ఓట్ల ఆధిక్యతతో, 2014లో లడఖ్ నియోజకవర్గం నుండి భారతీయ జనతా పార్టీ అభ్యర్థి థూప్ స్తాన్ ఛేవాంగ్ 36 ఓట్ల ఆధిక్యతతో తమ ప్రత్యర్థులపై విజయం సాధించారు.ఉద్యోగ, వ్యాపార తదితర కార్యకలాపాల నిమిత్తం వివిధ దేశాల్లో నివసిస్తున్న ప్రవాస భారతీయులు 'స్వర్గదపీ గరీయసీ' పదం స్ఫూర్తితో అందుబాటులో ఉన్న ప్రతిఅవకాశాన్ని వినియోగించుకుంటూ మాతృ దేశాభివృద్ధిలో కీలకపాత్ర పోషిస్తూ తమ మమకారాన్ని చాటుకుంటున్నారు.విదేశాలలో తాము ఆర్జిస్తున్న సంపదను మాతృదేశంలో పెట్టుబడుల రూపంలోనే కాకుండా పలు సామాజికాభివృద్ధి కార్యక్రమాలకు స్వచ్ఛందంగా విరాళాల రూపంలో అందిస్తున్నారు. అంతేకాదు స్వదేశంలో ఓటు హక్కుగల ప్రవాస భారతీయులు ప్రజాస్వామ్యంపై ఎంతో గౌరవంతో ఎన్నికల సమయంలో ఎన్నో వ్యయ ప్రయాసలకోర్చి సకుటుంబంగా భారతదేశానికి విచ్చేసి తమ ఓటు హక్కును వినియోగించుకోవడంతోపాటు ఇతరులకు ప్రేరణగా నిలుస్తున్నారు. ప్రత్యేకించి 2024 ఎన్నికల కోసం దాదాపు 1,18,000పై చిలుకు ప్రవాస భారతీయులు ఇప్పటికే ఓటు హక్కును వినియోగించుకునేందుకు తమ పేర్లు నమోదు చేసుకోగా అందులో 22వేలమంది మలయాళీలు ఏప్రిల్26న జరిగిన రెండవదశలో తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. వీరిలో కొందరు 12 ఛార్టర్డ్ విమానాలలో భారత్ చేరుకోవడం వారి ప్రజాస్వామ్యస్ఫూర్తికి నిదర్శనం. మే 13, 2024 మూడవ దశలో భాగంగా తెలంగాణలో 17 లోక్‌సభ నియోజకవర్గాలకు ఉదయం ఏడు గంటల నుండి సాయంత్రం ఆరు గంటల వరకు పోలింగ్ జరుగనున్న నేపథ్యంలో ఓటు హక్కు కలిగిన ప్రతి పౌరుడుపై పేర్కొన్న ఉదంతాలను దృష్టిలో పెట్టుకుని, ప్రతి ఒక్కఓటు విలువ తెలుసుకుని,అలసత్వం వీడి, తమ లోక్‌సభ నియోజకవర్గ అభివృద్ధికోసం విధిగా ఓటువేయాలి. ●

**ఎడిట్ పేజీకి..**

ఆర్థిక, సాంఘిక, రాజకీయ పరిణామాలకు సంబంధించిన విశ్లేషణాత్మక వ్యాసాలు పంపగోరేవారు ఈ కింది ఈ మెయిల్ చిరునామాకు పంపగలరు e-mail: editpage@vaartha.com

# నేను ముస్లింలకు వ్యతిరేకం కాదు: మీడియాతో ప్రధాని మోడీ

**న్యూఢిల్లీ, మే 7:** ట్రిపుల్ తలాక్ రద్దు చేసినప్పుడు వారి ఆందోళనలను తాను అర్థం చేసుకున్నానని ముస్లిం సోదరీ మణులు భావించారని ప్రధాని మోడీవెల్లడించారు.సార్వత్రిక ఎన్నికల సమరంలో వాడీవేడిగా జరుగుతోన్న తరుణంలో ఓ జాతీయ మీడియాతో మాట్లాడిన ఆయన ఈ విధంగా స్పందించారు.'అది మా విధానం కాదు.నెహ్రూ కాలం నుంచే వారు ఈ కథనాలు ప్రచారం చేస్తున్నారు. ముస్లిం వ్యతిరేకులు అంటూ మాపై ఆరోపణలు చేస్తున్నారు. దాని నుంచి లబ్ది పొందాలని చూస్తున్నారు.మమ్మల్ని వ్యతిరేకులుగా చూపించి.. తాము వారికి స్నేహితులమంటూ కపట ప్రేమను ప్రదర్శిస్తారు. కానీ ముస్లిం సమాజం చైతన్య వంతగా మారింది. ట్రిపుల్ తలాక్ రద్దుచేసినప్పుడు వారి ఆందోళనపై నేను నిజాయితీగా ఉన్నానని ముస్లిం సోదరీ మణులు భావించారు. ఆయుష్మాన్ కార్డులు ఇచ్చినప్పుడు, కోవిడ్ వ్యాక్సిన్లు అందుబాటులోకి తెచ్చినప్పుడు వారు అలాగే భావించారు. నేను ఎవరిపైనా వివక్ష చూపడంలేదని వారు అర్థం చేసుకున్నారు. విపక్షాలు అబద్ధాలు బయటపడ్డాయి. అదే వారిబాధ. అందుకే తప్పుదోవ పట్టించేందుకు రకరకాల అబద్ధాలు చెప్తూనే ఉంటారు' అని మోడీ విరుచుకుపడ్డారు. కొద్దిరోజుల క్రితం ప్రధాని మోడీ ఎన్నికల ప్రచారంలో మాట్లాడుతూ. కేంద్రంలో కాంగ్రెస్ అధికారంలోకి వస్తే ప్రజల సంపద అంతా మైనార్టీలైన ముస్లింలకు పంచుతుందని తీవ్రస్థాయిలో వ్యాఖ్యానించారు. 'ప్రజల వద్ద ఉన్న బంగారంతో సహా సంపద మొత్తం సర్వే చేసి అందరికీ సమానంగా 'పునఃపంపిణీ' చేస్తామని కాంగ్రెస్ తన మేనిఫెస్టోలో చెప్పింది. ఆ మేరకు దేశ సంపదనంతా చొరబాటుదారులకు, ఎక్కువ మంది పిల్లలు ఉన్నవారికి పంచుతారు' అని విమర్శలు చేశారు. ఈ వ్యాఖ్యలు రాజకీయంగా తీవ్ర చర్చనీయాంశంగా మారాయి. ఎన్నికల్లో లబ్ది కోసం ఒక వర్గానికి వ్యతిరేకంగా ఆయన ఇలాంటి వ్యాఖ్యలు చేశారని విపక్షాలు తీవ్రంగా మండి పడ్డాయి. ఈ హక్కును వినియోగించుకోవాలని ముస్లిం వర్గానికి పిలుపు నిచ్చారు.



# ప్రజ్వల్ రేవణ్ణ లైంగిక వేధింపుల విడియోలు

### 25 వేల పెన్‌డ్రైవ్‌లలో రాష్ట్రం మొత్తం పంపిణీ కఠిన చర్యలేవని ప్రశ్నించిన కుమారస్వామి

**బెంగళూరు, మే 7:** హసన్‌ఎంపి ప్రజ్వల్‌రేవణ్ణ అనేకమంది మహిళలపై లైంగిక హింసకు పాల్పడ్డారన్న అభియోగాలపై కేసునడుస్తున్న వేళ కర్ణాటకలో మరో సంచలనం వెలుగులోకి వచ్చింది. ప్రజ్వల్‌రేవణ్ణ పాల్గొన్నారని చెపుతున్న మహిళలపట్లవేధింపుల వీడియోలను 25వేల పెన్‌డ్రైవ్‌ల్లోకి మార్చి హసన్‌నియోజకవర్గంలోను, రాష్ట్రంలోను పంపిణీచేసారని మాజీ సీఎం జెడిఎస్ అధినేత కుమారస్వామి ఆరోపించారు. ఈ కుట్ర వెనుక ప్రధాన హస్తం ముఖ్యమంత్రి సిద్ధరామయ్య, ఉపముఖ్యమంత్రి డికె శివ కుమార్‌లే ఉన్నారని ఆయన ఆరోపించారు.



ఓపక్క ప్రత్యేక దర్యాప్తు కమిటీ విచారణచేస్తున్న తరుణంలో ఎన్నికల సమయంలో జెడిఎస్ పార్టీని, హసన్ నియోజకవర్గంలో తమ అభ్యర్థిని ఓడించాలన్న లక్ష్యంతో కాంగ్రెస్ పార్టీ నాయకులు ఈకుట్రలకు పాల్పడుతున్నారని,ఇక సిట్‌ను ఏర్పాటుచేసి దర్యాప్తు చేయడందేనికని ఆయన ప్రశ్నించారు. అది స్పెషల్ ఇన్వెస్టిగేషన్ టీమ్ కాదని, సిద్దరామయ్య ఇన్వెస్టిగేషన్ టీమ్ అని జెడిఎస్ నేత ఆరోపించారు. తమ ఇంట్లో ఉన్న వంటమనిషిని లైంగిక వేధింపులకు గురిచేసారన్న ఆరోపణలపై ఎమ్మెల్యే హెచ్‌డి రేవణ్ణ, హసన్ ఎంపి ప్రజ్వల్ రేవణ్ణలపై కేసులు నమోదయ్యాయి. ఎమ్మెల్యే రేవన్న ఒకమహిళను కిడ్నాప్‌చేసారన్న ఫిర్యాదుపై అరెస్టుచేసారు. అంతేకాకుండా ఇదే కేసులో ప్రజ్వల "అత్యాచారానికి దిగారన్న కేసు కూడా నమోదయింది. 25వేల పెన్‌డ్రైవ్‌ల చెలామణిపై కుమారస్వామి మాట్లాడుతూ పోలీస్ అధికారులే పెన్‌డ్రైవ్‌లు పంపిణీచేసారని కాంగ్రెస్ ప్రతినిదులు వారిని బెదిరిస్తున్నారని ఆరోపించారు. బెంగళూరు రూరల్ నియోజకవర్గంలో పెన్‌డ్రైవ్‌ను సర్క్యులేట్‌చేసారని కాంగ్రెస్ అభ్యర్థి డికెసురేష్ పంపిణీచేసినట్లు తెలిందన్నారు. ఈ అభ్యర్థి డిప్యూటి సిఎం శివకుమార్ సోదరుడని గురుచేసారు. తమ పోలింగ్‌ఏజెంట్ పూర్ణచంద్ర జిల్లా డిసికి రిటర్నింగ్ అధికారికి ఫిర్యాదుచేసారని జెడిఎస్‌నేత చెప్పారు. పూర్ణచంద్రకుఒకసందేశం వచ్చిందని ప్రజ్వల్ రేవణ్ణ వ్యవహారం మొత్తం వాట్సాప్‌ఛానల్‌లో వస్తోందిచూడమని చెప్పారన్నారు. నవీన్‌గౌడ అనే వ్యక్తి ఈ సందేశాలు పంపిస్తున్నట్లు తెలిందన్నారు. పూర్ణచంద్ర తన ఫిర్యాదులో నవీన్‌గౌడ, కార్తిక్ గౌడ, చేతన్ పుట్టరాజు అలియాస్ పుట్టిఅనే ఐదుగురి పేర్లను ఇచ్చారన్నారు. అయితే వీరిపై ఇప్పటివరకూ ఎలాంటి చర్యలుతీసుకోలేదని, మహిళల ఆత్మ గౌరవాన్ని కించపరుస్తూ వారిని అనవసరంగా బయటకీడ్చిన వీరిపై ముందు కేసులు నమోదుచేసి అరెస్టులు చేయాలన్నారు. మొత్తం 25వేలకుపైగా పెన్‌డ్రైవ్‌లు రాష్ట్రం మొత్తం చెలామణి అయ్యాయని తన వాదనకు బలంచేకూరుస్తూ స్థానిక మీడియా కథనాలను కూడా ఆయన ప్రస్తావించారు. రాష్ట్రంలో ప్రస్తుతం శివకుమార్ ఇన్వెస్టిగేషన్‌టీమ్, సిద్ధరామయ్య ఇన్వెస్టిగేషన్‌టీమ్‌లే నడుస్తున్నాయని ఆయన ఎద్దేవా చేసారు.

# నిలిచిన సునీతా విలియమ్స్ రోదసి యాత్ర!

**వాషింగ్టన్,మే7:** సునీతా విలియమ్స్ చేపట్టాల్సిన మూడో రోదసి యాత్ర వాయిదా పడింది. రాకెట్‌లో తలెత్తిన సాంకేతిక లోపం వల్ల మిషన్‌ను నిలిపివేస్తున్నట్లు నాసా ప్రకటించింది. భారత కాలామానం ప్రకారం మంగళవారం ఉదయం 8.4గంటలకు రాకెట్ నింగిలోకి దూసుకెళ్లాల్సి ఉంది.కానీ చివర్లో గుర్తించిన లోపం కారణంగా ప్రస్తుతానకి ఈ మిషన్‌ను వాయిదా వేస్తున్నట్లు అమెరికా అంతరిక్ష పరిశోధన సంస్థ నాసా ప్రకటించింది. తిరిగి ఎప్పుడు చేపడతారనేది మాత్రం వెల్లడించలేదు. ఫ్లోరిడాలోని కేప్ కెనావెరాల్‌లో ఉన్న కెన్నెడీస్పేస్ సెంటర్ నుంచి బోయింగ్‌కు చెందిన అట్లాస్ వి రాకెట్ నింగిలోకి దూసుకెళ్లడానికి సిద్ధమైంది. సరిగ్గా 90 నిమిషాల ముందు మిషన్‌ను ఆపేస్తున్నట్లు నాసా ప్రకటించింది. రాకెట్‌లోని ఆక్సిజన్ రిలీఫ్ వాల్వ్ పనితీరు అసాధారణంగా ఉన్నట్లు తెలిపింది.అప్పటికే వ్యోమనౌకలోకి ప్రవేశించిన సునీత విలియమ్స్‌తోపాటు మరో వ్యోమగామి బుచ్ విల్‌మోర్ సురక్షితంగా బయటకు తీసుకొచ్చారు.తాజా మిషన్‌లో భూకక్ష్యలోని అంతర్జాతీయ అంతరిక్ష కేంద్రం వారం పాటు బసచేయాలనేది ప్రణాళిక. స్టార్‌లైనర్ అభివృద్ధిలో అనేక ఇబ్బందులు తలెత్తాయి. 2019 ప్రయోగాత్మకంగా చేపట్టిన స్టార్‌లైనర్ తొలి మానవరహిత యాత్ర ఐఎస్ఎస్‌ను చేరుకోలేకపోయింది. మరో యాత్రలో పారాచూట్ సమస్యలు తలెత్తాయి. దీని వల్ల ఈ ప్రాజెక్టులో చాలా సంవత్సరాలు జాప్యం జరిగింది. స్టార్‌లైనర్‌తో మానవసహిత యాత్ర నిర్వహించడం ఇదే మొదటిసారి. తాజాది విజయవంతమైతే ఐఎస్ఎస్‌కు వ్యోమగాములను చేరవేసే రెండో వ్యోమనౌక అమెరికాకు అందుబాటులోకి వస్తుంది. ప్రస్తుతం స్పేస్ ఎక్స్ వ్యోమనౌక ఈ సేవలు అందిస్తున్న విషయం తెలిసిందే.మిషన్ పైలట్‌గా వ్యవహరించాల్సి సునీతకు ఇది మూడో అంతరిక్షయాత్ర గతలో ఆమె 2006,2012లో రోదసిలోకి వెళ్లారు. మొత్తం 50 గంటల 40నిమిషాల పాటు స్పేస్‌వాక్ నిర్వహించారు. 322 రోజుల పాటు అంతరిక్షంలో గడిపారు. మునుపటి యాత్రలో భగవద్గీతను తీసుకెళ్లాల్సిన ఆమె ఈసారి తన ఆరాధ్యదైవం గణపతి విగ్రహాన్ని వెంట పట్టుకెళ్లనున్నట్లు వెల్లడించారు స్టార్‌లైనర్‌కు ఇది మొదటి మానవ సహిత యాత్ర కావడం వల్ల ఒకింత ఆత్రతగా ఉందని అంతకు ముందు వెల్లడించారు. అయినప్పటికీ గాబారా పడిపోయి పరిస్థితి ఏమీ లేదని చెప్పారు.



## రష్యా దేశాధ్యక్షుడిగా పుతిన్ ఐదో సారి ప్రమాణం



**మాస్కో, మే 7:** రష్యా దేశాధ్యక్షుడిగా మంగళవారం వ్లాదిమిర్ పుతిన్ ప్రమాణ స్వీకారం చేశారు. అయిదోసారి ఆయన ఆ బాధ్యతలను చేపట్టారు. మాస్కోలోని గ్రాండ్ క్రెమ్లిన్ ప్యాలెస్‌లో ప్రమాణస్వీకారోత్సవం వైభవంగా జరిగింది. తన వర్క్ ఆఫీసు నుంచి ప్రత్యేక కారు రైడ్‌లో 71 యేళ్ల పుతిన్ క్రెమ్లిన్ ప్యాలెస్‌కు వెళ్లారు. రాజ్యాంగానికి చెందిన ఒక ప్రత్యేక కాపీపై ఓ చేయి వేసి దేశానికి సేవ చేయనున్నట్లు ప్రమాణస్వీకారం చేసారు. 2020లో జరిగిన సవరణలతో కూడిన రాజ్యాంగ పుస్తకాన్ని ప్రమాణ స్వీకారం వేళ వినియోగించారు. జాతీయ పార్లమెంటుకు చెందిన చట్టసభ ప్రతినిధులు, న్యాయమూర్తులు ప్రమాణస్వీకారంలో పాల్గొన్నారు. చీఫ్‌జస్టిస్ వలెరి జోర్కిన్.. పుతిన్ అయిదోసారి అధ్యక్ష అభ్యర్థిత్వాన్ని ధ్రువీకరించారు. దీంతో మరో ఆరేళ్లపాటు రష్యా అధ్యక్షుడిగా పుతిన్ కొనసాగనున్నారు. 2000, 2004, 2012, 2018 సంవత్సరాల్లో పుతిన్ ప్రమాణం చేశారు.ఈ యేడాది జరిగిన ఎన్నికల్లో పుతిన్ 87.28 శాతం ఓట్లతో గెలుపొందారు.

## గౌతమ్‌బుద్ధ వర్సిటీ వాటర్‌ట్యాంక్‌లో మహిళ మృతదేహం

**గ్రేటర్‌నోయిడా, మే 7:** నగరంలో ఉన్న గౌతమ్ భుద్ధ యూనివర్సిటీ సిబ్బంది క్వార్టర్లనుంచి ఒకమహిళ మృతదేహాన్ని పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. ఆమె మృతి సంఘటనలో ఆమె భర్త, అత్తల ప్రమేయం ఉందని పోలీసులు ప్రాథమికంగా నిర్ధారించారు. కౌశల్ అనే మహిళ తన భర్త కపిల్‌తో కలిసి నివసిస్తోంది. అలాగే వీరితోపాటే ఆమె అత్తకూడా సమీపంలోనే ఉంటున్నది. దంపతులమధ్య తరచూ తగాదాలు జరుగుతుండేవి. ఈఘర్షణల నేపథ్యంలోనే భర్త, అత్త కలిసి భార్యనుహత్యచేసి అక్కడినుంచి పరారయ్యారని తెలుస్తోంది. యూనివర్సిటీ



క్వార్టర్‌లోని తన ఇంటిపైకప్పుపై ఉన్న వాటర్ ట్యాంక్‌లోనే 32 ఏళ్ల మహిళ మృతదేహం లభించిందని తమకు సమాచారం అందిందని ఆమెభర్త 33 ఏళ్ల వ్యక్తి పరారీలో ఉన్నట్లు గుర్తించామని, కేసునమోదుచేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు. మహిళ భర్త జెఐఎంఎస్ ఆసుపత్రిలో పనిచేస్తున్నాడు. తరచూ వారిద్దరి మధ్య ఘర్షణలు జరుగుతుండేవి. ముందురోజు కూడా వీరిద్దరిమధ్య ఘర్షణ జరిగిందని, రాను రాను ఈ వాగ్వాదం పెరిగి ఉంటుందని భర్త తన భార్యనుహత్యచేసి ఆమె మృతదేహాన్ని వాటర్‌ట్యాంక్‌లో పడేసినట్లు పోలీసులు అనుమాని స్తున్నారు. మృతదేహాన్ని పోలీసులు స్వాధీనంచేసుకుని పోస్టుమార్టంకకు పంపించామని భర్త, అత్తకోసం గాలిస్తున్నట్లు తెలిపారు. పిఆర్‌వి కంట్రోల్‌రూమ్‌కు వచ్చిన సమాచారంతో ఘటనా స్థలానికి చేరుకున్నట్లు తెలిపారు.

## కేరళలో మరో కొత్త వైరస్: మూడు జిల్లాల్లో వెస్ట్‌నైల్ ఫీవర్ కేసులు నమోదు



**కోజికోడ్, మే 7:** కేరళ రాష్ట్రంలో ఇపుడు కొత్త విషజ్వరాలు నమోదవుతున్నాయి. వెస్ట్‌నైల్‌ఫీవర్ కేసులు ఎక్కువగా వస్తున్నట్లు వైద్య ఆరోగ్యశాఖ అధికారులు హెచ్చరించారు. మాలాప్పురం, కోజికోడ్, త్రిశూర్‌జిల్లాల్లో కేసులునమోదయ్యాయని, అంతేకాకుండా ఇద్దరు మరణించినట్లు కూడా వెల్లడించారు. ఈ వైరస్ కేవలం దోమకాటువల్లనే వ్యాప్తిచెందుతుందని ప్రజలు అప్రమత్తంగా ఉండాలని కోరారు. ఆరోగ్య మంత్రి వీణాజార్జి మాట్లాడుతూ దోమలనిర్మూలన ఎక్కువ జరగాలని సూచించారు. మురుగనీటిని ఎక్కువ నిల్వ ఉండకుండాచర్యలు తీసుకోవాలని సూచించారు. వచ్చే రుతుపవనాల సీజన్‌కావడంతో ఈవైరస్ మరింత వ్యాప్తిచెందే ప్రమాదం ఉందని వెస్ట్‌నైల్ జ్వరాలు మరింత ఉధృతం కాకుండా చర్యలు తీసుకోవాలన్నారు. వెస్ట్‌నైల్ జ్వరం అనేది కేవలం క్యూలెక్స్ అనే దోమకాటుతో సంభవిస్తుందని తేల్చారు. జపనీస్ ఎన్‌సైఫలిటిస్ లేదా జపాన్‌ఫీవర్ చిన్నపిల్లలకు సోకుతుందని, అయితే ఈ వెస్ట్‌నైల్ ఫీవర్ యువజనాభాకు ఎక్కువ సోకుతుందని స్పష్టం చేసారు. 1937లో ఈ వ్యాధిని మొట్టమొదటి సారి గుర్తించారు. ఆతర్వాత 2011లో కేరళలో గుర్తించారు. మొదటికేసు అలప్పూజలో గుర్తించారని వైద్య అధికారులు వెల్లడించారు. ఈ వ్యాధి సోకిన వెంటనే తలనొప్పి, జ్వరం, కండరాల నొప్పులు, మందకొడితనం, జ్ఞాపకశక్తి క్షీణిస్తుండటం వంటివి లక్షణాలుగా ఉంటాయి. వెస్ట్‌నైల్ ఫీవర్‌సోకిన వెంటనేకొంతమందిలో శరీరతత్వాన్ని బట్టి బయటికి కనిపించదు. అయితే తీవ్రతపెరిగే కొద్దీ లక్షణాలు బయటపడతాయని వైద్య అధికారులు చెపుతున్నారు. వెంటనే సమీపంలోని వైద్యులను సప్రందించి చికిత్సలు తీసుకోవాలనికేరళ ఆరోగ్యశాఖ సూచనలు జారీచేసింది. దోమల నివారణకోసం ఇళ్లలో దోమతెరలు, మస్కిటో కాయిల్స్, రెపెల్లెంట్ వంటివి వాడుకోవాలని వైద్యశాఖ ప్రజలకు సూచనలు జారీచేసింది.

# పతంజలిపై కేసువేసి మీరు చేస్తున్నదేమిటి?

## ఐఎంఎ అధ్యక్షుడి ఇంటర్వ్యూపై సుప్రీం చురకలు

**న్యూఢిల్లీ, మే 7:** ప్రజలను తప్పుదోవ పట్టించే విధంగా వ్యాపార ప్రకటనలుజారీచేస్తూ అల్లోపతి వైద్యం,చికిత్స మందులను కించపరిచే ప్రకటనలు జారీచేసిన పతంజలి ఆయుర్వేద సంస్థ కేసులో పిటిషనర్లు భారతీయ వైద్యమండలి (ఐఎంఎ)కు సుప్రీం బెంచ్ చురకలు వేసింది. తప్పుదోవ పట్టించేవిధంగాప్రకటనలు ఇచ్చారని కేసులు దాఖలుచేస్తున్న మీరుచేస్తున్న పనేమిటి? కేసు కోర్టులో నడుస్తుండగా మీరు ఇంటర్వ్యూలు ఇవ్వడం ఏమిటి? ఇలా ఎందుకు జరిగింది అంటూ పిటిషనర్ తరపు న్యాయవాదిని సుప్రీం తీవ్రంగా మందలించింది. జస్టిస్ హిమాకోహ్లీ, జస్టిస్ ఎ అమానుల్లాలతో ఉన్న బెంచ్‌పై ఈ ఇంటర్వ్యూ ఇచ్చి గౌరవ న్యాయస్థానాన్ని సైతం ధిక్కరించారని, ఐఎంఎ అధ్యక్షునిపై వెంటనే చర్యలు తీసుకోవాలంటూ పతంజలి బాలకృష్ణ దాఖలుచేసిన పిటిషన్‌పై సుప్రీం బెంచ్ విచారణకు స్వీకరించి ఐఎంఎ తీరును ప్రశ్నించింది. ఐఎంఎ తరపున సీనియర్‌న్యాయవాది పిఎస్ పట్వాలియా తన వాదనలు వినిపిస్తూ ఐఎంఎ అధ్యక్షుడు అశోకన్ సుప్రీం విచారణను ప్రశంసిస్తూనే ఉన్నారని, అయితే ఒక ప్రముఖ ప్రశ్న వేయడంతో వాటికి జవాబుగా మాత్రమే స్పందించారనిఅన్నారు. విచారణలో ఉండగా మీ క్లయింటు మీడియా ఇంటర్వ్యూలకు వెళుతున్నారు ఇది కోర్టు ధిక్కరణ కిందకు రాదా అని ప్రశ్నించారు. ఐఎంఎ అధ్యక్షుడి వివరణకోసం వచ్చే విచారణవరకూ గడువు ఇవ్వాలనిసీనియర్ న్యాయవాదికోరారు. అంతేకాకుండా కోర్టు విచారణలో ఉన్నంతవరకూ నోరుమూసుకుని ఉండాలని చెపుతామని, అంతేకాకుండా తమ క్లయింట్ సారి చెపుతారని కూడా అన్నారు. ఒకకేసు విచారణలో ఉన్నపుడు ప్రతివాదికి వర్తించేఅన్ని అంశాలు పిటిషనర్‌కు కూడా వర్తిస్తాయన్నది గుర్తుంచుకోవాలని సుప్రీం మందలించింది. పతంజలి ఎండి బాలకృష్ణ ఐఎంఎ అధ్యక్షుడు ఇచ్చిన ఇంటర్వ్యూను ప్రస్తావిస్తూ పిటిషన్ దాఖలుచేసారు. కోర్టు విచారణాంశాల్లోనేరుగా జోక్యంచేసుకున్నట్లుగా ఆయన ఇంటర్వ్యూలున్నాయని, కోర్టు హుందాతనాన్ని గౌరవానికి భంగం కలిగించేదిగా ఉందని, ప్రజల్లో న్యాయస్థానాల పట్లచుల కనభావం



ఏర్పరిచేవిధంగా ఉందని ఫిర్యాదు చేసారు. అంతేకాకుండా ఐఎంఎ అధ్యక్షుడిపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేసారు. హరిద్వార్ కేంద్రంగా పనిచేస్తున్న పతంజలి ఆయుర్వేద జారీచేసినవ్యాపారప్రకటనల్లో అల్లోపతి వైద్యంకంటే ఆయుర్వేదం తమ ఉత్పత్తులు వాడితే చురుగ్గా నయం అవుతుందని చెపుతూ ప్రకటనలుజారీచేసిఅల్లోపతి వైద్యం, మందుల వల్ల ఉపయోగం లేదన్న రీతిలో ప్రకట నలు ఇచ్చి ప్రజల్లో అల్లోపతి వైద్యం పట్ల అపో హలు కలిగించే విధంగా వ్యవహరించారని చెపుతూ పిటిషన్ దాఖలు చేసారు.

## ఆభరణాలతో ఉన్న కంటైనర్ బోల్తా

### డ్రైవర్, సెక్యూరిటీ గార్డుకు గాయాలు

**ఈరోడ్(తమిళనాడు), మే 7:** వందలకోట్ల రూపాయల విలువచేసే బంగారు ఆభరణాలను తరలిస్తున్న కంటైనర్ బోల్తాపడిన సంఘటన తమిళనాడులో చోటుచేసుకుంది. తమిళనాడులోని ఈరోడ్ సమీపంలో చిటోడేలో 810 కిలోల పసిడితో వెళుతున్న ఒకప్రైవేటు కంటైయినర్ సోమవారం రాత్రి బోల్తా పడినట్లు పోలీసులు వెల్లడించారు. అందులో ఉన్న బంగారు ఆభరణాల విలువ 666 కోట్లు ఉంటుందని అంచనావేస్తున్నారు. ఈ ఘటనపై పోలీసులు తెలిపిన వివరాలప్రకారం ఓప్రైవేటు లాజిస్టిక్స్ సంస్థకు చెందిన కంటెయినర్ బంగారు ఆభరణాలను లోడ్‌చేసుకునికోయం బత్తూరు నుంచి సేలంకు బయలుదేరింది. సమతువపురం సమీపంలోకిరాగానేడ్రైవర్ వాహనంపై నియంత్రణ కోల్పోవడంతో వాహనం అదుపు తప్పి బోల్తాపడింది. ఈఘటనలోడ్రైవర్ శశికుమార్‌తో పాటు సెక్యూరిటీగార్డు బాల్‌రాజ్ కిందపడిపోవడంతో గాయపడ్డారు. అయితే కంటెయిర్‌లోపల ఉన్న ఆభరణాలు సురక్షితంగానే ఉన్నట్లు పోలీసులు తెలిపారు. ఈఘటనపై దర్యాప్తు చేస్తున్నట్లు చిటోడే పోలీసులు తెలిపారు.

# 'పోల్' పదనిసలు



మంగళవారం మూడోవిడత పోలింగ్ సందర్భంగా ఓటు హక్కును వినియోగించుకునేందుకు బారులు తీరిన ఓటర్లు

## పోలింగ్ కేంద్రంలో ఐదుగురే ఓటర్లు

### 9గంటలకే 100శాతం పోలింగ్!

**ఛత్తీస్‌గఢ్,మే 7:** దేశంలో లోక్‌సభ ఎన్నికల మూడో దశ పోలింగ్ జరుగుతోంది. ఒక పోలింగ్ బూతులో 9గం. వందశాతం ఓటింగ్ నమోదైంది. ఇది వినేందుకు ఆశ్యర్యంగా అనిపిస్తోంది. ఈ పోలింగ్ కేంద్రం ఛత్తీస్‌గఢ్‌లో ఉంది.వివరాల్లోకి వెళితే ఛత్తీస్‌గఢ్‌లోని షెర్దాండ్ పోలింగ్ స్టేషన్ నంబర్ 143లో మొత్తం ఐదుగురు ఓటర్లు తమ ఓటు వేశారు. దీంతో ఇక్కడ 100శాతం పోలింగ్ పూర్తయింది. ఎంపీని ఎన్నుకునేంకదు వీరంతా తమ ఓటు హక్కును వినియోగించుకుంటున్నారు. షెర్దాండ్ పోలింగ్ కేంద్రం కొరియా జిల్లాలోని సోనాహట్ జన్‌పాడ్ పంచాయతీ పరిధిలోని మారుమూల అటవీప్రాంతంలో ఉంది. ఐదుగురు ఓటర్ల కోసం ఇక్కడ పోలింగ్ బూత్ ఏర్పాటు చేశారు. ఇక్కడ ఓటింగ్ సమయం ఉదయం 7గం.నుంచి సాయంత్రం 6గంటల వరకు ఉండగా ఉయ 9గం.లకే 100శాతం ఓటింగ్ నమోదైంది. జిల్లా ఎన్నికల అధికారి వినయ్‌కుమార్ లాంగే, సీఈవో డాక్టర్ ఆశుతోస్ చతుర్వేది. అదనపు



కలెక్టర్ అరుణ్ మార్కం. ఎస్పీఏం రాకేష్ సాహు తదితరజిల్లా అధికారుల పర్యవేక్షణలో ఈ ఓటింగ్ ప్రక్రియ జరిగింది. ఈ ఓటర్లకు కలెక్టర్,జిల్లా ఎన్నికల అధికారి వినయ్ కుమార్ లాంగే కృతజ్ఞతలు తెలిపారు. నాంచల్ ప్రాంతంలో షెర్దాండ్‌లో మొత్తం ఐదుగురు ఓటర్లు ఉన్నారు. ఈ ఐదుగురిలో ఓటర్లలో ఇద్దరు మహిళలు, ముగ్గురు పురుషులు, ఈప్రాంతంలో కనీస సౌకర్యాలు లేవు. ఇక్కడికి చేరుకోవడానికి పక్కా రోడ్లు లేవు. గ్రామ పంచాయాతీ చందా నుంచి పోలింగ్ పార్టీలు ట్రాక్టర్లలో పోలింగ్ కేంద్రానికి చేరుకుని,ఓటింగ్ ప్రక్రియను నిర్వహించారు.

## ఓటర్లపై తేనెటీగల దాడి.. ఎనిమిది మందికి గాయాలు!

**ఛత్తీస్‌గఢ్, మే 7:** ఈ రోజు లోక్‌సభ ఎన్నికల్లోని మూడో దశ పోలింగ్ జరుగుతోంది. ఈ నేపథ్యంలో కొన్ని చొట్ల అనూహ్య ఘటనలు చోటు చేసుకుంటున్నాయి. ఛత్తీస్‌గఢ్‌లోని జషూర్‌లోని ఆరా పోలింగ్ కేంద్రం వద్ద క్యూలో నిలుచున్న ఓటర్లపై తేనెటీగలు ఒక్కసారిగా దాడి చేశాయి.ఈ ఘటనలో గాయపడిన ఎనిమిది మంది ప్రస్తుతం ఆసుపత్రిలో చికిత్సపొందుతున్నారు. వీరిని ఆసుపత్రిలో జష్పూర్ ఎమ్మెల్యే పరామర్శించారు. మంగళవారం ఉదయం 7గం.కు జష్పూర్ జిల్లాలలోని అన్ని పోలింగ్ కేంద్రాల్లో ఓటింగ్ ప్రారంభమైంది. తొలుత 85ఏళ్ల విద్యావతి తన ఓటు హక్కును వినియోగించుకున్నారు. జిల్లాలోని అన్ని పోలింగ్ కేంద్రాలోలన తగిన భద్రతా ఏర్పాట్లు చేశారు. పెట్రోలింగ్ బృందాన్ని నియమించారు. ఎండవేడిని దృష్టిలో ఉంచుకుని ఓటర్లకు నీడ కల్పించే ఏర్పాట్లు చేశారు. జషూనపర్ జిల్లా పరిధిలో 878 పోలింగ్ స్టేషన్లలో ఏర్పాటు చేశారు. ఒక్కోపోలింగ్ బూతులో నలుగురు ఉద్యోగల బృందం విధులు నిర్వహిస్తోంది.

## కాషాయ గూటికి చేరిన రాధిక!



**న్యూఢిల్లీ, మే 7:** ప్రముఖ నటుడు శేఖర్ సుమన్, కాంగ్రెస్‌పార్టీ మాజీ ప్రతినిధి రాధిక ఖేర బీజేపీలో బీజేపీలో చేరారు.మంగళవారం న్యూఢిల్లీలోని బీజేపీ కేంద్ర కార్యాలయంలో వారిద్దరికి ఆ పార్టీ నేత వినోధ్ తాద్వే కండువా కప్పిపార్టీలోకి ఆహ్వానించారు. అనంతరం రాధిక ఖేడా మాట్లాడుతూ అయోధ్యలోని రామ మందిరాన్ని దర్శించిన అనంతరం కాంగ్రెస్ పార్టీలోని అగ్రనేతలు తనను లక్ష్యంగా చేసుకున్నారని ఆరోపించారు. అలాగే కాంగ్రెస్ పార్టీ అగ్రనేత రాహుల్ గాంధీ జోడో న్యాయయాత్ర చేస్తున్న సమయంలో పార్టీలోకి కీలక నేత సుశీల్ ఆనంద్ సుక్ తనతో వ్యవహరించిన తీరును వివరించారు. ఈ అంశాన్ని పార్టీలోని సీనియర్ నేతలు సచిన్ పైలెట్, జైరాం రమేష్‌కు దృష్టికి తీసుకు వెళ్లి ఫిర్యాదు చేశానని తెలిపారు.కానీ సుశీల్ ఆనంద్‌పై వాళ్లు ఎటువంటి చర్యలు చేపట్టలేదని ఆమె ఈ సందర్భంగా ఆవేదన వ్యక్తం చేశారు. మరోవైపు సచిన్ పైలెట్‌కు ఫోన్‌చేస్తే.. తనతో మాట్లాడేందుకు ఆయన ఇష్టపడలేదన్నారు. అయోధ్యలోని రామమందిరాన్ని ఇటీవల రాధిక సందర్శించారు. అందుకు సంబంధించిన పొటోలు, వీడియోలు..సోషల్ మీడియాలో ఆమె పోస్ట్ చేశారు. దీంతో కాంగ్రెస్ పార్టీ తనను లక్ష్యంగా చేసుకొందని రాధిక ఖేడాఆరోపిస్తున్నారు. ఇక శేఖర్ సుమన్ బీజేపీలో చేరడంతో ఆయన రాజకీయాల్లో సెకండ్ ఇన్నింగ్స్ ప్రారంభించినట్లు అయింది. 2009లో కాంగ్రెస్ పార్టీ ఎంపీ అభ్యర్థిగా పాట్నా సాహెబ్ లోక్‌సభ స్థానం నుంచి పోటీ చేశారు. ఆయన ప్రత్యర్థిగా బీజేపీ అభ్యర్థి, ప్రముఖ నటుడు శతృఘ్న సిన్హాబరిలో నిలిచారు. అయితే ఈ ఎన్నికల్లో శతృఘ్న సిన్హా విజయం సాధించారు. 2012లో శేఖర్ సుమన్ కాంగ్రెస్ పార్టీకి రాజీనామా చేశారు. నాటి నుంచి ఆయన రాజకీయాలకు దూరంగా ఉంటున్నారు.

## బిజెపి 200 సీట్లు కూడా దాటదు

### బీహార్ మాజీ సిఎం, ఆర్జేడీ నేత లాలూప్రసాద్ యాదవ్

**పాట్నా, మే 7:** ఈసారి 400కి పైగా స్థానాలు గెలుచుకుంటామనే నినాదాలతో కాషాయ పార్టీ హోరెత్తిస్తోందని బీహార్ మాజీ సిఎం, ఆర్జేడీ నేత లాలూప్రసాద్ యాదవ్ అన్నారు. 400 స్థానాలు దాటుతామని బిజెపి గొప్పలు చెబుతుంటే క్షేత్రస్థాయిలో పరిస్థితి అందుకు భిన్నంగా ఉందని అన్నారు. శ్రేణుల్లో నైతిక స్థైర్యం నింపేందుకే బిజెపి నేతలు 400 స్థానాలు సాధిస్తామని చెబుతున్నారని, వాస్తవానికి కనీసం వారు 200 సీట్లు కూడా దాటే పరిస్థితి లేదని లాలూప్రసాద్ యాదవ్ స్పష్టం చేశారు. తాను గతంలో మండల్ కమిషన్‌ను అమలు చేశానని ఆయన గుర్తుచేశారు. రిజర్వేషన్లు అనేది సామాజిక ప్రాతిపదికన ఉంటాయని మతపరమైనవి కాదని లాలూయాదవ్ స్పష్టం చేశారు. అటల్ బిహారీ వాజపేయి రిజర్వేషన్లపై



రాజ్యాంగ సమీక్ష కమిషన్‌ను ఏర్పాటు చేశారని గుర్తు చేశారు. ఇక లోక్‌సభ ఎన్నికల మూడో దశ అనంతరం ఇండియా కూటమికి అనుకూలంగా ఫలితాలు రానున్నాయనేది వెల్లడైందని చెప్పారు.

## నేటి నుంచి రాష్ట్రం మీదుగా అరుణాచల్ ప్రదేశ్‌కు ప్రత్యేక రైళ్లు

**గుంతకల్లు రైల్వే, మే 7 ప్రభాతవార్త** ప్రయాణికుల డిమాండ్ మేరకు రైల్వే శాఖ ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం మీదుగా హుబ్లీ-అరుణాచల్ ప్రదేశ్‌లోని నహర్‌లగూన్ ఈటా నగర్ హుబ్లీలో మధ్య ప్రత్యేక ఎక్స్‌ప్రెస్ రైలు సర్వీసులను నడుపుతున్నట్లు రైల్వే వర్గాలు తెలిపాయి. హుబ్లీ నుంచి నహర్‌ల గూన్ వెళ్లే నెంబర్ 07387 వీక్లీ ఎక్స్‌ప్రెస్ ఈ నెల 08 నుంచి జూన్ 05 వరకు ప్రతి బుధవారాల్లో మధ్యాహ్నం 12:05 గంటలకు హుబ్లీ నుంచి బయల్దేరి శుక్రవారం రాత్రి 11:00 గంటలకు నహర్ లగూన్ చేరుకుంటుంది. తిరుగు ప్రయాణంలో నహర్ లగూన్ నుంచి హుబ్లీ వెళ్లే నెంబర్07388 వీక్లీ ఎక్స్‌ప్రెస్ ఈ నెల 11 న ఉంచి జూన్ 08 వరకు ప్రతి శనివారాల్లో రాత్రి 11:00 గంటలకు నహర్ లగూన్ నుంచి బయల్దేరి హుబ్లీకు బుధవారం ఉదయం 9:00 గంటలకు చేరుకుంటుంది. ఈ రైళ్లు మార్గ మధ్యంలో గదగ్, కొప్పళ, హోస్పేట, తోరణగల్లు, బళ్లారి, గుంతకల్లు, డోన్, నంద్యాల, దిగువమెట్ట, గుంటూరు, విజయవాడ, రాజమండ్రి, దువ్వాడ, కొత్తవలస, విజయనగరం, శ్రీకాకుళం, పలస, బరంపురం, ఖుర్దారోడ్, భువనేశ్వర్, కటక్, భద్రక్, భలేశ్వర్, ఖరగ్ పూర్, డంకునీ, భోలేపూర్ శాంతి నికేతన్, రాంపూర్ హట్, మాల్దా టౌన్, కిషన్‌ఘంజ్, న్యూ జాల్సాయిగూరి, ధూవ్‌గురి, న్యూకూచ్ బీహార్, న్యూ బోంగాయిగాన్, రంగియా, ఉదల్‌గురి, న్యూ మిస్మారీ, రంగ్‌పారా, హర్ముతి స్టేషన్‌లలో నిలుస్తాయి.

## యువతకు 20 లక్షల ఉద్యోగాలు

### ప్రణాళిక సిద్ధం చేశాం, యువగళం కార్యక్రమంలో నారా లోకేష్



**విజయనగరం, మే 7 ప్రభాతవార్త ప్రతినిధి :** రాష్ట్రంలోని యువతకు 20లక్షల ఉద్యోగ కల్పన చేసే విధంగా ప్రణాళికలు సిద్ధంచేశామని, ఇందుకు సంబంధించి పలు కంపెనీలతో కూడా చర్చించడం జరిగిందని టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ అన్నారు. జిల్లా కేంద్రం విజయనగరంలోని అయోధ్య మైదానంలో మంగళవారం సాయంత్రంనిర్వహించిన యువగళం కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి జిల్లా వ్యాప్తంగా ఉన్న యువత అత్యధిక శాతం హాజరయ్యారు. ముందుగా యువత సమస్యలను నారా లోకేష్ ముఖాముఖీ కార్యక్రమాన్ని ఏర్పాటు చేసి యువత అడిగిన ప్రశ్నలకు సమాధానాలు చెప్పారు. ఈ సందర్భంగా యువతను ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ యువత భవిష్యత్ కోసం కార్యాచరణను రూపొందించామని యువతకు హామీ ఇచ్చారు. అలాగే ఆటో డ్రైవర్లు పడుతున్న ఇబ్బందులను కూడా త్వరలోనే నెరవేరుస్తామని అందుకు తగ్గ ప్రణాళికలను సిద్దం చేశామని అన్నారు. తాము పాదయాత్ర చేసిన క్రమంలో అనేక సామాజిక వర్గాల సమస్యలు తమ దృష్టికి వచ్చాయని వాటిని తమ పార్టీ అధికారం చేపట్టిన మొదటి సంవత్సరంలో నెరవేర్చేందుకు కృషి చేస్తామని హామీ ఇచ్చారు.

ముఖ్యంగా యువతకు 20 లక్షల ఉద్యోగాలు అందజేసేందుకు పలు కంపెనీలతో మాట్లాడి ఆర్థికంగా చేయూతనిస్తామని అన్నారు. ప్రతీ ఒక్కరూ ఆలోచించి దేశ భవిష్యత్‌ను, రాష్ట్ర భవిష్యత్‌ను దృష్టిలో ఉంచుకుని మే 13వ తేదీన జరగబోయే ఎన్నికల్లో రెండు ఓట్లను సైకిల్ గుర్తుపై వేసి గెలిపించాలని కోరారు. అంతేకాకుండా బీజేపీ, జనసేన పార్టీల అభ్యర్థులకు కూడా తమ వంతు సహాయ సహకారాలు అందజేయాలని యువతకు హితవు పలికారు.

ఈ కార్యక్రమంలో ఎన్డీఏ కూటమి అభ్యర్థి పూసపాటి అదితిగజపతిరాజుతో పాటు, జనసేన, బీజేపీ నాయకులు కూడా పాల్గొన్నారు.



## ఇసి విశ్వసనీయతపై అనుమానం కలుగుతోంది

### వైఎస్సార్సీ రాష్ట్ర కార్యదర్శి, ఎమ్మెల్సీ లేళ్ల అప్పిరెడ్డి

**విజయవాడ, మే7, ప్రభాతవార్త ప్రతినిధి:** ఏపీలో ఈసీ విశ్వస నీయతపై పలు అనుమానాలు కలుగుతున్నాయని వైఎస్సార్ కాంగ్రెస్ రాష్ట్ర కార్యదర్శి ఎంఎల్‌సీ లేళ్ళ అప్పిరెడ్డి వ్యాఖ్యానించారు. విపక్షాల ఫిర్యాదులపై స్పందించి నంతగా తమ కాంప్లెయింట్లును పట్టించుకోవడం లేదన్నారు. విపక్షాలు పూర్తిగా నిబంధనలకు విరుద్ధంగా మాట్లాడుతున్నా, ఆధారాలతో చూపినా పట్టించుకోవడం లేదన్నారు. ఏ అంశంలో పరిశీలించిన ఈసీ విధానం సరిగ్గాలేదన్నారు. ఎన్నికల నోటిఫికేషన్ ముందు విద్యాదీవెన, చేయూత పథకాల నిధులు సంబంధిత అకౌంట్‌కు వచ్చాయన్నారు. ఈ నిధులు ఇప్పుడు ఎందుకు విడుదల ఆపేశారన్నారు. మంగళవారం ఆయన మీడియాతో మాట్లాడుతూ వ్యవస్థను ఆదేశించే రీతిలో కూటమి పార్టీలు ఉన్నాయని ఆరోపించారు. ఏపీలో ఎన్నికల కమిషన్ విశ్వసనీయతపై అనుమానం కలుగుతుందని, చంద్రబాబు ట్రాప్ లో ఈసీ అధికారులు పడొద్దని వైసీపీ ఎమ్మెల్సీ లేళ్ల అప్పిరెడ్డి అన్నారు. ఎన్నికల కమిషన్ ఏ రాష్ట్రంలో అయినా ఒకే రూల్ ఫాలో అవుంది కదా..కానీ పక్క రాష్ట్రాల్లో ఒకలా..ఏపీలో ఒకలా రూల్స్ ఫాలో అవుతున్నారని ఆరోపించారు. ఆ రాష్ట్రాల్లో అక్కడి ప్రభుత్వాల పథకాలకు నిధులు యథావిధిగా ఇస్తున్నారన్నారు. ఈసీ నిర్ణయాలపై న్యాయ పోరాటం చేసే దిశలో ఆలోచన చేస్తున్నా మన్నారు. చంద్రబాబు సీఎం జగన్‌ను నిన్ను చంపితే ఏం చేస్తానంటే తగిన క్రిమినల్ చర్యలు తీసుకోలేదన్నారు. పవన్ కల్యాణ్, నారా లోకేష్ ఇష్టం వచ్చినట్లుగా మాట్లాడుతున్నారన్నారు. వీటిపై ఈసీకి ఫిర్యాదు చేసినా స్పందన ఎక్కడ అన్నారు. ఎవ్వరు ఎన్ని రీతుల్లో వ్యవస్థలను మేనేజ్ చేసినా సీఎంగా జగన్ మళ్ళీ విజయం సాధిస్తామన్నారు.

**ఏకపక్షంగా ఇసి వ్యవహారం,**

**మేం ఇచ్చిన ఫిర్యాదులపై చర్యలు లేవు:** ఆంధ్రప్రదేశ్‌లో సార్వత్రిక ఎన్నికల సమయంలో ఎన్నికల కమిషన్ అనుహ్య నిర్ణయాలు తీసుకుంటుంది. డీజీపీ సహా పోలీసు విభాగంలోని కీలక అధికారులను బదిలీ చేస్తోంది. ఈ వ్యవహారంపై వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నేత మల్లాది విష్ణు మీడియాతో మాట్లాడుతూ రాష్ట్ర ఎలక్షన్ కమిషన్ ఏకపక్షంగా వ్యవహరిస్తోందని దుయ్యబట్టారు. ఇక రాష్ట్ర ఎలక్షన్ పై ఒత్తిడి ఉందన్న ఆయన మేం ఇచ్చిన ఫిర్యాదులపై చర్యలు లేవు అని విమర్శించారు. తెలంగాణలో కాంగ్రెస్ కంప్లైంట్ ఇస్తే ప్రతిపక్ష నేతపై ఎలక్షన్ చర్యలు తీసుకుందన్నారు. ఇక నిబద్ధతతో పనిచేసే అధికారులను ఎలక్షన్ కమిషన్ బదిలో చేస్తున్నారని ఆరోపించారు.

ఇప్పుడు సీఎస్‌ను బదిలీ చేయించేందుకు ప్రతిపక్షాలు కంప్లైంట్ ఇస్తున్నాయన్న ఆయన 2019లో పసుపు కుంకుమ ఇచ్చినప్పుడు ఎందుకు పాత పథకంగా కనిపించలేదు..అని నిలదీశారు. విద్యార్థులకు, రైతులకు సకాలంలో నిధులు అందనివ్వకుండా పథకాలు నిలిపేశారని మండిపడ్డారు. డీబీటీ ద్వారా వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం అన్ని పథకాలనూ ప్రజలకు నేరుగా అందించిందని గుర్తుచేశారు వైసీపీ ఎమ్మెల్యే మల్లాది విష్ణు.

## నా తమ్ముడిని గెలిపించండి మీకు అండగా నిలబడతాడు

### - పిఠాపురంలో పవన్‌కల్యాణ్‌ను గెలిపించాలంటూ చిరంజీవి వీడియో



**విజయవాడ,మే7,ప్రభాతవార్తప్రతినిధి:** జనసేన అధినేత పవన్ కల్యాణ్‌కు ఆయన అన్న, మాజీ కేంద్రమంత్రి, మెగాస్టార్ చిరంజీవి మద్దతు ప్రక టించారు. తన తమ్ముడిని గెలిపిం చాలంటూ ఆయన ఒక వీడియో ఎక్స్(ట్విటరు) వేదికగా షేర్ చేసారు. తాజాగా ట్రెండింగ్‌లో ఉన్న ఈ వీడియోలో చిరంజీవి జనమే జయం అని నమ్మే జనసేనానిని గెలిపించండి, అమ్మ కడుపున ఆఖరివాడు, అందరి మేలు కోరే విషయంలో మొదటి వాడు, నా తమ్ముడు పవన్ కల్యాణ్ తన గురించి కంటే జనం గురించే ఎక్కువగా ఆలోచిస్తాడని ట్వీట్‌లో చిరంజీవి పేర్కొన్నారు. అధికారంలోకి రాకముందే తన సొంత సొమ్ముతో కౌలు రైతులకు సాయం చేసాడు. జవాన్లుకు అండగా నిలిచాడని గుర్తు చేసారు చిరంజీవి. పవన్ వంటి నాయకుడే కావాలని సూచించారు. పవన్ సినిమాల్లోకి బలవంతంగా వచ్చాడు. రాజకీయాల్లో మాత్రం ఇష్టంతో వచ్చాడని తెలిపారు. పవన్ ఎంతో మందితో మాటలు పడుతుంటే మా అమ్మ బాధపడుతుంది. అన్నగా నేను బాధ పడుతున్నాను. ఎంతో మంది తల్లుల గురించి పవన్ పోరాటం చేస్తున్నాడు, బాధ పడొద్దని మా అమ్మకు చెప్పాను అన్నారు. అన్యాయాన్ని చూస్తూ ఊరుకుంటే మంచిది కాదని జనం కోసం పవన్ జనసైనికుడయ్యారన్నారు. ప్రజల బాగుకోసం పవన్ గొంతు చట్టసభల్లో వినపడాలన్నారు. పిఠాపురం ప్రజలు పవన్‌ను గెలిపించాలని పిలుపునిచ్చారు.

ప్రజల కోసం సేవకుడిగా. సైనికుడిగా పవన్ నిలబడతాడన్నారు. అవసరమైతే కలబడతాడు. పవన్‌ను గెలిపించండని చిరంజీవి విజ్ఞప్తి చేసారు. పవన్‌కు మద్దతుగా గ్లోబల్ స్టార్ రామ్‌చరణ్ వీడియో సందేశం పిఠాపురం నుంచి తన చిన్నాన్న పవన్ కల్యాణ్‌ను గెలిపించండి అంటూ గ్లోబల్ స్టార్ రామ్‌చరణ్‌తేజ్ వీడియో సందేశాన్ని విడుదల చేసారు.

తన చిన్నాన్న గెలిపిస్తే పిఠాపురం అభివృద్ధి పరంగా ఎంతో గుర్తింపు పొందుతుందన్నారు. అప్‌కమింగ్ హీరో తేజా సజ్జా పవన్‌కు మద్దతుగా సామాజిక మాధ్యమాల్లో పోస్టు పెట్టారు. పవన్ మేనల్లుళ్ల వైష్ణవ్‌తేజ్, వరుణ్‌తేజ్, సాయిధరమ్‌తేజ్‌లు తమ మద్దతు ప్రకటించారు. జబర్దస్త్ నటులు పిఠాపురంలో పవన్‌కు అనుకూలరీతిలో ప్రచారం చేస్తున్నారు.



పోలీసులకు పట్టుబడ్డ కర్ణాటక మద్యం

## రూ.50 లక్షలు కర్ణాటక మద్యం పట్టివేత

### - ముగ్గురు అరెస్టు, పరారీలో మరో ఇద్దరు

**బంగారుపాళ్యం, మే 7 ప్రభాతవార్త:** చిత్తూరు జిల్లా, బంగారుపాళ్యం పోలీస్ స్టేషన్ పరిధిలో భారీగా కర్నాటక అక్రమ మద్యం పోలీసులకు పట్టుబడింది. సర్కిల్ ఇన్స్‌పెక్టర్ లక్ష్మయ్య వెల్లడించిన వివరాల మేరకు చెన్నై-బెంగళూరు జాతీయ రహదారి మహాసముద్రం టోల్‌ప్లాజా వద్ద ఈ కర్నాటక మద్యంను పట్టుకొన్నట్లు పేర్కొన్నారు. పట్టుబడిన కర్నాటక మద్యం విలువు రూ.43,12,224 కాగా, మద్యం తరలించడానికి వినియోగించిన వాహనాల విలువ సుమారు 7 లక్షల రూపాయలు వుంటుం దన్నారు. పోలీసులకు అందిన సమాచారం మేరకు మహాసముద్రం టోల్ గేట్ వద్ద మంగళవారం వాహనాల తనిఖీ చేపట్టారు. బెంగళూరు నుండి కెఎ51 ఎహెచ్ 0349 కంటైనర్‌లో 713 మద్యం కేసుల బాక్స్‌లను తరలిస్తూ పట్టుబడ్డారు. ఈ బాక్సుల్లో 34,224 క్వాటర్ బాటిళ్లు వున్నట్లు పోలీసులు గుర్తించారు. ఇందుకు సంబంధించి ముగ్గురిని అరెస్టు చేయగా మరో ఇద్దరు పరారీలో వున్నట్లు ఇన్స్‌పెక్టర్ వివరించారు.



## రాబోయే ఐదేళ్లలో మంచి జరగాలంటే మీ జగనన్నను ఆదరించండి!

### - కోరుకొండ సిద్ధం సభలో ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహనరెడ్డి

**ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా బ్యూరో, మే 7, ప్రభాతవార్త :** రాబోయే ఐదేళ్లలో మంచి జరగాలంటే మీ జగనన్నను ఆదరించాలని రాజానగరం ఎమ్మెల్యేగా జక్కంపూడి రాజాను, ఎంపిగా గూడూరి శ్రీనివాస్‌ను గెలిపించాలని తూర్పుగోదావరి జిల్లా రాజానగరం నియోజకవర్గం కోరుకొండ సిద్ధం సభలో రాష్ట్రముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహనరెడ్డి కోరారు. రాజానగరం నియోజకవర్గంలో వైఎస్సార్ పార్టీ ప్రభంజనం సృష్టించనుందన్నారు. మేము సిద్ధం బహిరంగ సభకు ప్రత్యేక ఎలిఫ్యాడ్లో కోరుకొండ సాయిబాబా ఆలయం పక్కన ఖాళీ స్థలంలో ల్యాండ్ అయి ప్రత్యేక వాహనంపై రోడ్డు మార్గాన బహిరంగ సభకు చేరుకున్న వైఎస్ జగన్మోహనరెడ్డి మాట్లాడుతూ సమయం 12 కావస్తుంది. ఎండ తీవ్రంగా ఉన్నది అయినా నా అభిమానులు, నాయకులు , కార్యకర్తలు , అవ్వాతాతలు , అక్కా చెల్లెలు , అన్న తమ్ముళ్లు నన్ను ఆశీర్వదించడానికి వచ్చిన ప్రతీ ఒక్కరికీ పేరుపేరునా ధన్యవాదాలు తెలియజేశారు. చక్కటి చిరునవ్వుల మధ్య ఇంత ప్రేమానురాగాలు ఇంతటి ఆప్యాయతను చూపించిన అక్కా చెల్లెమ్మలకు మీ బిడ్డ మీ జగన్ పేరుపేరునా ధన్యవాదాలు చెప్పుకుంటున్నాను. మరో 6 రోజుల్లో జరగబోతుంది కురుక్షేత్ర యుద్ధం. ఈ జరగబోతున్న ఎన్నికలు రాబోయే ఐదేళ్లు మీకు మంచి జరగాలని మీ జగన్, ఒక పక్కన కూటమి ఒకపక్కన నిలబడి ఉన్నారు. మీ జగన్ ప్రభుత్వంలో నేరుగా బటన్ నొక్కి ఎక్కడా లంచం లేకుండా ఎక్కడా వివక్ష లేకుండా నేరుగా ఇచ్చింది. ఎంతో తెలుసా రెండు లక్షల 70వేల కోట్ల రూపాయలు. రాష్ట్ర చరిత్ర ఎప్పుడు చూడని విధంగా 2లక్షల 70వేల కోట్ల రూపాయలు నేరుగా సంక్షేమ పథకాలు కింద మా అక్క చెల్లెమ్మలకు మీ బిడ్డ బటన్ నొక్కడం నేరుగా నా అక్క చెల్లెమ్మల కుటుంబాలకి ఎలాంటి వివక్షా లేకుండా ఎలాంటి లంచాలు లేకుండా అందించడం జరిగింది. గతంలో ఎప్పుడైనా ఏ ప్రభుత్వం ఇలాంటి బటన్ నొక్కడం మీరు చూశారా నా అక్క చెల్లెమ్మలకు ఖాతాల్లోకి ఎప్పుడైనా డబ్బులు పడడం చూశారా అని నేను అడుగుతున్నాను. గతంలో ఎప్పుడూ చూడని విధంగా మీ బిడ్డ వచ్చిన తర్వాత రెండు లక్షల సుమారు ఉద్యోగాలు ఇవ్వడం జరిగింది. మేనిఫెస్టో చెప్పినవి ఏకంగా 99 శాతం అమలు చేసి ప్రతీ ఇంటికి మేనిఫెస్టో పంపించి అక్క చెల్లెమ్మ ఇదిగో మా మేనిఫెస్టో ఇందులో చెప్పినవన్నీ మీ బిడ్డ అమలు చేశాడో లేదో మీరే చూసి మీరే చెప్పాలని చెబుతూ ఆ మేనిఫెస్టోలో 99శాతం అమలు చేస్తామని నేను చేసిన పథకాలు గతంలో ఏ ప్రభుత్వమైనా ఇచ్చిందా అని మిమ్మల్ని ఆలోచించమంటున్నాను. నాడు నేడుతో గవర్నమెంట్ బడులు బాగుపడ్డాయని, గవర్నమెంట్ బడిలో ఇంగ్లీష్ మీడియం ఆరో తరగతి నుంచి క్లాస్ రూమ్‌లో డిజిటల్ క్లాసులని ఎనిమిదో తరగతి వచ్చే పిల్లోడికి చేతుల్లో ట్యాబు పెట్టానని బడులు తెరిచే ముందే పిల్లలకు విద్యా కానుక బడిలో పిల్లలకి గోరుముద్ద చదువులు ప్రోత్సహించిన తల్లులకు అమ్మబడి తల్లులకు భారం లేకుండా పిల్లలకు విద్యా దీవెన, వసతి దీవెన అందించిన మీ బిడ్డ జగన్ మోహన్ రెడ్డిని గుర్తుంచుకోమని తెలియజేస్తున్నాను. అక్క చెల్లెలు కోసం ఆసరా సున్నా వడ్డీ కార్యక్రమం అక్కా చెల్లెమ్మల పేరున 31లక్షలు ఇళ్ల స్థలాలు, గతంలో ఈ పథకాలు మీకు ఇచ్చారా.

## కూటమి నాయకులు సంక్షేమాన్ని అడ్డుకుంటున్నారు

### వారు రాజకీయ లబ్ధికోసమే పాకులాడుతున్నారు

### మంత్రి బొత్ససత్యనారాయణ



**విశాఖపట్నం, మే 7, ప్రభాతవార్త** బీజేపీ కేంద్రంలో చేసిన అవినీతి తన అనుభవంలో ఏ ప్రభుత్వం చేయ్యాలేదని మంత్రి బొత్స సత్యన్నారాయణ అన్నారు. మంగళవారం బీచ్‌రోడ్డులో గల వైసీపీలోక్‌సభ అభ్యర్థి బొత్స ఝాన్సీ లక్ష్మి కార్యాలయంలో జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో ప్రతిపక్ష పార్టీలు చంద్రబాబుతో కలసి కూటమి వారి ఆలోచనలు ఎంత నీచంగా, దుర్మర్గంగా , మానవత్వం లేకుండా ఉన్నాయో అని ఆయన అన్నారు. ఇప్పటికే గత నెల నుండి సుమారు 40 మందిని పొట్టన పెట్టుకున్నారని ఆయన ఆవేదన వ్యక్తంచేశారు. వీరి చర్యల వృద్దులు ,పింఛెన్లు లు కోసం ఎన్ని ప్రాణాలు కోల్పోయారని చెప్పారు. ఇప్పుడు బ్యాంకులో వేసిన తరువాత ఇద్దరు మృతి చెందారని మానవత్వం లేకుండా ఆలోచనలు చేస్తున్నారని చెప్పారు. వైఎస్ఆర్ ఆసరాపథకం ఉందని వాళ్ళకు కూడా బ్యాంకులో ఉన్న ఈసీ సోమ్ములు ఉన్న రిలీజ్ చేయడం లేదని పలు దఫాలు ప్రభుత్వ పరంగా ,పార్టీపరంగా కూడా ప్రయత్నించామని తెలిపారు. వీటీ పై 3 మేన్ కమిటీ కూడా వేసామని విద్యాదీవెన, రిలీజ్‌చేయ్యలేదని అదికూడా ఇవ్వలేదని ఎన్నికలకు సంక్షేమానికి ఏమి సంభందం అని ప్రశ్నించారు. ఇంతనీచంగా కూటమి ఆడినట్లు ఈసీ కూడా ఆడుతున్నారని ఆయన ఆరోపించారు. సైక్లోన్ సోమ్ములు కూడా ఇవ్వనివ్వకుండా వారు ప్రయత్నిస్తున్నారని ఇప్పటికి వైఎస్ఆర్ ఆసర 3 విడతల ఇచ్చామని 4వ విడత ఇవ్వవలసి ఉందని ఆయన తెలిపారు. అన్ని బటన్‌నోక్కి ఉంచామని వాటికి సంబంధించి సోమ్ములు ప్రభుత్వ బ్యాంకు ఖాతాలో ఉన్నాయని అవి ఇవ్వవలసి ఉందని తెలిపారు. పేద వాళ్ల బ్రతక వద్దా అని గతంలో 2019 లో ఎని్న కల ముందు పసు పు కుంకుమా వేయ్యలేదా అని గుర్తు చేశారు.

## మా ఊపిరి ఉన్నంత వరకు ప్రజల కోసమే పనిచేస్తాం

### - ప్రజాప్రభుత్వం ఏర్పాటుకే టిడిపి, జనసేన, బిజెపి పొత్తు!!

### - చంద్రబాబు సతీమణి నారా భువనేశ్వరి

**కుప్పం, మే 7 ప్రభాతవార్త** తమ చివరి ఊపిరి ఉన్నంత దాకా రాష్ట్ర ప్రజల కోసమే తాము పనిచేస్తామని తెలుగుదేశం పార్టీ అధినేత నారా చంద్రబాబునాయుడు సతీమణి నారా భువనేశ్వరి పేర్కొన్నారు. రెండు రోజుల కుప్పం నియోజకవర్గ పర్యటనలో భాగంగా మంగళవారం రాత్రి ఆమె శాంతిపురం మండలంలో పర్యటించి రోడ్‌షో నిర్వహించారు. ఈసందర్భంగా ప్రజలనుద్దేశించి ప్రసంగించారు. రాష్ట్రంలోని ప్రజల కోసం ప్రజాప్రభుత్వం ఏర్పాటుకోసమే తెలుగుదేశం, జనసేన, బిజెపిలు పొత్తుతో ముందుకు సాగుతున్నాయని పేర్కొన్నారు. రాష్ట్రాన్ని పైకి తేవాలనేది చంద్రబాబు తపన అన్నారు. 74 ఏళ్ల వయసులో కూడా చంద్రబాబు ప్రజల సంక్షేమం కోసం పనిచేస్తున్నారన్నారు. చంద్రబాబునాయుడు చెప్పింది చేస్తారన్నారు. నాయకుడనే వారు ప్రజల సంతోషం కోసం పనిచేస్తారని ఇళ్లలో కూర్చోరని పేర్కొన్నారు. బ్రిటీష్ పాలనను వైఎస్సార్సీ ప్రభుత్వం పాలన తలపించిందన్నారు. వైఎస్సార్సీది రాక్షస ప్రభుత్వమని విమర్శించారు. ఒక్క ఛాన్స్ అంటూ అధికారంలో వచ్చి ప్రజల నెత్తిమీద చేయిపెట్టారని ఆగ్రహం వ్యక్తం చేశారు. చాలావరకు హామీలు ఇచ్చారని ప్రజలకు అందింది



శాంతిపురం మండలం అనికెర క్రాస్ రోడ్‌షోలో ప్రసంగిస్తున్న నారా భువనేశ్వరి

ఏమీ లేదన్నారు. రాష్ట్రంలో వైఎస్సార్సీ ప్రభుత్వం పాలనలో దొరికిన దాన్ని దోచుకుని అమ్ముకుని వారి పాకెట్లు, పొట్టల్లో నింపుకున్నారన్నారు. ఇసుక, భూములను విచ్చలవిడిగా దోచుకున్నారన్నారు. రాష్ట్రాన్ని గంజాయిమయం చేశారన్నారు. ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ తెచ్చి ప్రజల భూములు లాక్కొంటున్నారని విమర్శించారు. ప్రజల పక్షాన చంద్రబాబు, లోకేష్‌లు నిలబడితే వారిని ఇబ్బందులపాలు చేశారన్నారు. ఎన్డీయే ప్రభుత్వం అధికారంలో రాగానే సూపర్ సిక్స్ పథకాలు అమలు జరుగుతాయన్నారు. చంద్రబాబుపై నమ్మకంతో రాష్ట్రానికి పరిశ్రమలు వస్తాయన్నారు. యువతకు 3వేల నిరుద్యోగ భృతి ఇవ్వడంతో పాటు ఐదేళ్లలో 20లక్షల ఉద్యోగాలు కల్పించడం జరుగుతుందన్నారు. అలాగే రైతులకు ఏటా పెట్టుబడి సాయంగా ఇరవై వేలు అందించడం జరుగుతుందన్నారు. అన్నదాతలను దేవుళ్లలా చంద్రబాబు నమ్ముతారన్నారు. 18-59 ఏళ్ల మహిళలకు ప్రతినెలా రూ 1500లు అందిస్తారన్నారు. అలాగే చదువుకునే ప్రతి విద్యార్థికి ఏటా 15వేలు, మహిళలకు మూడు గ్యాస్ సిలిండర్లు ఉచితంగా అందిస్తారన్నారు. అలాగే ఆర్టీసీ బస్సుల్లో మహిళలకు ఉచిత ప్రయాణం సౌకర్యం ఉంటుందన్నారు. రాష్ట్రం బాగు కోసం చంద్రబాబు రేయింబగళ్లు పని చేస్తున్నారన్నారు. అన్ని వర్గాల ప్రజలకు మంచి చేయాలనేది చంద్రబాబు తపన అన్నారు. ఎపిని దేశంలోనే నెంబర్‌వన్‌గా నిలపాలని చంద్రబాబు పనిచేస్తున్నారన్నారు. రాష్ట్ర ప్రజలు ఈనెల 13న జరిగే యుద్ధానికి సిద్ధంగా ఉండాలని ఓటుతో వైఎస్సార్సీ ప్రభుత్వంను అవతల పడేయాలన్నారు.

## విశాఖ స్టీల్ ప్లాంట్ ప్రైవేటీకరణకు నేను ఒప్పుకోలేదు

## అందుకే ప్రైవేటీకరణ ఆగింది

### - గాజువాకలో టిడిపికి ఓటు వేస్తే ప్లాంట్ అమ్మకానికి ఆమోదం తెలిపినట్టే

### - అమర్నాధుడ్ని గెలిపిస్తే ప్రైవేటీకరణ నిలువరించేందుకు చర్యలు

### - గాజువాక సభలో సిఎం జగన్మోహన్ రెడ్డి

**గాజువాక, మే 7, ప్రభాతవార్త** స్టీల్‌ప్లాంట్ ప్రవేటీకరణకు తాను ఒప్పుకోలేదు కాబట్టి ఇప్పటివరకు ఆగిందని ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి తెలిపారు. గాజువాకలో తెలుగుదేశం పార్టీ అభ్యర్థికి ఓటు వేస్తే ప్లాంటును అమ్మేయడానికి ఆమోదం తెలిపినట్టే అవుతుందని, ఆ తర్వాత తాను ప్లాంట్ ప్రైవేటీకరణ కాకుండా కాపాడలేనని జగన్మోహన్ రెడ్డి అన్నారు. అదే అమర్నాథ్‌కు ఓటేసి గెలిపిస్తే ప్లాంట్ ప్రైవేటీకరణకు తామంతా వ్యతిరేకమని ప్రజల నుంచి ఒక మేసేజ్ కేంద్రానికి వెళ్తుందని జగన్మోహన్ రెడ్డి వివరించారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా గాజువాక నియోజకవర్గ వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి గుడివాడ అమర్నాథ్‌కు మద్దతుగా జగన్మోహన్ రెడ్డి సోమవారం ఇక్కడ ఏర్పాటు చేసిన భారీ బహిరంగ సభలో ప్రసంగించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పొరపాటున గాజువాక ప్రజలు ఎన్డీఏకి ఓటేస్తే, దాన్ని కేంద్ర ప్రభుత్వం ప్లాంట్ విక్రయానికి రెఫరెండంగా తీసుకుంటుందని జగన్మోహన్ రెడ్డి తెలిపారు. అమర్నాధుడ్ని గెలిపిస్తే ఈ ప్రాంతానికి మంచి జరుగుతుందని ప్రజలంతా ఆలోచించి ఓటు వేయాలని ఆయన విజ్ఞప్తి చేశారు. రైల్వే జోన్ భవనాల కోసం భూములు ఇచ్చామని, కావాలనేవాళ్లు తీసుకోవడంలేదని, కూటమి నాయకులు రాష్ట్ర ప్రజలపై కపట ప్రేమ చూపిస్తారని జగన్మోహన్ రెడ్డి అన్నారు. ఎన్నికల్లో ఫ్యాన్ గుర్తుకు ఓటు వేసి గాజువాక అసెంబ్లీ నియోజకవర్గం అభ్యర్థి అమర్నాథ్‌కు విశాఖ పార్లమెంటు అభ్యర్థి బొత్స ఝాన్సీని గెలపించాలని ఆయన విజ్ఞప్తి చేశారు. అంతకు ముందు మంత్రి అమర్నాథ్ మాట్లాడుతూ రాష్ట్రంలో ప్రజల కష్టాలు తెలుసుకునేందుకు సుదీర్ఘ పాదయాత్ర చేసిన జగన్మోహన్ రెడ్డి పేదల కష్టాలు తెలుసుకుని నవరత్నాలను ప్రవేశ పెట్టి 99శాతం అమలు చేశారని చెప్పారు. తమ కుటుంబాలలో మంచి జరిగితేనే తనకు ఓటు వేయమని చెప్పిన దమ్మున ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి అని,

స్వతంత్ర భారతదేశంలో ఇటువంటి ప్రకటన ఏ ముఖ్యమంత్రి కానీ ప్రధానమంత్రి కానీ చేయలేదని అమర్నాథ్ చెప్పారు. స్టీల్‌ప్లాంట్ ప్రవేటీకరణ, రైల్వే జోన్ అంశాలపై ప్రధాని మోదీ ఎటువంటి వివరణ ఇవ్వకుండానే జగన్మోహన్ రెడ్డిపై విమర్శలు గుప్పించారని అమర్నాథ్ అన్నారు. జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం మళ్లీ అధికారంలోకి వస్తుందని ఆయన సారధ్యంలోని ప్లాంట్ ప్రవేటీ కాకుండా పోరాటం సాగిస్తామని అమర్నాథ్ స్పష్టం చేశారు. తన తండ్రి తాత ఈ ప్రాంతానికి చేసిన సేవలను గుర్తించుకుని తనను ఎన్నికలలో దీవించాలని కోరారు. గంగవరం నిర్వాసితుల సమస్యలను కార్మికుల సమస్యలను, అలాగే స్టీల్‌ప్లాంట్ నిర్వాసితుల సమస్యలను పరిష్కరిస్తామని అమర్నాథ్ హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో పార్టీ సీనియర్ నాయకులు వివిధ కార్పొరేషన్ చైర్మన్లు, డైరెక్టర్లు పార్టీ వివిధ విభాగాల నాయకులు, మహిళలు పాల్గొన్నారు.

## నరేంద్రుడి పాలన దేశానికి అవసరం

### ఐఎస్ఐని తరిమేసిన మోడీ : కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి

**యూసుఫ్‌గూడ, మే 7, ప్రభాతవార్త:** ప్రస్తుత పరిస్థితుల్లో నరేంద్ర మోదీ పాలన దేశానికి ఎంతో అవసరమని కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి అన్నారు. మంగళవారం బంజారాహిల్స్ ఎమ్మెల్యే కాలనీలో అసోసియేషన్ సభ్యులతో సమావేశమ య్యారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ స్వాతంత్రం వచ్చాక 2014వరకు అనేక ఉగ్రదాడులు జరిగాయని అన్నారు. ఆర్టికల్ 370 రద్దు చేశామని మోదీ, అమిత్‌షా, కొందరు అధికారులకు మాత్రమే తెలుసు అని అన్నారు. జమ్మూ కాశ్మీర్‌లో 42వేలమంది పాకిస్థాన్ కారణంగా చనిపోయారన్నారు. హైదరాబాద్‌తో సహా అన్ని ప్రాంతాలలో ఐఎస్ఐకి నెట్ వర్క్ ఉండేదని అయితే మోదీ వచ్చాక దేశంలో ఐఎస్ఐ లేకుండా చేశామన్నారు.

పాకిస్థాన్‌ని టెర్రరిస్టు దేశంగా చేసి ప్రపంచంలో ఏకాకిని చేశామన్నారు. ఏదేశాలు కూడా పాకిస్థాన్‌కు కనీస సహాయం చేయకుండా చూశామన్నారు. అయితే మన కరెన్సీకి ఇతర దేశాలు ముద్రించి ఐఎస్ఐ ద్వారా ఇండియాలో చలామణి చేశారని గుర్తించారు. ఐఎస్ఐని దెబ్బతీయడంలో పెద్ద నోట్ల రద్దు కూడా ఒక భాగమే అని అన్నారు. బ్రెడ్ ముక్కలు బియ్యం కోసం పాకిస్తాన్‌లో ఇప్పటికి కొట్టుకుంటున్నారని పాకిస్థాన్‌లో రోజుకొక టెర్రరిస్టు ఆర్గనైజేషన్ లీడర్స్ చనిపోతున్నారు. ఎవరు చంపుతున్నారో కూడా ప్రపంచ దేశాలకు తెలియడం లేదన్నారు. భారత్‌ను దెబ్బ తీయాలని చూసిన టెర్రరిస్టులు అంతా చనిపోతున్నారు. పాకిస్థాన్ వాళ్ళు చంపేవాళ్ళు..... మనం చనిపోయే వాళ్ళం అనే భావన ఉండేదని అన్నారు. ఆర్టికల్ 370రద్దుకు ముందు వరకు జమ్మూకాశ్మీర్‌కు ఒక ప్రధాని, ఇండియాకు ఒక ప్రధాని ఉండే వారన్నారు. జమ్మూకాశ్మీర్‌లో మొన్నటివరకు చిన్నరాజ్యాంగం ఉండేదని ఇప్పుడు జమ్మూ కాశ్మీర్‌లో భారత రాజ్యాంగాన్ని అమలు చేసి హక్కులను కాపాడుకుంటున్నామన్నారు. భయంకరమైన ఆర్టికల్ 370ని మోదీ రద్దు చేశారని గుర్తుచేశారు. ఒక్క రక్తపు బొట్టు చిందకుండా ఆర్టికల్ 370 ని రద్దు చేయడం ఎంతో గొప్పవిషయం అని అన్నారు. శ్రీనగర్ లాల్ చౌక్‌లో జాతీయ జెండా ఎగరాలని పెద్దల కోరిక ఉండేదని అయితే ఇప్పుడు లాక్‌చౌక్‌లో జాతీయ జెండా ఎగురుతుందన్నారు. 33ఏళ్ళ తర్వాత జమ్మూకాశ్మీర్ పంచాయితీ ఎన్నికలు నిర్వహించామన్నారు. దేశంలో ఎక్కడికి వెళ్ళిన అద్భుతమైన రోడ్లు వేశామని హైదరాబాద్ చుట్టు ట్రిబులార్(ఆర్‌ఆర్‌ఆర్) నిర్మాణం జరుగుతుందని ట్రిబులార్ గేమ్‌చేంజర్ కానున్నదని అన్నారు. రిజర్వేషన్ తీస్తే దేశంలో ఎన్నొ గొడవలు జరుగుతాయని రిజర్వేషన్స్ తీసేస్తే పరిస్థితులు మన చేతిలో ఉండవన్నారు. మొన్నటివరకు బీజేపి బీఆర్ఎస్ సీట్లు పంచుకున్నారని రేవంత్‌రెడ్డి ఆరోపిస్తూ ఇపుడు రిజర్వేషన్స్ అంటున్నాడని రేవంత్‌కు ఏమి దొరకక ఏదో ఒకటి ప్రచారం చేయాలని చూస్తున్నాడన్నారు. 10లక్షల కోట్లు అబివృద్ధి చేస్తే రేవంత్‌కు గాడిద గుడ్డులా కనిపిస్తుందని ఎద్దేవా చేశారు. రేవంత్ ముఖ్యమంత్రి అని ఆలోచన లేకుండా పిచ్చి మాటలు మాట్లాడుతున్నాడని అన్నారు. రేవంత్ స్థాయి మరిచి దిగజారి మాట్లాడుతున్నాడని రేవంత్ తప్ప ఆపార్టీలో ఎవ్వరు మాట్లాడటం లేదని అన్నారు. ధైర్యంగా చెప్పుతున్నానని తెలంగాణలో డబుల్ డిజిట్ సీట్లు వస్తాయని ఈనెల 13న ప్రతి ఒక్కరు విధిగా ఓటు హక్కును వినియోగించుకోవాలని కోరారు.

# దేశానికి మోడీ పాలనే శ్రీరామ రక్ష

## బిజెపి జాతీయ ఉపాధ్యక్షురాలు డికె అరుణ



కొడంగల్‌లో మాట్లాడుతున్న బిజెపి జాతీయ ఉపాధ్యక్షురాలు

**కొడంగల్, మే 7, ప్రభాతవార్త:** భారతదేశానికి నరేంద్రమోడీ పాలనే శ్రీరామ రక్ష అని ముచ్చటగా మూడోసారి మోడీ ప్రధాని కావడం ఖాయమని బీజేపీ జాతీయ ఉపాధ్యక్షురాలు, మహబూబ్‌నగర్ పార్లమెంట్ అభ్యర్థి డికె. అరుణ అన్నారు. మంగళవారం రాత్రి కామారెడ్డి, గోషామాల్ బీజేపీ ఎమ్మెల్యేలు వెంకటరమణరెడ్డి, రాజాసింగ్‌లతో కలిసి కొడంగల్‌లో ప్రసంగించారు. హిందూ ధర్మం బతకాలంటే మోడీ మూడోసారి ప్రధాని కావాలని అన్నారు. కేంద్రంలో మోదీ 10 యేళ్ల పాలనలో ఒక్క అవినీతి లేదని, తెలంగాణ అభివృద్ధి కోసం మోదీ అనేక నిధులు మంజూరీ చేస్తున్నారని చెప్పుకొచ్చారు. పీఎం మోడీ చేసిన అభివృద్ధి పనులను చెప్పు గెలిపిస్తే చేసే పనులను చెప్పు ప్రజలను ఓట్లు అడుగుతున్నామని, కాంగ్రేస్ ప్రభుత్వం చేసిన అభివృద్ధి ఏంటో ప్రజలకు వివరిస్తు ఓట్లు అడగాలని డిమాండ్ చేశారు. గతంలో తాను మంత్రిగా ఉన్న సమయంలో కొడంగల్ అభివృద్ధి అనేక నిధులు మంజూరీ చేశానని చెప్పారు. కొడంగల్ ఎవరి జాగిరి కాదని, ఇది మా గడ్డ,, ఇది నా అడ్డా అంటూ ప్రజలు ఎవ్వరు అధైర్యపడవద్దని, అండగా తాను ఉంటానని భరోసా ఇచ్చారు. తమ కుటుంబం 60 ఏళ్లుగా రాజకీయ నేపథ్యం ఉన్న కుటుంబంగా ప్రజలకు సేవ చేస్తున్నామని, తన తండ్రి, సోదరుడు ప్రజా సేవలోనే తూటాలకు బలైయ్యారని గుర్తు చేశారు. ఎంపీగా తనకు అవకాశం కల్పిస్తే జిల్లా అభివృద్ధికి కృషి చేస్తానన్నారు. తాను ఒక మహిళను అని చూడకుండా సీఎం రేవంత్‌రెడ్డి తనపై విమర్శలు చేస్తు మహిళలను కించపరిచేలా మాట్లాడుతున్నడని అన్నారు. ప్రజా సంక్షేమాన్ని విస్మరించడంతోనే బీఆర్ఎస్ అధినేత కేసీఆర్‌ను ప్రజలు ఫాంహౌజ్‌కు పంపారని, రేవంత్‌రెడ్డి అభద్రతా భావంలో నోటికి వచ్చినట్లు మాట్లాడుతున్నాడని, ఇలాగే వ్యవహరిస్తే త్వరలోనే ఆయనకు ప్రజలు బుద్ధి చెప్పడం ఖాయమన్నారు. కాంగ్రేస్ ప్రభుత్వం ఆరు గ్యారెంటీలను అమలు చేశాకే ఓట్లు అడగాలని డిమాండ్ చేశారు. సమావేశంలో బీజేపీ నాయకులు పాల్గొన్నారు.

## వాణిజ్య పన్నుల అధికారుల అధికారాలు కట్

**హైదరాబాద్, మే 7, ప్రభాతవార్త :** జీఎస్టీ (వస్తు సేవల పన్ను) రిఫండ్ విషయంలో జరిగిన అక్రమాలు, అవకతవకల నేపథ్యంలో శాఖ పనితీరును సంస్కరించాలని ఆ శాఖ ఉన్నతాధికారులు భావిస్తున్నారు. ఇందులో భాగంగా కమర్షియల్ టాక్స్ అధికారుల (సిటిఒ)లకు ఉన్న అపరిమిత అధికారాల్లో కోత పెట్టేందుకు నిర్ణయించారు. ప్రధానంగా జీఎస్టీ రిఫండ్‌పై అధికారులకు ఉన్న స్క్రూటినీ పరిమితిని తగ్గించింది.

దీనికి సంబంధించి అంతర్గతంగా నోట్ పంపినట్లు తెలియవచ్చింది. జీఎస్టీ రిఫండ్‌కు సంబంధించి లక్ష రూపాయల ఓపు ఉన్న క్లములను మాత్రమే కమర్షియల్ టాక్స్ అధికారులు పరిశీలించాలని ఆదేశించారు. లక్ష రూపాయల నుండి కోటి రూపాయల వరకూ క్లయిములను పరిష్కరించే బాధ్యతను జాయింట్ కమిషనర్లకు అప్పగించారు. అలాగే కోటి రూపాయలకు పైబడి రిఫండ్ దరఖాస్తుల స్క్రూటినీ కమిషనర్ వద్దకు పంపాలని స్పష్టం చేశారు. ఇందువల్ల జీఎస్టీ రిఫండ్ విషయంలో అక్రమాలు కొంత అయినా తగ్గే అవకాశాలు ఉంటాయని భావిస్తున్నారు.

## సంక్షేమ హాస్టళ్లలో సౌకర్యాలపై సమగ్ర నివేదిక

### రాష్ట్ర ప్రభుత్వానికి హైకోర్టు ఆదేశాలు

**హైదరాబాద్, మే 7, ప్రభాతవార్త :** రాష్ట్రంలోని సంక్షేమ శాఖలకు చెందిన హాస్టళ్లలో విద్యార్థులకు కల్పిస్తున్న సౌకర్యాలపై సమగ్ర నివేదిక ఇవ్వాలని తెలంగాణ హైకోర్టు రాష్ట్ర సర్కార్‌ను ఆదేశించింది. ఈ నివేదికను జూన్ 10వ తేదీ లోగా సమర్పించాలని స్పష్టం చేసింది. సంక్షేమ హాస్టళ్లలో మౌలిక వసతులు సక్రమంగా లేవంటూ దాఖలైన ప్రజా ప్రయోజన వ్యాజ్యంపై హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ అలోక్ అరాధే, జస్టిస్ జే అనిల్ కుమార్ ధర్మాసనం విచారణ జరిపింది. హాస్టళ్లలో కలుషిత ఆహారం తిని 60 రోజుల్లో ముగ్గురు విద్యార్థులు మరణించడంతో పాటు, మరో 100 మంది అనారోగ్యానికి గురయ్యారని పిటీషనర్ల తరపు న్యాయవాది ధర్మాసనం దృష్టికి తీసుకొచ్చారు. రాష్ట్రంలోని 2,800 హాస్టళ్లు, గురుకుల పాఠశాలల్లో 7.58 లక్షల మంది సాంఘిక, గిరిజన, వెనుకబడిన, మైనార్టీ విద్యార్థులు ఉన్నారని తెలిపారు. ఆయా హాస్టళ్లు, పాఠశాలోలన 52 వేల మరుగుదొడ్లు, 30 వేలకు పైగా బాత్‌రూములను ఏర్పాటు చేయాల్సిన అసరం ఉందని వివరించారు. దీనిపై హాస్టళ్లల్లో వసతుల కొరత ఉన్న మాట వాస్తవమేనని రాష్ట్ర ప్రభుత్వం తరపున అదనపు అడ్వకేట్ జనరల్ మహ్మద్ ఇమ్రాన్ ఖాన్ అంగీకరించారు. వేసవి సెలవులు ముగిసే లోగా ఈ సమస్యలను పరిష్కరించేందుకు తగిన చర్యలు తీసుకుంటారని హామీ ఇచ్చారు. దీంతో ధర్మాసనం విచారణను జూన్ 10వ తేదీకి వాయిదా వేసింది.

## ఎడ్ సెట్-2024 దరఖాస్తు గడువు పెంపు

### 10 వరకు అపరాధ రుసుం లేకుండా స్వీకరణ

**హైదరాబాద్, మే 7, ప్రభాతవార్త:** రాష్ట్రంలోని ప్రభుత్వ, ప్రైవేటు బీఈడీ కాలేజీల్లో 2 సంవత్సరాల బిఎడ్ కోర్సుల్లో ప్రవేశాల కోసం నిర్వహించే ఎడ్‌సెట్-2024 దరఖాస్తు గడువును పెంచారు. ఎటువంటి అపరాధరుసుం లేకుండా ఈ నెల 10 వరకు స్వీకరించనున్నారు. ఎడ్‌సెట్-2024 నోటిఫికేషన్‌ను మార్చి 6న జారీ చేశారు. మార్చి 6 నుంచి ఈ నెల 6 వరకు అపరాధ రుసుం లేకుండా ఆన్‌లైన్‌లో దరఖాస్తులను స్వీకరించారు. అభ్యర్థుల నుంచి వచ్చిన వినతుల మేరకు దరఖాస్తు గడువును ఈ నెల 10 వరకు పొడిగించినట్టు ఎడ్‌సెట్-2024 కన్వీనర్ సీనియర్ ప్రొఫెసర్ మృణాళిని మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఎడ్‌సెట్‌ను ఉస్మానియా యూనివర్సిటీ నిర్వహించనుంది. అపరాధ రుసుంతో మే 13 వరకు స్వీకరిస్తారు. మే 23న ఉదయం 10 గంటల నుంచి 12 గంటల వరకు.. మధ్యాహ్నం 2 గంటల నుంచి సాయంత్రం 4 గంటల వరకు రెండు సెషన్‌లలో పరీక్షను నిర్వహించనున్నారు.

## మిర్చికి రికార్డు స్థాయిలో రూ.35 వేలు ధర

**హైదరాబాద్, మే 7, ప్రభాతవార్త:** తెలంగాణలోని వివిధ మార్కెట్లలో దేశీ మిర్చికి రికార్డు స్థాయిలో ధర పలుకుతోంది. ప్రస్తుత ఈ వేసవి సీజనులో ఇంట్లో వాడకంతో పాటు, మామిడి పచ్చళ్ల సీజన్ కావడంతో దేశీ మిర్చికి గిరాకీ ఎక్కువగా ఉంది. ఈ నేపథ్యంలో మిగిలిన మిర్చి రకాల కన్నా యూఎస్ 341 దేశీ మిర్చికి డిమాండ్ పెరిగింది. ఫలితంగా ఏప్రిల్‌మొదటి వారంలో క్వింటాలు 26 వేల రూపాయలు పలికిన మిర్చికి ఇప్పుడు 10 వేల రూపాయలకు పైగా పెరుగుదల చోటు చేసుకుంది. దీంతో ప్రస్తుతం మార్కెట్‌లో క్వింటాలుకు 35 వేల రూపాయలకు పైగా ధరకు వ్యాపారులు కొనుగోలు చేస్తున్నారు. అలాగే తేజ రకం మిర్చి క్వింటాలుకు 17 వేల రూపాయకు పైనే రేటు పలుకుతోంది. అయితే ఇదే సమయంలో సింగిల్ పట్టి మిర్చి రకం ధర మాత్రం భారీగా పతనమైంది. ఏప్రిల్ మొదటి వారంలో సింగిల్ పట్టి మిర్చి క్వింటాల్‌కు 45 వేల రూపాయలు ఉండగా, ప్రస్తుతం దారుణంగా 7 వేల రూపాయల నుండి 5 వేల రూపాయలే పలుకు తోందని రైతులు ఆందోళన చెందుతున్నారు.

# డిమాండ్ మేరకు బీర్ల సరఫరాకు చర్యలు తీసుకోవాలి

## ఎక్సైజ్ కమిషనర్‌కు వైన్‌షాప్ నిర్వాహకుల విజ్ఞప్తి

**హైదరాబాద్, మే 7, ప్రభాతవార్త :** తెలంగాణలో బీరు ప్రియులకు కష్టకాలం వచ్చింది. వేసవి కాలంలో బీర్ల కొరత ఏర్పడటంతో చాలినన్ని బీర్లు దొరకక మద్యం ప్రియులు అసంతృప్తి చెందుతున్నారు. ఎండలు, పెరగడం, ఐపీఎల్, లోక్‌సభ ఎన్నికల నేపథ్యంలో బీర్లకు భారీగా డిమాండ్ ఏర్పడింది. అయితే, డిమాండ్‌కు తగిన విధంగా సప్లై లేకపోవడంతో రాష్ట్రంలోని చాలా చోట్ల వైన్ షాపుల ఎదుట నో స్టాక్ బోర్డులు దర్శనమనిస్తున్నాయి. ఇదే అదనుగా కొన్ని చోట్ల అధిక ధరలకు విక్రయిస్తున్నారు. దీంతో ప్రభుత్వం ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేయాలని మద్యం ప్రియులు కోరుతున్నారు. ఎండాకాలం చల్లని బీరు తాగేందుకు మద్యం ప్రియులు ఎక్కువగా ఆసక్తి చూపిస్తారు. దానికి తోడు ఐపీఎల్ రావడంతో మధ్యాహ్నం నుంచే మ్యాచ్‌లు వీక్షిస్తూ బీర్లు సేవిస్తున్నారు. రాష్ట్రంలో ఉష్ణోగ్రతలు పెరగడం కూడా బీర్లకు డిమాండ్ అధికంగా పెరగడానికి కారణమైంది. బీరు ప్రియుల డిమాండ్ మేరకు సరఫరా లేకపోవడంతో వైన్ షాపుల నిర్వాహకులు నో స్టాక్ బోర్డులు పెడుతున్నారు. స్టాక్ ఎంత వచ్చినా రెండు గంటల్లోపే బీర్లన్నీ అమ్ముడవుతున్నాయని వైన్ షాపుల నిర్వాహకులు పేర్కొంటున్నారు. బీర్లు చల్లగా లేకపోయినా కొనుగోలు చేసి తీసుకుని వెళుతున్నారంటే ఎంత డిమాండ్ ఉందో అర్థం చేసుకోవచ్చు. ఈ నేపథ్యంలో బీర్లు సరిపడా సరఫరా చేసేలా చర్యలు తీసుకోవాలంటూ ఎక్సైజ్ శాఖ కమిషనర్‌ను కలిశారు వైన్ షాపుల నిర్వాహకులు. రోజుకు ఒక్క వైన్ షాపులో కనీసం 1200 నుంచి 1500 ల బీర్లు సరఫరా చేస్తామనీ, కానీ తమకు ఎక్సైజ్ డిపో నుంచి కేవలం 200 నుంచి 240 బీర్లు మాత్రమే సరఫరా అవుతున్నాయని కమిషనర్‌కు తెలిపారు. హైదరాబాద్ నగరంలో ఏడాదికి ఒక్కో వైన్ షాపుకు రూ.కోటి 10 లక్షలు లైసెన్స్ ఫీజు రూపంలో ప్రభుత్వానికి చెల్లిస్తున్నామనీ, బీర్ల సరఫరా లేని కారణంగా తాము నష్టపోవాల్సి వస్తున్నదని పేర్కొన్నారు. బీర్లు ఎక్కువగా ఫిబ్రవరి, మార్చ్, ఏప్రిల్, మే, జూన్ నెలలోనే డిమాండ్ ఉంటుందనీ, ఈ సమయంలో ఎక్సైజ్ శాఖ డిమాండ్ మేరకు సరఫరా చేయకపోవడంతో బీర్లను అమ్మలేకపోతున్నామనీ, డిమాండ్‌కు అనుగుణంగా బీర్ల సరఫరా చేపట్టేలా చర్యలు తీసుకోవాలని ఎక్సైజ్ కమిషనర్‌కు విజ్ఞప్తి చేశారు.



# గ్రామపంచాయతీలకు వచ్చేది కేంద్ర నిధులే

### మహిళలకు 30శాతం రిజర్వేషన్ కల్పించిన ప్రభుత్వం బిజెపి

### రాష్ట్రంలో ఆరు గ్యారంటీలు అటకెక్కాయి

### బిఆర్ఎస్ పార్టీ ఖాళీ.. మూడోసారి మోడీ ప్రధాని కావడం ఖాయం

### రాజస్థాన్ ముఖ్యమంత్రి భజన్‌లాల్ శర్మ

**కోదాడ రూరల్, ప్రభాతవార్త :** రాష్ట్రాలలో గ్రామపంచాయతీలకు వచ్చే నిధులన్ని కేంద్ర ప్రభుత్వ నిధులే .. ఆ నిధులను సద్వినియోగం చేసుకుంటూ వేరే పార్టీలు మేము నిధులు కేటాయిస్తున్నామని మాయమాటలు చెప్పుకుంటూ పబ్బం గడుపుతున్నారని రాజస్థాన్ ముఖ్యమంత్రి భజన్‌లాల్ శర్మ అన్నారు. కోదాడ పట్టణంలోని బీజేపీ జన జాతర సభ సూర్యాపేట జిల్లా అధ్యక్షుడు బొబ్బ భాగ్యరెడ్డి అధ్యక్షతన నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా రాజస్థాన్ ముఖ్యమంత్రి భజన్‌లాల్ శర్మ, నల్లగొండ ఎంపీ అభ్యర్థి శానంపూడి సైదిరెడ్డి, చౌడ శ్రీనివాసరెడ్డి, సంకినేని వెంకటేశ్వరరావు, మల్లెబోయిన అంజి యాదవులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా భజన్‌లాల్‌శర్మ మాట్లాడుతూ ... గత పది సంవత్సరాల నుంచి కేంద్రంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు కానీ, ఉగ్రవాదుల అరాచకాలు గాని జరగట్లేదంటే కేవలం నరేంద్రమోడీ నాయకత్వం అని అన్నారు. రాష్ట్రాలలో గ్రామాలు అబివృద్ధి చెందుతున్నాయి అంటే కేంద్ర ప్రభుత్వం నిధులే కారణమని ఆయన అన్నారు. బీజేపీ వస్తే రాజ్యాంగాన్ని మారుస్తారని ప్రచారం చేస్తున్న కాంగ్రెస్ వారికి ఈ సభ వేదికగా నేను చెప్పేది ఒక్కటే నరేంద్రమోడీ రాజ్యాంగ బద్ధంగా పరిపాలన చేస్తున్నాడని అన్నారు. రాష్ట్రంలో ఆరు గ్యారెంటీలు అటకెక్కినాయని, రైతులు ఆర్థికంగా ఇబ్బంది పడుతున్నారని, అయినా సరే పట్టించుకోకుండా వారికి ఓట్లే ముఖ్యం అనుకుంటూ ప్రచారాలు నిర్వహిస్తున్నారని అన్నారు. అనంతరం బీజేపీ ఎంపీ అభ్యర్థి శానంపూడి సైదిరెడ్డి మాట్లాడుతూ .. తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం మహిళలకు రూ.2500లు ఇస్తానని ఇవ్వకుండా మహిళలను మోసం చేసిందని అన్నారు. కౌలు రైతులకు పైసలు ఇస్తా అని రాష్ట్ర ప్రభుత్వం మోసం చేసిందని అన్నారు నన్ను నల్గొండ పార్లమెంట్ బీజేపీ అభ్యర్థిగా గెలిపిస్తే హైద్రాబాద్ టూ విజయవాడ ఫాస్ట్ ట్రైన్ రైలు మార్గం నరేంద్రమోడీ నాయకత్వంలో వేయిస్తానని అన్నారు. కేంద్రంలో బీజేపీకు 400ల సీట్లతో మూడోసారి నరేంద్రమోడీ ప్రధానమంత్రి అవుతాడని అన్నారు. హుజూర్‌నగర్ కోదాడ నియోజకవర్గం కేంద్ర ప్రభుత్వం నిధులతో అభివృద్ధి చేస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో చికోటి ప్రవీణ్‌కుమార్, కనగాల నారాయణ, శ్రీలతరెడ్డి, బొలిశెట్టి కృష్ణయ్య, నూనె సులోచన, యాద రమేష్, కోట కొమ్ముల భాగ్యమ్మ తదితరులు పాల్గొన్నారు.

# నోటికాడి ముద్దను లాగేసి అన్నదాతల నోట్లో మట్టికొట్టింది

### బిజెపిపై మంత్రి జూపల్లి కృష్ణారావు ఆగ్రహం

**హైదరాబాద్, మే 7, ప్రభాతవార్త :** తెల్లారితే రైతుల ఖాతాల్లో పంట పెట్టుబడి సాయం జమ అవుతుందనగా నోటికాడి బుక్కను బీజేపీ లాగేసిందని రాష్ట్ర టూరిజం, పర్యాటక, ఎక్సైజ్ శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు ఆగ్రహం వ్యక్తం చేశారు. రైతు భరోసాను నిలిపివేయాలని ఎన్నికల సంఘానికి ఆ పార్టీ నేతలు లేఖ రాయడం శోచనీయమని మండిపడ్డారు. ఈమేరకు మంగళవారం మీడికు విడుదల చేసిన ప్రకటనలో రైతు భరోసా డబ్బులు రైతుల ఖాతాల్లో జమ చేసేందుకు ప్రభుత్వం అన్ని ఏర్పాట్లు చేసిందనీ, మరికొన్ని గంటల్లో రైతుల ఖాతాల్లో పడతాయనగా బీజేపీ అడ్డుకున్నదని విమర్శించారు. పెట్టుబడి సాయంపై బీజేపీ సైంధవుడి పాత్రను పోషించి పుట్టెడు ఆశలు పెట్టుకున్న రైతుల నోట్లో మట్టి కొట్టిందని పేర్కొన్నారు. ఎన్నికల వేళ రైతన్నలు అప్రమత్తంగా ఉండాల్సిన అవసరం ఉందనీ, రైతులకు మేలు చేసే పార్టీ ఏదో కీడు చేసే పార్టీ ఏదో గ్రహించాలని సూచించారు. రైతు భరోసాపై బీజేపీ, బీఆర్ఎస్ నాయకులు కుట్ర రాజకీయాలు చేశారనీ, రైతుల కష్టనష్టాలతో పట్టింపు లేకుండా రాజకీయ స్వలాభం కోసం నీచంగా వ్యవహరించారని దుయ్యబట్టారు. ఈ నేపథ్యంలో ఏ పార్టీ తమకు అండగా ఉంటుందో గుర్తెరిగి ముందుకు సాగాలన్నారు. ఈ అంశాన్ని రాజకీయ కోణంలో కాకుండా రైతుల కోణంలో ఆలోచించి రైతు భరోసా పంపిణీకి అనుమతిని పునరుద్ధరించాలని ఈ సందర్భంగా మంత్రి జూపల్లి కృష్ణారావు ఎన్నికల సంఘాన్ని కోరారు.

# నిత్యావసరాల ధరలకు అనుగుణంగా కనీస వేతనం ఉండాలి

### రూ. 30,000.. 30 శాతం ఫిట్‌మెంట్ ఇవ్వాలి: టిఎస్ యుటిఎఫ్

### రూ. 35,000.. 50 శాతం ఫిట్‌మెంట్ ఇవ్వాలి: పిఆర్‌టియు టిఎస్

### జూలై 1, 2023 నుంచే అమలుచేయాలి

### పిఆర్సీ ఛైర్మన్‌కు ఉద్యోగ, ఉపాధ్యాయ సంఘాల విజ్ఞప్తి

**హైదరాబాద్, మే 7, ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్రంలో నిత్యవసర ధరలకు అనుగుణంగా కనీస వేతనం ఉండేలా చర్యలు తీసుకోవాలని పీఆర్సీ ఛైర్మన్‌కి ఉద్యోగ, ఉపాధ్యా సంఘాలు విజ్ఞప్తి చేశాయి. రాష్ట్ర జీఎస్‌డీపీ అభివృద్ధికి అనుగుణంగా వేతనాలు ఉండాలని.. కనీస వేతనం రూ. 30వేలుగా నిర్ణయించాలని టీఎస్ యూటీఎఫ్ నేతలు మంగళవారం పీఆర్సీ ఛైర్మన్‌కి విజ్ఞప్తి చేశారు. ఫిట్‌మెంట్ 30 శాతం ఇవ్వాలని, ఆర్థికలాభం జులై 1, 2023 నుంచి నిర్ణయించాలని సంఘం రాష్ట్ర అధ్యక్షులు జంగయ్య, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చావ రవి పీఆర్సీ ఛైర్మన్‌కి విజ్ఞప్తి చేశారు. రాష్ట్రంలోని ఉపాధ్యాయులకు కనీస వేతనం రూ. 35,00గా నిర్ణయించాలని.. అలాగే 50 శాతం ఫిట్‌మెంట్‌తో పీఆర్సీని అమలు చేయాలని, పీఆర్సీని జులై 1, 2023 నుంచే అమలు చేసేలా చర్యలు తీసుకోవాలని పీఆర్‌టీయూ టీఎస్ రాష్ట్ర అధ్యక్షులు పింగిలి శ్రీపాలన రెడ్డి, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బీరెల్లి కమలాకర్ రావు, ఉపాధ్యాయ ఎమ్మెల్సీ కూర రఘోత్తమ్ రెడ్డిలు కలిశారు. సీపీఎస్ విధానాన్ని రద్దు చేసి, పాత పెన్షన్ విధానాన్ని అమలు చేయాలని కోరారు. 5,10,15,20,25 సంతవ్సరాలకు అప్రయత్న పదోన్నతి ఇంక్రిమెంట్ ఇవ్వాలని కోరారు. సీపీఎస్‌ని రద్దు చేసి పాత పెన్షన్ విధానాన్ని అమలు చేయాలన కోరారు. కనీసం వేతనం రూ. 32,000 ఉండాలని.. 40 శాతం ఫిట్‌మెంట్ ఇవ్వాలని ఎస్‌టీయూ టీఎస్ రాష్ట్ర అధ్యక్షులు ఎం పర్వతరెడ్డి, రాష్ట్రన ప్రధాన కార్యదర్శి జి సందానందం గౌడ్ పీఆర్సీ ఛైర్మన్‌కి విజ్ఞప్తి చేశారు. సీపీఎస్ విధానాన్ని రద్దు చేసి పాత పెన్షన్ విధానాన్ని అమలు చేయాలన్నారు. వార్షిక ఇంక్రీమెంట్ రేట్ 2.62 శాతం నుంచి 3 శాతం ఉండేలా చూడాలని కోరారు. రూ. 35,000 కనీస వేతనం ఇవ్వాలని.. 51 శాతం ఫిట్‌మెంట్ ఇవ్వాలని కోరుతూ టీఎన్‌జీవో కేంద్ర సంఘం ప్రధాన కార్యదర్శి మారం జగదీశ్వర్, అసోసియేట్ అధ్యక్షులు కస్తూరి వెంకట్ పీఆర్సీ ఛైర్మన్‌ని కోరారు. 2వ పీఆర్సీని జులై 1, 2023 నుంచే అమలు చేయాలని, సీపీఎస్ విధానాన్ని రద్దు చేసి.. పాత పెన్షన్ విధానాన్ని కొనసాగించాలని కోరారు.

# హైదరాబాద్ కేంద్రపాలిత ప్రాంతం ఆలోచన లేదు

### కాంగ్రెస్ హామీలు నెరవేరాలంటే ఐదు రాష్ట్రాల బడ్జెట్ అవసరం

### తెలంగాణలో అత్యధిక స్థానాలు గెలవనున్న బిజెపి

### మాజీ గవర్నర్ తమిళిసై సౌందరరాజన్ వ్యాఖ్యలు

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, మే 7:** హైదరాబాద్‌ను కేంద్ర పాలిత ప్రాంతంగా చేయవచ్చుననే ప్రచారంపై తెలంగాణ మాజీ గవర్నర్, బిజెపి నేత తమిళిసై సౌందరరాజన్ స్పందించారు. మంగళవారం ఆమె హైదరాబాద్‌లో మీడియాతో మాట్లాడుతూ.... హైదరాబాద్‌ను కేంద్ర పాలిత ప్రాంతంగా చేసే ఆలోచన లేదని స్పష్టం చేశారు. బిజెపిపై కెటిఆర్ అసత్య ఆరోపణలు చేస్తున్నారని మండిపడ్డారు. తాను చెన్నై సౌత్ నుంచి తప్పకుండా గెలుస్తానని ధీమా వ్యక్తం చేశారు. తమిళనాడులో బూత్ స్థాయి నుంచి పార్టీని బలోపేతం చేశామన్నారు. తెలంగాణలో తాము అత్యధిక లోక్‌సభ స్థానాలు గెలుస్తామన్నారు. తెలంగాణ ప్రజలతో తనకు మంచి సంబంధాలు ఉన్నాయని అన్నారు. ప్రధాని మోడీ తెలంగాణలో 22సార్లు పర్యటించారని, ఎక్కువగా అభివృద్ధి పనులు ప్రారంభోత్సవాలకే హాజరైనట్లు చెప్పారు. ప్రధానంగా కాంగ్రెస్, బిజెపి మధ్యనే పోటీ నెలకొందన్నారు. కొన్ని చోట్ల మాత్రమే బిఆర్ఎస్‌తో పోటీ ఉందన్నారు. బిఆర్ఎస్ చాలా బలహీనపడిందన్నారు. వారు అధికారంలో ఉన్నప్పుడు ప్రధాని మోడీ పర్యటనకు కూడా డుమ్మా కొట్టారని గుర్తు చేశారు. గవర్నర్ కార్యాలయానికి మర్యాద ఇవ్వలేదన్నారు. తెలంగాణలో కాంగ్రెస్ ఇచ్చిన హామీలు చేయాలంటే ఐదు రాష్ట్రాల బడ్జెట్ అవసరమని విమర్శించారు. ముఖ్యంగా ప్రతి మహిళకు రూ.2500 హామీ అమలు చేయడం కష్టమన్నారు. వృద్ధులకు రూ.4వేల పెన్షన్, విద్యార్థినులకు స్కూటీ వంటి హామీలు అమలు చేయాల్సి ఉందన్నారు. కాంగ్రెస్ పార్టీకి అధికారంలోకి కాకముందే తెలంగాణ ఆర్థిక పరిస్థితి తెలుసునని అయినప్పటికీ హామీలు ఇచ్చారన్నారు. ప్రజలకు మోసపూరిత హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చారని ఆరోపించారు. ఎకరాకు రూ.15వేల రైతు భరోసా అమలు కావాల్సి ఉందన్నారు. రిజర్వేషన్లు ఎత్తేస్తారని రాహుల్‌గాంధీ అసత్య ప్రచారం చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. రాష్ట్ర ఆర్థిక పరిస్థితి తెలిసి కూడా కాంగ్రెస్ హామీలు ఇచ్చిందన్నారు.

## రూ.54 కోట్లు చెల్లించండి

### ఎక్సైజ్ శాఖకు వాణిజ్య పన్నుల శాఖ నోటీసులు

**హైదరాబాద్, మే 7, ప్రభాతవార్త :** వ్యాట్, జీఎస్టీ చెల్లింపుల విషయంలో పన్నుల ఎగవేతకు పాల్పడుతున్నదన్న అభియోగంతో ఎక్సైజ్ శాఖకు వాణిజ్య పన్నుల శాఖ నోటీసులు ఇవ్వడంతో వివాదం రోజురోజుకూ పెరుగుతోంది. తాజాగా హాలోగ్రామ్‌ల అమ్మకాలపై రూ.54 కోట్ల జీఎస్టీ చెల్లించాలని నోటీసులు ఇవ్వడం రెండు శాఖల మధ్య అంతరాన్ని మరింత పెంచినట్లయింది. 2023 24 ఆర్థిక సంవత్సరంలో మద్యం అమ్మకాలపై ఆశించిన మేర వ్యాట్ రాలేదని ఇటీవల వ్యాట్, జీఎస్టీ రాబడులపై అధికారులతో నిర్వహించిన సమీక్షా సమావేశంలో ఆ శాఖ కమిషనర్ టికె శ్రీదేవి గుర్తించారు. దీంతో ఎక్సైజ్ అకాడమీలో కొనసాగుతున్న హాలోగ్రామ్‌ల తయారీ, డిస్టిలరీలు, బ్రీవరీలు, డిపోలకు వేసిన అమ్మకాలపై జీఎస్టీ చెల్లించాలంటూ ఎక్సైజ్ శాఖకు జారీ చేసిన నోటీసులో వాణిజ్య శాఖ అధికారులు స్పష్టం చేశారు. 2017 నుంచి 2024 వరకు జరిగిన హాలోగ్రామ్, మద్యంల విక్రయాలకు సంబంధించి వ్యాట్, జీఎస్టీ చెల్లించలేదని ఆ నోటీసులో పేర్కొన్నారు. ఒక్కో హాలోగ్రామ్ 30 పైసల చొప్పున అమ్మకాలు చేసినట్లు నోటీసులో పేర్కొన్న వాణిజ్య పన్నుల శాఖ నిర్దేశించిన జీఎస్టీ చెల్లించకుంటే చర్యలు తీసుకుంటామని స్పష్టం చేసింది. అయితే, నోటీసుల్లో పేర్కొన్నట్లు వాణిజ్య పన్నుల శాఖకు ఎక్సైజ్ శాఖ రూ.54,53 కోట్లు చెల్లిస్తే అందులో సగం రూ.27 కోట్లు జీఎస్టీ కింద కేంద్రానికి పోతుంది. ఈ విషయాన్ని గమనించిన రాష్ట్ర ప్రభుత్వం వాణిజ్య పన్నుల శాఖ తీసుకున్న నిర్ణయంపై పునరాలోచించడంతో పాటు ప్రభుత్వ ఖజానాకు చిల్లు పడకుండ ముందుకు సాగాలని ఆలోచిస్తున్నట్లు తెలుస్తోంది.

## రైతు భరోసా డబ్బులు నిలిపివేయడం బిజెపి, బిఆర్ఎస్ కుట్ర : మంత్రి పొన్నం

**హైదరాబాద్, మే 7, ప్రభాతవార్త:** కాంగ్రెస్ ప్రభుత్వం రైతు భరోసా నిధులతో రైతులను ఆదుకోవాలని చూస్తుంటే బీజేపీ, బీఆర్ఎస్ పార్టీలు ఓర్వలేక పోతున్నాయని రాష్ట్ర బీసీ సంక్షేమ, రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ విమర్శించారు. ఒక్క రోజులోనే రూ.900 కోట్లు జమ చేస్తే ఎన్నికల కమిషన్‌కు ఫిర్యాదు చేసి నిలిపివేయించాయని ఆరోపించారు. ఈ మేరకు మంగళవారం ఇక్కడ మీడియాకు విడుదల చేసిన ప్రకటనలో ఎన్నికల వరకు రైతు భరోసా నిధులు జమ చేయడం నిలిపివేయాలని ఎన్నికల కమిషన్ ఆదేశించిన నేపథ్యంలో రైతుల ఖాతాలో డబ్బులు జయ చేయలేని పరిస్థితి ఏర్పడిందని తెలిపారు. రైతులందరికీ రైతు భరోసా నిధులు ఇవ్వాలని ప్రభుత్వం భావిస్తుంటే ప్రతిపక్షాలు అడ్డుకుంటున్నాయని మండిపడ్డారు. ఇది రైతుల పట్ల బీజేపీ, బీఆర్ఎస్‌లకు ఉన్న కపట ప్రేమ అని రైతులంతా రైతు భరోసా నిధులు జమ కాకుండా చేసిన బీజేపీ, బీఆర్ఎస్‌లను నిలదీయాలని, దీనిని రాష్ట్రంలోని రైతులంతా గమనించాలని పిలుపునిచ్చారు.

# ఖమ్మంలో హీరో వెంకటేష్ రోడ్‌షో

### హస్తం గుర్తుకు ఓటేసి రఘురామిరెడ్డిని గెలిపించాలి: ఓటర్లకు పిలుపు



**ఖమ్మం, ప్రభాతవార్త:** ఖమ్మం పార్లమెంట్ కాంగ్రెస్ అభ్యర్థి రామసహాయం రఘురాంరెడ్డి విజయాన్ని కాంక్షిస్తూ ప్రముఖ సినీ హీరో విక్టరీ వెంకటేష్ ఓటర్లకు పిలుపునిచ్చారు. తన వియ్యంకుడు ఖమ్మం పార్లమెంట్ కాంగ్రెస్ అభ్యర్థి రామసహాయం రఘురాంరెడ్డి గెలుపుకోసం వెంకటేష్ ఎన్నికల ప్రచారంలో పాల్గొని ఖమ్మంలో మంగళవారం రోడ్‌షో నిర్వహించారు. ఖమ్మం మయూరి సెంటర్ నుంచి ప్రారంభమైన ఈ రోడ్‌షో పాత బస్టాండ్ మీదుగా వైరా రోడ్ జెడ్పీ సెంటర్, ఇల్లందు క్రాస్‌రోడ్ మీదుగా కొనసాగింది. జెడ్పి సెంటర్, ఇల్లందు క్రాస్ రోడ్డు వద్ద జరిగిన కార్నర్ మీటింగ్‌లో వెంకటేష్ మాట్లాడారు. సింగిల్ హ్యాండ్ రఘురాంరెడ్డి అంటూ అభిమానులను, ఓటర్లను హుషారెత్తించారు. గణేష్ సినిమాలో ప్రదర్శించిన సన్నివేశాలను కొన్ని ఆయన అభిమానులతో సింగిల్ హ్యాండ్ గణేష్ అంటూ అభిమానుల్లో హుషారు రేకెత్తించారు. హస్తం గుర్తుకు ఓటు వేయాలని రామసహాయం రఘురాంరెడ్డిని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. బ్యాలెట్ పేపర్‌లోని 3వ నెంబర్‌పై ఉన్న హస్తం గుర్తుపై ఓటు వేసి కాంగ్రెస్‌ను గెలిపించాలని కోరారు. ఈ రోడ్‌షోకు అడుగడుగునా జనం నీరాజనాలు పలికారు. కార్యకర్తలు, అభిమానులు డాన్సులతో హోరెత్తించారు. రోడ్డుకు ఇరువైపులా భవనాలపై ప్రజలు భారీగా ఉండి తన అభిమాన నటుడు వెంకటేష్‌ను చూసేందుకు పెద్ద ఎత్తున తరలివచ్చారు. ఎటువంటి ఆవాంతరాలు తలెత్తకుండా ఖమ్మం పోలీసులు ముందస్తుగా పటిష్టమైన పోలీస్ బందోబస్తును ఏర్పాటు చేశారు. ఈ రోడ్‌షోలో రాష్ట్ర రెవిన్యూ, సమాచారశాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి, ఖమ్మం పార్లమెంట్ అభ్యర్థి రామ సహాయం రఘురాంరెడ్డి, రాజ్యసభ సభ్యురాలు రేణుకా చౌదరి, మాజీ ఎమ్మెల్సీ బాలసాని లక్ష్మీనారాయణ, రాష్ట్ర మంత్రి తుమ్మల నాగేశ్వరరావు తనయుడు తుమ్మల యుగంధర్, కార్పొరేటర్లు కమర్తపు మురళి, కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు పువ్వాళ్ల దుర్గా ప్రసాద్, నగర అధ్యక్షులు జావెద్, సిపిఐ, సిపియం పార్టీలకు చెందిన నేతలు పలువురు మహిళ నాయకురాలు పాల్గొన్నారు.



# వ్యాక్స్‌కి ముందూ వెనకా..

ఆరోగ్యానికీ, అందానికీ, చక్కటి జీవనశైలికీ వ్యాయామం అవసరం. అయితేకొందరు మహిళలు.. ఇంటి పనులూ, బాధ్యతలతోనే సమయం అంతా అయిపోతుంది. వర్కవుట్లు చేసే తీరిక మాకెక్కడిది అంటారు. వ్యాయామం అనగానే జిమ్‌కో, యోగా తరగతులకో వెళ్లనక్కర్లేదు. సులువుగా ఇంట్లోనే చేయగలిగే కొన్ని కసరత్తులు ఉన్నాయి. వాటిని మీ రోజువారీ పనులతోనే పూర్తి చేయొచ్చు. అదెలాగంటారా?

♦ ఇంటిని ఎంత శుభ్రంగా ఉంచినా.. ఎక్కడో ఒక చోట సర్దాల్సినవి కనిపిస్తూనే ఉంటాయి. పండగలు, ప్రత్యేక సందర్భాలూ తరచూ వస్తూనే ఉంటాయి. వీటికోసం ఓ రోజు ప్రత్యేకంగా పెట్టుకునే బదులు.. రోజూ కాసేపు ఇందుకోసం సమయం కేటాయించండి. పైనున్న అరల్లోని వస్తువుల్ని తుడిచి పెట్టడానికి కుర్చీలెక్కొద్దు. కాలి మునివేళ్లపై నిలబడి చేతులు పైకెత్తి అల్మరాలను శుభ్రపరచండి. ఇలా పది నుంచి పదిహేను నిమిషాల పాటు సమయాన్ని దీనికోసం కేటాయించుకోండి. ఇలా చేస్తే శరీరానికి ఫ్లెకిసబిలిటీ అలవడటంతోపాటు మీ షెల్ఫ్‌లు బద్దికగా కనిపిస్తాయి. ఒకేసారి రెండింటికీ పరిష్కారం లభిస్తుంది.

♦. నీళ్లను రెండు లీటర్ల సీసాలో పోసి రోజూ ఉదయం ఓసారి, సాయంత్రం ఓసారి వాటిని అరచేతిలో పెట్టుకుని మిద్దెమీదకు తీసురకెళ్లండి. అక్కడ మొక్కలకు పోయండి. ఇలా రెండు మూడుసార్లు పైకీ, కిందకీ ఎక్కి దిగడం వల్ల కాలి కండరాలు దృఢంగా మారడమే కాదు. నీళ్ల బరువుకి చేతులూ టోన్ అవుతాయి.

♦ గంటలు గంటలు ఫోన్‌లు, ఛాటింగ్‌లు, నెట్ బ్రౌజింగ్ మనలో చాలామందే చేస్తుంటారు. మరి ఇలాంటప్పుడు పడుకుని, కూర్చుని మాట్లాడొద్దు. వీలైనంతవరకూ అటూ ఇటూ నాలుగు అడుగులు వేస్తే మంచిది అతిగా టివి చూస్తే ఊబకాయం పెరుగుతుందని అనేక అధ్యయనాలు ఇప్పటికే వెల్లడించాయి. దీనికి కారణం కదలకుండా కూర్చోవడం, అందులో లీనమై అధికంగా తినడం వంటివే. మరి అలా కాకూడదనుకుంటే ఓ పనిచేయండి. ఈ సారి టీవి చూసేటప్పుడు చేతిలో రిమోట్ లేకుండా చూసుకోండి. దాంతో ఛానెల్ మార్చాలనుకున్నప్పుడల్లా లేచి నాలుగడుగులు వేస్తారు. అలానే మీకు దగ్గర్లో నీళ్ల సీసాను పెట్టుకుంటే తినడానికి బదులు నీళ్లు తాగడానికి ఎక్కువ ప్రాధాన్యం ఇస్తారు.

♦ రోజూ ఉదయాన్నే పళ్లు తోమిన తరవాత అద్దంలో చూస్తూ పెద్దగా నవ్వండి. నిటారుగా నిలబడి వెనక్కి తలను వంచి ఇంటి పైకప్పును చూస్తూ ఓ పదిసార్లు పెద్దగా నోరు తెరవడం, మూయడం చేస్తుండాలి. దీని వల్ల డబుల్‌చిన్ సమస్యలు దూరమవుతుంది. మెడనొప్పులు, స్పాండిలైటిస్ సమస్యలు ఉన్నవారు దీనికి దూరంగా ఉండటం మంచిదే. □

# పురాతన నైపుణ్యాలను తరువాతి తరాలకు..

సాంకేతికత లేదు.. పెద్ద పనిముట్లూ లేవు అయినా మన పూర్వికులు పట్టిష్టమైన నిర్మాణాలెన్నో చేపట్టారు. అవి ఇప్పటికీ ప్రపంచాన్ని ఆశ్చర్యానికి గురిచేస్తూనే ఉన్నాయి. వాళ్ల నైపుణ్యం, ప్రతిభ.. రాబోయే తరాలకు పరిచయం చేయాలి కదా.. అంటూ ఆ బాధ్యతని తమ భుజాలకెత్తు కున్నారు 'ఎడా' సభ్యులు. ఈ క్రమంలో అంతర్జాతీ పురస్కారాలనీ అందుకున్నారు ఇంతకీ వీళ్లెవరు అంటే..

స్వాతి సుబ్రహ్మణ్యం, సవితా రాజన్, రితూ సారా థామస్.. ఆర్కిటెక్ట్‌లు. వీళ్లది కేరళ ఢిల్లీలోని స్కూల్ ఆఫ్ ప్లానింగ్ అండ్ ఆర్కిటెక్చర్‌లో కలిసి పిజి చేశారు. అది 2017.. ఆర్కిటెక్ట్‌లంటే కొత్త నిర్మాణాలపైనే ఎందుకు దృష్టి పెట్టాలి? అందరికంటే భిన్నంగా ఎందుకు ప్రయత్నించకూడదు అని ఆలోచించారట ఈ ముగ్గురమ్మాయిలు. ఒకసారి ఏదో టూర్‌లో భాగంగా ఉత్తర భారతదేశంలో వెళ్లారు. అక్కడ పురాతన కట్టడాలు, ఆలయాలు వాళ్లని ఆకర్షించాయి. మన దక్షిణ భారతదేశంలో ముఖ్యం కేరళలో ఇలాంటివి ఎందుకు చాలా తక్కువ అనే ఆలోచన వచ్చింది. పరిశోధిస్తే.. అవి జీర్ణమయ్యే స్థితికి రాగానే పడేసి, కొత్తవి కడుతున్నారిని తెలిసింది. అప్పుడే మేము కన్జర్వేషన్ ఆర్కిటెక్ట్‌లం అవ్వాలని నిర్ణయించుకున్నాం. దాని ఫలితమే 'ఎడా' అంటే దారమని అర్థం. పురాతన నైపుణ్యాలను తరవాతి తరాలకు జోడించడం మా లక్ష్యమని అర్థమొచ్చేలా ఆ పేరు పెట్టాం అంటారీ 30 ఏళ్ల యువతులు. పురాతన కట్టడాల సంరక్షణ, కూలిపోయే స్థితికి చేరిన వాటిని పునరుద్ధరించడం, వాటి డాక్యుమెంటేషన్ వంటివి వీరి నిధులు.





స్వాతి, సవిత, రితూ

**భయమేసింది...** తొలి ప్రాజెక్టుగా ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఆర్కిటెక్ట్స్ ఆధ్వర్యంలోని 'రివైవింగ్ కోజికోడ్'లో భాగమయ్యారు. అక్కడ ఒక నేత ఫ్యాక్టరీని పునరుద్ధరించడంలో భాగస్వాములై అవార్డునీ అందుకున్నారు. తరవాత సంస్కృతి వారసత్వాన్ని కాపాడటంపై పనిచేస్తున్న 'ఆర్కైవల్ అండ్ రీసెర్చ్ ప్రాజెక్టు'తో కలిసి మరిన్ని ప్రాజెక్టులు చేసి, గుర్తింపు తెచ్చుకున్నారు. ఈ సంస్థ ద్వారానే ఈ స్నేహ త్రయానికి 400 ఏళ్ల క్రితం నాటి కర్నికారా మండపం కోసం సొంతంగా పనిచేసే అవకాశం వచ్చింది. అది కోజికోడ్‌లోని భగవతి ఆలయ ప్రాంగణంలోని మండపం. ఏళ్ల చరిత్ర, ప్రకృతి ఒడిలో దాగున్న ఆ ఆలయం కోసం పనిచేయడానికి ఎంతో ఉత్సాహంగా వెళ్లాం. తీరా చూస్తే మండపం పూర్తిగా పాడైంది. అలా కదిలించినా పడిపోయేలా ఉంది. నిజానికి దీనినన చూడగానే చేయగలమా అన్న భయం వేసింది. కానీ 16 స్థంబాలతో వికసించిన పద్మంలా ఉన్న ఆ నిర్మాణం మమ్మల్ని ఆకట్టుకుంది. అందుకే దాన్ని కూల్చి ఆధునిక విధానంలో కట్టాలనుకుంటున్న గుడి ధర్మకర్తలు, స్థానిక ప్రజలతో మాట్లాడాం. తిరిగి అదే రూపు తీసుకొచ్చేలా ఒప్పించామంటారీ యువతులు.

**మహిళలు కాబట్టే..** తరవాత దానికయ్యే ఖర్చు రూపంలో సమస్య ఎదురైంది. ఆ మండపం తయారైంది టేకుతో! అంత ఎద్ద మండపాన్ని తిరిగి తీర్చిదిద్దాలంటే చాలా ఖర్చు అవుతుంది. దీంతో ప్రత్యామ్నాయాలపై దృష్టిపెట్టారు. ఆ కలప త్వరగా పాడవకుండా ఆయుర్వేదమూలికలతో చేసిన హార్నిష్ ఉపయోగించారు. సహజ రంగులు, పెంకులు, మట్టితో పూర్వ పద్ధతులను ఉపయోగించి మూడు నెలల్లో మండపాన్ని సిద్ధం చేసి, స్థానికుల మనసులు గెలుచుకున్నారు. నిజానికి ఊళ్లోవాళ్లు తోచిన సాయం చేస్తూ వచ్చారు. మాది అనుకుని సాయం చేశారు కాబట్టే, ఇంత వేగంగా పూర్తిచేయగలిగాం. ఇప్పుడక్కడ తిరిగి హోమాలు, పూజలు జరుగుతున్నాయని సంబరంగా చెబుతున్నారీ అమ్మాయిలు. శతాబ్దాల చరిత్రగల పురాతన కట్టడాన్ని పునరుద్ధరించినందుకు యునెస్కో అవార్డునీ గెలుచుకున్నారు. ఇందుకోసం 8 దేశాల్లోని 48 ప్రాజెక్టులతో పోటీపడ్డారు. ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఆర్కిటెక్ట్స్ నుంచి గోల్డెన్ లీఫ్‌తోపాటు ఇటలీలోని ఫెరారా యూనివర్సిటీ గుర్తింపు సహా పురస్కారాలెన్నో వరించాయి. అన్నట్టూ.. కర్నికారా మండపం కోసం పనిచేసిన ఆర్కిటెక్ట్‌లు, ధర్మకర్తలు, పనివారిలో చాలావరకూ మహిళలే. అందుకే కలిసి సాగడం సులువైందంటున్నారు. తాజా ప్రాజెక్టు విజయవంతం అవడంతో ఉత్సాహంగా మరికొన్ని పురాతన కట్టడాలపై దృష్టిపెట్టిన వీళ్ల ప్రయత్నం అభినందనీయమే కదూ! □

ఎన్నో ఆశలతో వివాహ బంధంలోకి అడుగులు పెడుతుంటాం. ఈ ప్రేమ దీర్ఘకాలం కొనసాగాలంటే దంపతులు ఇరువురూపదేపదే ప్రేమలో పడాలంటున్నాయి అధ్యయనాలు. ప్రేమ ఉంది కదా అందుకే కదా కలిసి ఉంటున్నాం అనుకుంటున్నారా? కానీ బంధం బలపడాలంటే ఇదనదరి మధ్యా ప్రేమ

# దాంపత్యానికి నాలుగు స్తంభాలు !



మూలస్తంభంగా ఉండాలంటున్నారు నిపుణులు.

**.కమ్యూనికేషన్..**భార్యాభర్తల మధ్య కమ్యూని కేషన్ ప్రాణ వాయువు లాంటిది. ఇది లేకుండా జీవించడం ఎంత కష్టమో, దాంపత్యంలో భావ వ్యక్తీకరణ లేకపోతే బంధం బీటలు వారుతుంది. ఇలా కాకూడదంటే భాగస్వామి ఆలోచనలనూ, భావాలనూ స్వేచ్ఛగా వ్యక్తరిచేలా మనం మసలుకోవాలి. మా వారంటే నాకు చాలా ఇష్టం, గౌరవం ఉందంటే సరిపోదు. ఎప్పుడైనా ఆనతో చెప్పారా! బంధంలో ఏ విష యాన్ని అయినా స్వేచ్ఛగా పంచుకున్నప్పుడు మాత్రమే దాంపత్య జీవితం కలకాలం సాఫీగా సాగుతుంది. అంతేకాదు ఈ రోజు వంట బాగుందనో, లేక ఎందుకు అసటగా కనిపిస్తున్నావ్ ఏమైంది అనే చిన్న పలకరింపు ఆమెకెంతో ఊరటనిస్తుంది.

**తగ్గిచూడండి..** ఆలుమగలన్నాక చిన్నాచితకా గొడవలు రావడం సహజమే. ఆ సమయంలో ఎవరో ఒకరు మౌనం పాటిస్తే గొడవలు తగ్గుతాయి. అంత మాత్రం చేత మీరు తప్పు చేసినట్లు కాదు. ఇలా చేయడం వల్ల గొడవ తీవ్రత తగ్గుతుంది. దీని వల్ల ఇద్దరి మధ్యా దూరం పెరగుతుంది. కోపం తగ్గాక మీరు ఆవేశంలో ఏం మాట్లాడుతున్నారో తెలియడం లేదు, మాట్లాడే తీరు మార్చుకోమని సున్నితంగా చెప్పాలి.

ఈ సూత్రం దంపతులు ఇద్దరికీ వర్తిస్తుంది మరి.

**రాజీపడటం..** ఎంత ప్రేమిస్తే ఏం ప్రయోజనం.. రాజీపడే మనస్తత్వం లేకపోతే అదంతా బూడిదలో పోసిన పన్నీరే అవుతుంది. బంధంలో ముందుకు సాగాలంటే సానుభూతి, అవగాహన, క్షమాపణలు చెప్పడం.. అలవరచుకోవాలి. ప్రస్తుత కాలంలో ఎక్కువ యువజంటలు ఈ కారణాల వల్లే విడాకుల వరకు వెళుతున్నారని అధ్యయనాలు చెబుతున్నాయ. క్షమాపణ లేని చోటప్రేమ నిలవదు అంటున్నారు నిపుణులు.

**సమన్వయం..** దాంపత్యంలో వృత్తిగత, వ్యక్తిగతి జీవితాన్ని సమనవ్వయం చేసుకోగలిగితేనే మూడుపువ్వులూ ఆరు కాయలుగా కొనసాగుతుంది. ఆఫీసూ, ఇంటి పనులకు పరిమితులు గీసుకోవాలి. ఆఫీసువేళల్లో ఇంటిపనినీ, ఇంటి దగ్గర ఆఫీసు పనులను చేయకూడదు. ఇలా చేయడం వల్ల కుటుంబంతో గడిపే నాణ్యమైన సమయం దెబ్బ తింటుంది. ఈ నాలుగు సూత్రాలను భాగస్వాములు ఇరువురూ అనుసరించి నప్పుడు బంధం మరింత బలంగా బలపడుతుంది. ఇక అపార్థాలకు తావుండదు. □

# చర్మం, జుట్టు మృదువుగా..

కొంచెం కాఫీ తాగితే ఎంత హాయిగా ఉంటుందో.. కాఫీ ప్రియులు తరచుగా చెప్పే మాట ఇది. మూడ్‌ని ఉల్లాసంగా మార్చే కాఫీ సౌందర్య పోషణలోనూ ఉపకరిస్తుందంటున్నారు నిపుణులు. కాఫీ పొడి/గింజల వల్లఎన్నో సౌందర్యపరమైన ప్రయోజనాలున్నాయని చెబుతున్నారు.

**స్క్రబ్‌గా...**

కాఫీపొడి చర్మానికి మంచి స్క్రబ్‌గా పని చేస్తుంది. ఇది చర్మంపై ఉన్న మృతకణాలను సులభంగా తొలగిస్తుంది. ఫలితంగా నిగనిగలాడే మేని మెరుపు సొంతమవుతుంది. ఇందుకోసం స్నానం చేసే సమయంలో కాఫీపొడిని నేరుగా చర్మంపై రుద్దుకుంటే సరిపోతుంది. స్క్రబింగ్ కోసంకాఫీ గింజలను సైతం వాడచ్చు.

**ముడతలు పడకుండా....**

చర్మం ముడతలు పడకుండా యాంటీ ఏజింగ్ క్రీంలను ఉపయోగించడం సహజం. ఈక్రమంలో కాఫీ మంచి యాంటీ ఏజింగ్ ఏజెంట్‌లా పనిచేస్తుంది. దీనికోసం రెండు కప్పుల కాఫీ గింజలకు ఒక కప్పు నీటిని, కొన్ని చుక్కలు టీట్రీ నూనెను కలపాలి. ఈ మిశ్రమాన్ని బ్లెండర్‌తో బాగాకలిపి, బ్రష్‌తో ముఖానికి రాసుకోవాలి. కాసేపటి తర్వాత చల్లని నీటితో శుభ్రం చేసుకోవాలి. ఈ మిశ్రమం చర్మాన్ని బిగుతుగా మార్చడంతో పాటు చర్మం మీద పేరుకున్న మృతకణాలను కూడా తొలగిస్తుంది.

**కళ్ల విషయంలో...** నిద్ర తక్కువ కావడం, ఒత్తిడికి లోనవడం వల్ల కళ్ల కింద నల్లటి వలయాలు వస్తూ ఉంటాయి. వాటి కోసం సహజమైన ఉత్పత్తులతో పాటు మార్కెట్లో దొరికే వాటిని కూడా వాడుతూ ఉంటాం. ఈ క్రమంలో ఒకసారి కాఫీపొడిని కూడా ప్రయత్నించి చూడచ్చంటున్నారు నిపుణులు. కాఫీలో ఉన్న ఔషధ గుణాలు ఒత్తిడిని తగ్గించడంతో పాటు, నిద్ర లేకపోవడం వల్ల అలసటకు గురైన కళ్లను తిరిగి సాధారణ స్థితిని తీసుకొస్తాయి. అలాగే కళ్ల కింద వచ్చే నల్లటి వలయాలను తగ్గించుకోవడానికి మనం ఉపయోగించే క్రీంలో మెత్తగా ఉండే కాఫీపొడి కొద్ది మొత్తంలో కలిపి రాసుకోవాలి. అయితే ఎప్పుడూ కాఫీ పొడిని నేరుగా మాత్రం కళ్ల కింద రాసుకోకూడదు.



**కురుల ఆరోగ్యాన్ని పెంచేలా...**

జుట్టును సంరక్షించుకోవడానికి మనం అనేక రకాల ఉత్పత్తులను ఉపయోగిస్తుంటాం. మరి కాఫీ వల్ల జుట్టుకి కలిగే ప్రయోజనమేంటి అనుకుంటున్నారా? ఇది మంచి కండిషనర్‌గా పనిచేసి జుట్టును మృదువుగా అయ్యేలా చేస్తుంది. దీని కోసం కాఫీపొడిని నీటిలో వేసి బాగా మరిగించాలి. తర్వాత దీనిని ఒక గిన్నెలోకి వడపోయాలి. ఈ నీటిని జుట్టుకు అప్లై చేసి ఇరవై నిమిషాల తర్వాత శుభ్రం చేసుకోవాలి. కాఫీపొడి జుట్టుకు కలరింగ్ ఏజెంట్‌లా కూడా పనిచేస్తుంది. □

# ఎండ నుంచి రక్షగా !

**ఎండలు ఎంతలా మండిపోతున్నా మనం బయటకు వెళ్లి తీరాల్సిందే! అలా వెళ్లేటప్పుడు వాటర్ బాటిల్‌ని తీసుకెళ్తున్నారా? అందులో ఉత్తనీరుని కాకుండా ఇవి కూడా జోడించండి.**



ఎండ నుంచి ఉప శమనంతో పాటు పోషకాలు కూడా అందుతాయి.

★ నీటిని కొద్దిగ తేనె, నిమ్మరసం, దంచిన అల్లం కలిపితే.. శరీరం నుంచి వ్యర్థాలు బయటకు పోవడంతోపాటు వ్యాధినిరోధకశక్తి పెరుగుతుంది. జీర్ణ సంబంధిత సమస్యలుంటే తొలగిపోతాయి.

★ తరిగిన కీరాదోస ముక్కలు, కచ్చాపచ్చాగా దంచిన పుదీనా ఆకులు కలిపిన నీళ్లు తాగితే ఎండ నుంచి ఉపశమనంతోపాటు, శరీరంలోని మలినాలు బయటకు పోతాయి. బరువు తగ్గడంతోపాటు హైబిపి నుంచి ఉపశమనం ఉంటుంది.

★ సన్నగా తరిగిన ఫైనాపిల్ ముక్కలు, కొబ్బరి ముక్కలు వీటిని నీటికి జోడించి రాత్రంతా ఫ్రిజ్‌లో ఉంచి తెల్లారి తాగి చూడండి. శరీరానికి మేలు చేసే కొవ్వులు అందడంతోపాటు.. ఎండ నుంచి తక్షణ ఉపశమనం కలిగించే ఎలక్ట్రోలైట్లు అందుతాయి.

★. దానిమ్మ గింజలు, దాల్చిన చెక్క వీటిని కలిపి తాగితే బిపి తగ్గి.. వ్యాధినిరోధక శక్తి పెరుగుతుంది.

★ సన్నగా చక్రాల్లా తరిగిన ఆరెంజ్ స్లైసులని నీళ్లలో కలిపి తాగితే బరువు తగ్గడంతోపాటు శరీరం ఎక్కువ సేపు తేమగా ఉంటుంది. □

# ఊబకాయాన్ని నివారించే యోగర్ట్


అనేక వంటల్లో యోగర్ట్ ఉపయోగిస్తుంటాం. ఇంతకీ యోగర్ట్ రుచికి మాత్రమేనా అంటే కాదు. ఇది మంచి పోషకాహారం. ఇందులో క్యాల్షియం, విటమిన్లు, రైబోఫ్లావిన్, భాస్వరం, మెగ్నీసియం, పొటాషియం విస్తారంగా ఉన్నాయి. ఆరోగ్యనిపుణులు దీన్ని ఇమ్యూనిటీ బూస్టర్ అంటారు. యోగర్ట్‌లో ఎన్ని ఆరోగ్య రహస్యాలు దాగి ఉన్నాయో చూడండి. రక్తంలో చక్కెర స్థాయిని క్రమబద్ధం చేస్తుంది. ఎముకలను దృఢంగా ఉంచుతుంది. చర్మాన్ని ఆరోగ్యంగా, మృదువుగా ఉంచు తుంది. అరుచి,ఆకలి మందగించడం లాంటి సమస్యలను నివారిస్తుంది. ఆహారం త్వరగా జీర్ణమయ్యేలా చేస్తుంది. జీవక్రియనుమెరుగుపరుస్తుంది. కడుపు బ్బరం,డయేరియా, మలబద్ధకం లాంటి సమస్యలను నివారి స్తుంది. ఊబ కాయం రానివ్వదు. □



# అందమైన పంచలోహ పట్టీలు




అందెలు,.. ఆడపిల్లలకు రెట్టింపు అందాన్ని తెచ్చిపెడతాయనడంలో సందేహం ఏముంది? ఇవి అమ్మాయిల మనసు దోచుకోవడమే కాదు.. మగవారి గుండెల్లోనూ అలజడి రేపుతుంటాయట. అందుకే కాలి అందియలు ఘల్లుఘల్లుమన రాజహంసలా రావే..గజ్జె ఘల్లుమన్నాదిరో గుండె జల్లుమనానదిరో అంటే సినీ కవులు పట్టాల ప్రత్యేకతను చెప్పకనే చెప్పారు. పట్టీలు, అందియలు, గజ్జెలు..అంటూ ప్రాంతానికో పేరుతో పిలిచే ఇవంటే మగువలకు ఎంతో మురిపెం ఒకప్పుడు పెద్దా, చిన్నా తేడాలేకుండా ప్రతి మహిళా వీటిని ధరించేవారు. అయితే వీటిల్లో ఎక్కువగా వెండివే కనిపిస్తుంటాయి. ఇవి నాడుల్ని ప్రేరేపితం చేసి





ఆరోగ్యంగా ఉంచుతాయనేది పెద్దల నమ్మకం. బంగారాన్ని ధరించేవారు అరుదుగా ఉన్నా.. ఈ మధ్య కాలంలో అచ్చంగా పసిడిని తలపించేలా పంచలోహాలతో చేసిన పట్టీలకూ ప్రాధాన్యం పెరిగింది. పంచలోహాలంటే బంగారం, వెండి, రాగి, జింక్, ఇనుము





అనే ఐదు లోహాల కలయిక. ఇవి అచ్చంగా పుత్తడిని పోలి ఉండటం, మెరుపై ఎక్కువ కాలంల నిలిచి ఉండటంతోవీటితో చేసిన అందెలకూ ఆదరణ లభిస్తోంది. □

# ఉపవాసం



మనమంతా కోరుకునేది ఆనందాన్ని. అందుకు మనశ్శాంతినిచ్చే పూజలూ, ఉపవాసాలూ ఎంతగానో తోడ్పడతాయి. ఉపవాసం గురించి ఆధ్యాత్మికవేత్తలు మనసు ఎంత నిలకడలేనిదో నాలుక కూడా అంతే చంచలమైంది. అది ఎన్నెన్నో రుచులు కోరుకుంటుంది. ఏవేవో తినాలనుకుంటుంది. అలాంటి జిహ్వాచాపల్యాన్ని తగ్గిస్తుంది ఉపవాసం. అంటే కేవలం ఆహారం తీసుకోకపోవడమే కాదు, పుణ్య దినాల్లో దైవాన్ని స్మరిస్తూ గడపటం. భక్తి పేరుతో అనుసరిస్తున్న ఈ ఆచారం శాస్త్ర ప్రకారమూ మంచిదే. 'ఉపవాసం ఉపకారి' అని మనం గుర్తుంచుకోవాలి. ఉపవాసం శారీరకంగా, మానసికంగా చురుగ్గా ఉండేలా చేస్తుంది. ఉపవాసం పూర్తయ్యాక భక్తిశ్రద్ధలతో దైవాన్ని స్మరించుకోవాలి. తర్వాత.. ఆయా కాలాలకు తగ్గట్టు ఆహారం తీసుకోవాలి. పూర్వ రుషులు కందమూలాలు మాత్రం తిని, సరోవరంలో తేటనీరు సేవించి సంవత్సరాల తరబడి తపస్సు చేసుకునేవారు. ఉపవాసం మంచిదైనప్పటికీ బాలలు, వృద్ధులు, రోగులు అభోజనంగా ఉండకూడదు అంటూ హితవు పలికారు. ఉపవాసంతో తోటివారి ఆకలి బాధ అర్థమవుతుందనే ఆంతర్యమూ ఉంది. దాంతో అన్నదానం చేయాలనే స్ఫూర్తి కలుగుతుంది. ఇది అత్యుత్తమ దానం. ఆకలితో ఎవరూ తపించకూడదన్నదే ఉద్దేశం. సాటి మనుషులే కాదు, చుట్టూ ఉన్న మూగజీవాల ఆకలి తీర్చడమూ కర్తవ్యమే. అన్నం మినహా పండ్లు, ఫలహారాలూ అతిగా సేవించడం ఉపవాసం అనిపించుకోదు. ఇది పెద్ద ఉద్దేశానికి ఆటంకమే. అలాగే దేవుడికి కొబ్బరికాయ, పండ్లు, బెల్లం లాంటివి నైవేద్యంగా సమర్పించడంలో ధర్మసూక్ష్మం ఉంది. అవి ప్రసాదంగా తీసుకోవడం వల్ల నీరసం పోయి శక్తి చేకూరుతుంది. ఆహారం అధికమయ్యే కొద్దీ వ్యాధులు ప్రబలే అవకాశం ఉంది. పొట్టలో కొంతభాగం ఖాళీగా ఉంటే జీర్ణప్రక్రియ సవ్యంగా ఉంటుంది. అనారోగ్యాలు దరిచేరవు. తామ సుగుణాన్ని పెంచే ఆహారం కూడదు. సూర్యాస్తమయం తర్వాత తినకూడదు లాంటివి భక్తి, ఆచారం పేరుతో శ్రేయోదాయకం. □

ఆధ్యాత్మికం

# ఆరోగ్యానికి పండ్ల రసాలు


ఆరోగ్యకరమైన జీవితానికి పునాది పసితనంలోనే పడుతుందంటారు. అయితే ఆ పునాదులను నిర్మించే బాధ్యత మాత్రం తల్లిదండ్రుల చేతుల్లోనే ఉంది. బయట ఎండలు మండుతున్నాయి కొంచెం తాగిస్తే ఏమవుతుందిలే అన్న భావనతో కొంతమంది తల్లిదండ్రులు చిన్న పిల్లలకు కూడా కూల్‌డ్రింక్స్, చక్కెరలు అధికంగా ఉండే పానీయాలు వంటివి ఇస్తుంటారు. కానీ వీటి విషయంలో మరింత జాగ్రత్తగా ఉండాలంటున్నారు నిపుణులు. బాల్యంలో చక్కెర పానీయాలు తాగిన పిల్లలు, భవిష్యత్తులో ఊబకాయం బారిన పడే ప్రమాదం ఉందని స్వాన్సీ యూనివర్సిటీ తాజా పరిశోధనలో వెల్లడైంది. అందుకోసైం పరిశోధనకులు 14 వేల మంది బ్రిటిసన పిల్లల ఆహారశైలిని పుట్టిన నాటి నుంచి పెద్దయ్యేవరకూ పరిశీలించారు. అందులో సోడా, కూల్‌డ్రింక్‌లు లాంటి పానీయాలు తాగే అలవాటు ఉన్న రెండేళ్లలోపు పిల్లలు 24 ఏళ్లు వచ్చేసనరికి ఊబకాయం బారిన పడానడరట. కెలోరీలు, కొవ్వు, ప్రొటీన్, పంచదారలు ఎక్కువగ ఉండడమే అందుకు కారణం. అయితే, తాజా పండ్ల రసాలను తాగిన పిల్లల్లో ఈ సమస్య లేదట. అంతేకాదు, ఇవి తాగిన పిల్లలు పెద్దయ్యాక కూడా చేపలు, పండ్లు, ఆకుకూరలు తినడం లాంటి మంచి ఆహార నియామాలు అలవరచుకుంటే, ఈ డ్రింగ్స్ తాగిన పిల్లలు బర్గర్లు, పిజ్జాలు, ఫ్రెంచ్ ఫ్రైస్, మాంసం, చాక్లెట్లు, స్వీట్లు వంటివి అధికంగా తినడానికి అలవాటు పడ్డారట. అదే క్రమంలో వారిలో అనేక అనారోగ్యాలకు హేతువైన ఊబకాయానికి దారితీసిందట. అందుకే తొలినాళ్లలోనే పిల్లలకు ఆరోగ్యకరమైన ఆహారపుటలవాట్లు నేర్పించాలి. అవే వారి ఆరోగ్యానికి శ్రీరామరక్ష! □






# రాష్ట్రంలోనే కోవూరు ప్రత్యేకం

కోవూరు, ఏప్రిల్ 30ప్రభాతవార్త : రాష్ట్ర రాజకీయాలకు కేంద్ర బిందువుగా కోవూరు నియోజక వర్గానికి గతం నుంచే ఒక ప్రత్యేకమైన స్థానం ఉంది. కోవూరు నియోజకవర్గం నుంచి ఎంతో మంది మేధావులు పోటీలు చేసి విజయాలు కూడా సాధించారు. 1962 నుంచి ఇప్పటివరకు 15 పర్యాయాలు ఎన్నికలు జరిగాయి. ప్రస్తుతం 2024 ఎన్నికల్లో ప్రధాన పార్టీలైన వైసీపీ తెలుగుదేశం పార్టీలు ఢీకొంటు న్నాయి. కాంగ్రెస్ అభ్యర్థి రంగంలో ఉన్నా ఆశిం చిన మేర పోటీ ఇస్తున్న దాఖలాలు లేవు. 1951నుంచి 1962వరకు కోవూరు నియోజక వర్గం కమ్యూనిస్టుల కంచుకోటగా ఉండింది. అప్పట్లో కోవూరు నియోజకవర్గం అల్లూరుతో కలిసి ద్విసభ్య నియోజకవర్గంగా కూడా ఉండింది. అప్పట్లో కోవూరు నుంచి కమ్యూ నిస్టు పార్టీ అభ్యర్థులుగా బసవారెడ్డి శంకరయ్య, సర్గా వేమయ్యలు కూడా గెలుపొందడం జరి గింది. తొలిసారిగా 1962లో కమ్యూనిస్టులపై పోటీ చేసిన రేబాల దశరథరామిరెడ్డి గెలుపొంది అసెంబ్లీ స్పీకర్‌గా కూడా బాధ్యతలు నిర్వహించారు. అదేవిధంగా 1972-78 ఎన్నికల్లో రామన్నపాలెం గ్రామానికి చెందిన పెళ్లకూరు రామచంద్రారెడ్డి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా రెండు పర్యాయాలు విజయం సాధించి



నల్లపరెడ్డు విజయం సాధించగా.. రెండు పర్యాయాలు పోలం రెడ్డి శ్రీనివాసులురెడ్డి విజయం సాధించారు. ప్రస్తుతం ఈ ఎన్నికల్లో సుదీర్ఘ రాజకీయ అనుభవం ఉన్న ప్రసన్న కుమార్ రెడ్డితో సామాజిక సేవా కార్యక్రమా లతో పాటు మంచి పేరు ప్రఖ్యాతలు సంపా దించుకున్న వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి పోటీ పడుతున్నారు. గతంలో ప్రజారాజ్యం పార్టీ నుంచి టి. మునెమ్మ మహిళా అభ్యర్థిగా పోటీ పడగా, ప్రస్తుతం వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి రెండవ మహిళా అభ్యర్థిగా ఈ నియో జకవర్గంలో పోటీ చేస్తున్నారు. ప్రస్తుతం ఇరు పార్టీలు ఈ ఎన్ని కలకు ప్రతిష్టాత్మకంగా తీసుకుని ప్రచారం నిర్వహిస్తున్నారు. భారత దేశానికే పొదుపు ఉద్యమానికి పుట్టినిల్లు అయిన లేగుంటపాడు గ్రామం ఈ నియోజకవర్గంలోనే ఉంది. ముఖ్యంగా మహిళా ఓటర్లు

ఇఫ్కో చైర్మన్‌గా, కోస్తా అభివృద్ధి మండలి చైర్మన్‌గా కూడా పని చేసిన అనుభవం ఉంది. ముఖ్యంగా కోవూరు నియోజకవర్గానికి సంబంధించి విడవలూరు మండలం అలగానిపాడు గ్రామానికి చెందిన పుచ్చలపల్లి సుందరయ్యఈ ప్రాంత నివాసే. అదేవిధంగా ఆంధ్రప్రదేశ్‌కు మొదటి ముఖ్యమంత్రిగా పనిచేసిన బెజవాడ



గోపాల్‌రెడ్డి కూడా ఈ నియోజక వర్గ పరిధిలోని బుచ్చిరెడ్డిపాలెం గ్రామానికి చెందినవారు. వీరితో పాటు కావలిలోఎమ్మెల్యేగా గెలి చిన మాగుంట పార్వతమ్మ నివాసం కూడా బుచ్చిరెడ్డిపాలెం గ్రామం కావడమే గమనార్హం. ముఖ్యంగాపార్లమెంట్‌లో మంచి పేరుప్రఖ్యాతలు సాధించిన జమీందార్ వంశానికి చెందిన బెజ వాడ పాపిరెడ్డి కూడా బుచ్చిరెడ్డిపాలెంప్రాంతానికి చెందిన వ్యక్తే..

**- ఇరువర్గాలు ఢీ అంటే ఢీ**

కోవూరు నియోజకవర్గం నుంచి వైసీపీ అసెంబ్లీ అభ్యర్థిగా నల్లపరెడ్డి ప్రసన్నకుమార్‌రెడ్డి, టీడీపీ ఉమ్మడి అభ్యర్థిగా వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డిలు రంగంలో ఉన్నారు. వీరితో పాటు బీఎస్పీ అభ్యర్థిగా కె. అనిల్, కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా ఎన్. కిరణ్ కుమార్‌రెడ్డిలు రంగంలో ఉండగా.. మరో 9 మంది స్వతంత్ర అభ్యర్థులు పోటీలో ఉన్నారు. తెలుగుదేశం పార్టీ ఆవిర్భావం నుంచి 11 జరిగిన ఎన్నికల్లో 9 సార్లు



కూడా ఈ నియోజకవర్గంలోనే అధికంగా ఉండడం గమనార్హం. మహిళలు ఏ పార్టీ వైపు మొగ్గితే వారే అధికారంలోకి వచ్చేందుకు అవకాశం ఉంది. ఈ నియో జకవర్గం నుంచి ఇప్పటి వరకు గెలిచిన అభ్యర్థుల వివరాలు ఇలా ఉన్నాయి. రేబాల దశరథరామిరెడ్డి (1962), కె. వెంకురెడ్డి (1967), పెళ్లకూరు రామచంద్రారెడ్డి (1972, 1978), నల్లపరెడ్డి శ్రీనివాసులురెడ్డి (1983, 1985, 1989), నల్లపరెడ్డి ప్రసన్నకుమార్‌రెడ్డి (1993, 1994, 1999), పోలంరెడ్డి శ్రీనివాసులురెడ్డి (2004), నల్లపరెడ్డి ప్రసన్నకుమార్‌రెడ్డి (2009, 2012), పోలంరెడ్డి శ్రీనివాసులు రెడ్డి (2014), నల్లపరెడ్డి ప్రసన్నకుమార్‌రెడ్డి (2019) ఓటర్ల వివరాలు..మొత్తం 2,64,452, పురుషులు 1,27,698, స్త్రీలు 1,36,729, ఇతరులు 25 మంది ఉన్నారు.

# జహీరాబాద్‌లో బీసీలే కీలకం

-పార్లమెంట్ తలుపులు తట్టేదెవరో?
-బీసీ నేతల మధ్య త్రిముఖ పోరు
-హ్యాట్రిక్ సాధించేందుకు బిబి పాటిల్ యత్నం
-కాంగ్రెస్ ప్రభుత్వ అండతో గెలిచేందుకు శెట్కార్ ధీమా
-బిఆర్ఎస్ కేడర్‌తో గెలిచేందుకు గాలి ప్రయత్నాలు

(ప్రభాతవార్త / జహీరాబాద్) నియోజకవర్గ పునర్వి భజనలో భాగంగా 2019లో ఏర్ప డిన జహీరా బాద్ పార్ల మెంట్ నియోజకవర్గంలో ప్రస్తుత పార్లమెంట్ ఎన్నికలలో త్రిముఖ పోటీ నెలకొంది. కర్ణా టక, మహారాష్ట్ర సరిహద్దున ఉన్న ఈ నియో జకవర్గంలో మైనార్టీలు బీసీలు ఎక్కువగా ఉండ టంతో ఆ వర్గం ఓట్లపైనే గెలుపు ఓటము లు ఆధార



పడి ఉన్నాయి. మూడు ప్రధాన పార్టీలైన కాంగ్రెస్, బిజెపి, బిఆర్ఎస్‌ల నుంచి బిసి వర్గానికి చెందిన అభ్యర్థులే బరిలో ఉన్నారు. బిజెపి నుంచి ప్రస్తుత ఎంపి బిబి పాటల్, కాంగ్రెస్ నుంచి మాజీ ఎంపి సురేశ్‌కుమార్ శెట్కార్‌లు ఇద్దరు ఒకే సమాజిక వర్గమైన లింగాయత్‌లు. బిఆర్ఎస్ నుంచి నూతనంగా పోటీ చేస్తున్న గాలి అనిల్‌కుమార్ మున్నూరు సామాజిక వర్గానికి చెందిన వ్యక్తి. ఈ నియజకవర్గం నుంచి మొదటి సారి 2009లో కాంగ్రెస్ అభ్యర్థి సురేశ్ కుమార్ ఎంపిగా గెలిచారు. ఈ తర్వాత టిఆర్ఎస్ నుంచి పోటీ చేసిన బిబి పాటిల్ 2014, 2019 లలో ఎంపిగా విజయం సాధించారు. ఈ నియోజక వర్గంలో 16,40,755 మంది ఓటర్లు ఉన్నారు. ఇందులో పురుషులు 8,01,563, మహిళలు 8,39,133 మందిఓటర్లు ఉన్నారు. జహీరాబాద్ పార్లమెంట్ పరిధిలో ఏడు అసెంబ్లీ నియో జకవర్గాలు ఉండగా సంగారెడ్డి జిల్లాలోని జహీరాబాద్, అందోల్, నారాయణఖేడ్ శాసనసభలు ఉన్నాయి. కామారెడ్డి జిల్లాలోని కామారెడ్డి, ఎల్లారెడ్డి, బాన్సువాడ, జుక్కల్ నియోజకవర్గాలు ఉన్నాయి. ఏడు నియోజకవర్గాల్లో 4 నియోజక వర్గాలైన అందోల్,నారాయణఖేడ్, జుక్కల్‌ఎల్లారెడ్డి నియోజకవర్గాల్లో కాంగ్రెస్ శాసనసభ్యులు ఉండగా, బాన్సువాడ, జహీరాబాద్ నియోజకవర్గాల్లో బిఆర్ఎస్ ఎమ్మెల్యేలు, కామారెడ్డిలో బిజెపి ఎమ్మెల్యేలు ఉన్నారు. 2023 అసెంబ్లి ఎన్నికల్లె ఈ పార్లమెంట్ నియోజకవర్గ పరిధిలో కాంగ్రెస్‌పార్టీకి 5,43817 ఓట్లు పోలవగా, బిఆర్ఎస్ పార్టీకి 5,29,648 ఓట్లు, బిజెపికి



1,71,029 ఓట్లు వచ్చాయి. ఈ నియోజకవర్గంలో మూడు లక్షలకు పైగా మైనర్టీ ఓటర్లు ఉండగా మూడు లక్షల వరకు మున్నూరు కాపులు, బీసి సామాజిక వర్గ ఓటర్లు ఉన్నారు. రెండు లక్షల 50 వేలకు పైగా లింగాయత్ ఓటర్లు ఉన్నారు. ఈ నియోజకవర్గ అభ్యర్థి గెలుపుపై మైనార్టీ, బీసి వార్గల ప్రభావం అధికంగా ఉంటుందని చెప్పవచ్చు.

**-హాట్రిక్ సాధించేందుకు బిబి పాటిల్ ప్రయత్నం..**

ప్రస్తుత ఎంపి బిబి పాటిల్ ఎంపిగా హ్యాట్రిక్ సాధించేం దుకు తీవ్రంగా ప్రయత్నాలు చేస్తున్నారు. బిబి పాటిల్ తరఫున ప్రధాన మంత్రి నరేంద్రమోడీ ఇటీవలే అల్లాదుర్గంలో ప్రచారం నిర్వహించారు. దేశవ్యాప్తంగా బిజెపీ అనుకూలం పవనాలు వీస్తున్న సర్వేలు వెల్లడి చేయడంతో తాను ఈసారి కూడా విజయం సాధిస్తానన్న నమ్మకంతో ఉన్నారు. ఇప్పటికే ఆయన పార్టమెంటు నియో జకవర్గంలోని అన్ని అసెంబ్లీ సిగ్మెంట్లలో పర్యటించి ప్రచారం నిర్వహించారు. పార్ల మెంటు పరిధిలో కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యేలు నలుగురు ఉన్నప్పటికీ కేంద్రస్థాయి లో జరుగుతున్నఎన్నికలు కాబట్టి ప్రధానమంత్రి మోడీని దృష్టిలో పెట్టుకుంటా రని, అదేవిధంగా నియోజకవర్గ పరిధిలో తాను చేసిన అభివృద్ధి కార్యక్రమా లు తనకు అండగా ఉన్నాయన్న ధీమాను బీబీ పాటిల్ వ్యక్తం చేస్తున్నారు.

**-ప్రభుత్వ అండతో గెలిచేందుకు సురేశ్‌శెట్కార్ యత్నాలు..**

రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఉండటం, పార్లమెంట్ నియోజకవర్గంలోని 7శాసన సభ స్థానాలకుగాను 4 శాసన సభ స్థానాల్లో కాంగ్రెస్ ఎమ్మెల్యేలు ఉండటం, శాసన సభ ఎన్నికల్లో పార్లమెంట్ నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీకే అధికంగా ఓట్లు పోలవడంతో తన గెలుపు నల్లేరు మీద నడకే అని కాంగ్రెస్ అభ్యర్థి సురేశ్‌కుమార్ శెట్కార్ ధీమాగా ఉన్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన తరువాత అమలుచేస్తున్న సంక్షేమ కార్యక్రమాలు తనకు అనుకూలంగా ఉంటాయని ఆయన భావిస్తున్నారు. కాంగ్రెస్ అభ్యర్థి సురేష్‌కుమార్ శెట్కార్ తరఫున రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్‌రెడ్డి ఇటీవల పెద్ద శంకరంపేటలో ప్రచారం నిర్వహించారు. కాంగ్రెస్ పార్టీ తనకున్న ఓట్ బ్యాంకుతో గెలిచేందుకు ప్రయత్నాలు చేస్తోంది. బిఆర్ఎస్ పై ఉన్న వ్యతిరేకతతో పాటు మైనారిటీ ఓట్లు కాంగ్రెస్ పార్టీకే పడతాయని, బీసీలు కూడా మద్దతుగా ఉన్నారని శెట్కర్ ధీమాతో ఉన్నారు.



**-బిఆర్ఎస్ ఓటు బ్యాంకుతో గాలి ప్రయత్నం..**

గత 10సంవత్సరాలుగా రాష్ట్రంలోఅధికారంలో ఉన్న బిఆర్ఎస్ తన ఓటు బ్యాంకు ను గణనీయంగా పెంచుకోవడంతో ఓ ఓట్ బ్యాంకుతో బిఆర్ఎస్‌అభ్యర్థి గాలి అనిల్ కుమార్ ప్రయత్నాలు చేస్తున్నారు. గ్రామస్థాయిలో తనకున్న క్యాడర్‌తో విస్తృతంగా ప్రచారం నిర్వహిస్తున్నారు. బిఆర్ఎస్ అభ్యర్థి గాలి అనిల్‌కుమార్ తరఫున మాజీ ముఖ్యమంత్రి, బిఆర్ఎస్ అధినేత కల్వకుంట్ల చంద్రశేఖర్‌రావు ఇటీవల సంగారెడ్డిలో ప్రచారం నిర్వహించారు. కాంగ్రెస్ పార్టీ వచ్చిన తరువాత విద్యుత్ కోతలు అమలుకావడం, ఆరు గ్యారంటీలు సక్రమంగా అమలుకావడం లేదని గాలి అనిల్‌కుమార్ ప్రచారంచేస్తున్నారు. కేవలం మూడునెలల్లోనే కాంగ్రెస్‌పార్టీపై ప్రజలు వ్యతిరేకభావంతో ఉన్నారని దీనితో ఈసారి జహీరాబాద్‌లో బిఆర్ఎస్ విజయం తథ్యమ ని ఆయన పేర్కొంటున్నారు. ఏదేమైన ఈ నియోజకవర్గంలో ప్రధాన పార్టీల తరపున ముగ్గురు బిసి నాయకు లు పోటీ చేస్తుండటంతో వారి మధ్య తీవ్ర పోటీ నెల కొంది.

# పొన్నూరులో పసందైన పోరు

(ప్రభాతవార్త / పొన్నూరు) సార్వత్రిక ఎన్నికలకు గడువు చేరువ కావడంతో ఆయా రాజకీయ పార్టీలు ప్రచారం ముమ్మరం చేశాయి. ప్రధాన రాజకీయ పక్షాలయిన వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ, తెలుగుదేశం పార్టీ అభ్యర్థులు నియోజకవర్గాన్ని పలుమార్లు చుట్టేశారు. ఇంటింటి ప్రచారంలో రెండు పార్టీలు పోటాపోటీగా ఉన్నాయి. నియోజకవర్గ బలాలను అంచనా వేయడంలో రెండూ గెలుపు గుర్రం తమదేనంటూ ధీమా వ్యక్తం చేస్తున్నాయి. గత ఎన్నికల ను పరిశీలించినట్లయితే తెలుగు దేశం పార్టీ ఆవిర్భావం నుంచి జరిగిన ఎన్నికల్లో ఆ పార్టీ ఆరు సార్లు విజయబావుటా ఎగురవేసింది. కాంగ్రెస్ పార్టీ రెండు పర్యాయాలు గెలుపొందగా వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ గత ఎన్నికల్లో విజయబావుటా ఎగుర వేసింది. స్వర్గీయ నందమూరి తారకరామా రావు పార్టీ స్థాపించి ఆ ఏడాది సార్వత్రిక ఎన్నికల్లో సంగం డెయిరీ ఛైర్మన్‌గా కొద్దిపాటి రాజకీయ అనుభవం వున్న ధూళిపాళ్ళ వీరయ్య చౌదరికి టిక్కెట్ కేటాయించింది. కాంగ్రెస్ పార్టీ ప్రొఫెసర్ ఎన్జీ రంగా తనయుడు నాగేశ్వరరావుకు టిక్కెట్ కేటాయించింది. ఆ ప్రభంజనం లో తెలుగుదేశం పార్టీ ఘన విజయం సాధించింది. ఆ



తర్వాత 1985 ఎన్నికల్లో తిరిగి ఆయా పార్టీలు ఆ ఇరువురికే టిక్కెట్ కేటాయించగా టిడిపి విజయం సాధించడం గమనార్హం. ఆ తర్వాత జరిగిన 1989ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి చిట్టినేని వెంకట్రావు గెలుపొం దారు. 1994నుంచి 2014 వరకు జరిగిన ఎన్నికల్లో వరుసగా ఐదుసార్లు ధూళిపాళ్ళ నరేంద్ర కుమార్ విజయంసాధించారు. రాష్ట్రంలో వైఎస్ రాజశేఖర రెడ్డి ప్రభంజనం నడుస్తున్న తరుణంలో కూడా ఉమ్మడి గుంటూరు జిల్లాలో ఒకే ఒక్కడుగా ధూళిపాళ్ళ నరేంద్రకుమార్ నిలిచారు. దీంతో పొన్నూరు నియోజకవర్గం తెలుగుదేశం పార్టీకి కంచుకోటగా వేళ్ళూ నుకుంది. ఇక్కడఎంతటి ప్రతిభావంతుడైన అభ్యర్థిని ప్రత్యర్థి పార్టీలు రంగంలోకి దించినప్పటికీ తెలుగు దేశం కంచుకోటను బద్దలు కొట్టడం కష్టమే అనే నానుడి ప్రజల నుంచి నాయకుల వరకు వెంటాడింది. వైఎస్ జగన్మోహనరెడ్డి పార్టీపెట్టాక తొలిఎన్నికల్లో ధూళిపాళ్ళ నరేంద్రకుమార్‌పై రావి వెంకటరమణను పోటీకి దించి విఫలమ య్యారు. ఆ తర్వాత 2019లో జరిగిన ఎన్నికల్లో వ్యూహాత్మకంగా కాపు సామాజిక వర్గానికి చెందిన అభ్యర్థి ని రంగంలోకి దించితే గెలుపు ఖాయ మన్న నిపుణుల సూచనల మేరకు వైఎస్సార్ కా ంగ్రెస్ పార్టీ డాక్టర్ ఉమ్మారెడ్డి వెంకటేశ్వర్లుకు బంధువు అయిన కిలారి వెంకట రోశయ్యను రంగంలోకి దింపింది. రాజకీయ చతురత కలిగిన రోశయ్య విజయం సాధించి రాజకీయ పక్షాలలో ఆలోచన నింపారు. ఇప్పటి వరకు పొన్నూరు నియోజకవర్గంలో ప్రధాన పక్షాలు కమ్మసామాజిక వర్గానికి సీటు కేటాయిస్తూ వచ్చాయి. వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ చేసిన ప్రయోగాత్మకం విజయ



వంతం కావడంతో ప్రస్తుత సార్వత్రిక ఎన్నికల్లో తిరిగి కాపు సామాజికవర్గానికి చెందిన అంబటి మురళీకృష్ణకు టిక్కెట్ కేటాయించింది. పొన్నూరు నియోజకవర్గం 1951లో జరిగిన పునర్విభజనలో భాగంగా ఏర్పడింది. ఆ తర్వాత తొలి ఎన్నికలు 1955లో నియోజకవర్గం పేరిట జరిగిన సంద ర్భంలో తొలిఅభ్యర్థులుగా కెఎల్‌పి పార్టీ నుంచి గోవాడ పరంధయ్య గెలుపొందారు. ప్రత్యర్థి బరిలో సిపిఐకి చెందిన జొన్నలగడ్డ జోషి గట్టిపోటీ ఇచ్చారు. ఆతర్వాత 1962లో కాంగ్రెస్ పార్టీ విజయభావుటా ఎగురవేసింది. ఆ బరిలో నన్నపనేని వెంకట్రావు కాంగ్రెస్ అభ్యర్థిగా పోటీ చేయగా పాములపాటి బుచ్చినాయుడు ఎస్‌డబ్ల్యూఏ పార్టీ తర పున నిలబడ్డారు. 1967సార్వత్రిక ఎన్నికల్లో సిపిఎం అభ్యర్థిగా కొల్లా వెంకయ్య పోటీ చేయగా ప్రత్యర్థి పాములపాటి అంకినీడుప్రసాద్‌కు కాంగ్రెస్ తరపున పోటీచేసి విజయం సాధించారు. ఆ తర్వాత 1972లో జరిగిన ఎన్నికల్లో ఇండిపెండెంట్ అభ్యర్థి దొప్పలపూడి రంగారావు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి యలవర్తి మను అనంతరావుపై విజయం సాధించారు. ఆ తర్వాత జనతాపార్టీ విస్తరించుకొని దక్షిణ భారతదేశంలో కూడా రావ డంతో తలశిల వెంకట్రామయ్య ఆ పార్టీ తరపున పోటీ చేశారు. అయితే కాంగ్రెస్ పార్టీ టిక్కెట్ బరిలో దిగిన గోగినేని నాగేశ్వరరావు విజయం సాధించారు. స్వాతంత్ర్య సమరయోధులు, ఉత్తమ పార్లమెంటేరియన్, ప్రొఫెసర్ ఎన్జీ రంగా నిడుబ్రోలు గ్రామ వాసి కావడం ఈ ప్రాంతం రాజకీయ చైతన్యానికి నాంది పలికింది. ఆయన నిర్వహించిన రాజకీయ పాఠశాల నుంచి ఎందరో ఉద్దండులు జాతీయ నాయకులుగా కూడా ముద్ర వేసుకొని సేవలందించారు. ఆయా పార్టీలు మొదటి నుంచి విద్యావంతులైన అభ్య ర్థులకు టిక్కెట్‌కేటాయిస్తూ వచ్చారు. నియో జకవర్గం పునర్విభజన పలుమార్లు జరి గాయి. గతంలో పొన్నూరు నియోజక వర్గం ప్రస్తుతం ఉన్నట్లే చేబ్రోలు, పెదకాకాని ప్రాంతాలను కలుపుకొని కొనసాగింది. ఆ తర్వాత పొన్నూరు కేంద్రంగా కాకుమాను, పెదనంది పాడు మండలంలో ఐదు గ్రామాలు కలుపుకొని నియోజకవర్గంగా భాసి ల్లింది. ఈ సార్వత్రిక ఎన్ని కలకు పొన్నూరు, చేబ్రోలు, పెదకాకాని మండలాలు ఓటర్లను కలిగి ఉన్నాయి. 2,27,135మంది ఓట్లు ఉన్నాయి. అందులో పొన్నూరు అర్బన్‌లో 50,437, పొన్నూరు రూరల్‌లో పరిశీలిస్తే 51,740, ఇక చేబ్రోలు 59,548 కాగా పెదకాకాని మండంలో 65,410మంది ఓటర్లను కలిగి ఉంది.

# సాలూరులో రసవత్తర పోటీ!

(ప్రభాతవార్త -సాలూరు) పార్వతీపురం మన్యం జిల్లాలోని సాలూరులో ఎన్ని కల పోరు రసవత్తరంగా ఉంది. డిప్యూటీ సీఎం రాజన్న దొర, ఎన్డీయేకూటమి అభ్యర్థినిగా తెలుగుదేశం పార్టీ నుంచి గుమ్మిడి సంధ్యారాణిల మధ్య పోరు రసవత్తరంగా ఉంది. పోలింగ్ తేదీ దగ్గర పడుతున్న తరుణంలో గెలుపే లక్ష్యంగా ఇద్దరు ఎమ్మెల్యే అభ్యర్థులు తమ ప్రచారాన్ని తమదైన శైలిలో ముమ్మరం చేశారు. సాలూరు నియోజకవర్గం వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి పీడిక రాజన్నదొర, కూటమి అభ్యర్థిని గుమ్మిడి సంధ్యారాణి తమ పార్టీల నాయకులు, కార్యకర్తలతో నియోజకవర్గంలో నిర్వి రామంగా ప్రచారం నిర్వ



హిస్తున్నారు. అయితే ప్రచారం జరుగుతు న్న తీరుని విశ్లేషిస్తే వైసీపీ అభ్యర్థి, డిప్యూటీ సీఎం రాజన్నదొర దూసుకుపోతున్నారు. ఈ ఐదేళ్ల పాలన లో జరిగిన అభివృద్ధిని, ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను వివరిస్తూ ఆయనఓటర్లను ఆకర్షిస్తున్నారు. వినూత్న రీతిలో ప్రచారం చేస్తూ హోదాని మర్చిపోయి ప్రజలతో మమే కమై ప్రచారాన్ని హోరెత్తిస్తున్నారు. నియోజకవర్గంలో ప్రజలలో మంచి వ్యక్తిగా పేరు తెచ్చుకుని నాలుగుసార్లు ఎమ్మెల్యేగా గెలిచిన పీడిక రాజన్నదొర రికార్డ్ సృష్టించి మళ్లీ ఇప్పుడు ఐదోసారి ఎమ్మెల్యేగా గెలుపొందుతామని ధీమాగా ఉన్నారు. కూటమి ఉమ్మడి అభ్యర్థిని గుమ్మిడి సంధ్యారాణి 2004లో కాంగ్రెస్ పార్టీ టికెట్ ఇవ్వకపోవడంతో టీడీపీలో చేరారు. అలాగే 2009లో తెలుగుదేశం పార్టీ తరపున ఎమ్మెల్యేగా పోటీ చేసి కేవలం 1,400 ఓట్లు తేడాతో ప్రత్యర్థి చేతిలో ఓటమిని చవిచూశారు. నియోజకవర్గంలో రాజన్నదొరను ఎదుర్కోవడంలో ఆమె గట్టి ప్రయత్నం చేస్తు న్నారు. ఎక్కడో మారుమూల గ్రామం మర్రి వానివలసకు చెందిన రాజన్నదొర ఎమ్మెల్యేగా గెలిచి గిరిజన శాఖ మంత్రిగా, డిప్యూటీ సీఎంగా నియోజకవర్గ ప్రజలకు అందు బాటులో ఉంటున్నారు. సాత్వికుడు, సిద్దాంతపరంగా మంచి వ్యక్తిత్వం ఉన్న నిజాయితీపరుడుగా ఆయన నియోజక వర్గంలో మంచి పేరు తెచ్చుకున్నారు. అలాగే నియోజకవర్గంలో ఉన్న కవిరిపల్లి గ్రామానికి చెందిన గుమ్మిడి సంధ్యారాణి 2009 నుంచి నియోజకవర్గంలో తెలుగుదేశం పార్టీని బలోపేతం చేసే దిశగా కృషి చేస్తున్నారు. కానీ ఆమె



ప్రయత్నాలు పెద్దగా ఫలించడం లేదని పార్టీ శ్రేణులు విచారం వ్యక్తం చేస్తున్నారు. అయితే, ఆమెకు ప్లస్ పాయింట్ ఏంటంటే, పార్టీ అధిష్టానం ఆశీస్సులు పుష్కలంగా ఉండ డం, ఓడినా, గెలిచినా ఆమె ను పార్టీ అందలం ఎక్కించింది. ఎమ్మెల్సీ గా చేయడంతో పాటు అరకు పార్లమెంటరీ నియోజకవర్గ అధ్యక్షురాలిగాను చేసింది. తాజా ఎన్నికల్లో టిక్కెట్ ఎంత మంది పోటీ పడినా ఆమె వైపే అధిష్టానం మొగ్గుచూపింది. ప్రస్తుత ఎన్నికల నేపథ్యంలో పార్టీ హై కమాండ్ ఆదేశాల మేరకు ఆమె పట్ల అసంతృప్తిగా ఉన్న నాయకులు సైతం ఆమె అభ్యర్థిత్వాన్ని కాదనక ప్రచారంలో పాల్గొంటున్నారు. వైసీపీ ప్రభుత్వం చేసిన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను చూసి తనకు ఓటు వేసి గెలిపించాలని రాజన్నదొర, ఈ ఐదేళ్ళలో వైసీపీ ప్రభుత్వం చేసిందేమీ లేదని ఒక్కసారి తనకు అవకాశం ఇవ్వాలని గుమ్మిడి సంధ్యారాణి ఓటర్లను కోరుతున్నారు. విశేషం ఏంటంటే, వైసీపీలో కూడా కొంత అసంతృప్తి లేకపోలేదు. పోలింగ్ తేదీ దగ్గర పడుతున్న నేపథ్యంలో ఆయా నేతలు కూడా రాజన్నదొర అక్కున చేరే అవకాశం కూడా లేకపోలేదు. ఈ పరిస్థితుల్లో ఇద్దరు అభ్యర్థులూ తమ పార్టీల్లో ఉన్న అసంతృప్తులను సర్దు బాటు చేసుకుం టూనే ఎవరి కి వారే నువ్వా నేనా అన్నట్లు ప్రచా రం నిర్వహిస్తూ నియో జకవర్గం అంతా సుడిగాలి పర్య టనలతో కలియదిరుగుతున్నారు. మరి ప్రజలుఎలాంటి తీర్పునిస్తారోవేచిచూడాలి!

# కొత్తపేటలో పీఠం దక్కేదెవరికి!


(ప్రభాతవార్త / తూర్పుగోదావరి జిల్లా బ్యూరో) ఎన్నికల వేళ రాజకీయ ఎత్తుగడలకు కొత్తపేట నియోజకవర్గం జిల్లాలో సెంటర్ ఆఫ్ ఎట్రాక్షన్‌గా నిలుస్తోంది. నువ్వా నేనా అంటూ వైసీపీ-తెలుగుదేశం అభ్యర్థులు ఎత్తుకుపైఎత్తులు వేస్తూ ప్రచారాల్లో దూసుకుపోతుంటే పోటీలో నేను కూడా ఉన్నా నంటూ కాంగ్రెస్ ప్రచార వాహనం చక్కర్లు కొడుతోంది. తండ్రి మాజీ ఎమ్మెల్యే చిర్ల సోమసుందరరెడ్డి వారసత్వంతో పాటుగా ప్రస్తుత శాసనసభ్యునిగా ఉన్న చిర్ల జగ్గిరెడ్డి కొత్తపేట నియోజకవర్గం లో ఐదోసారి ఎమ్మెల్యే అభ్యర్థిగా బరిలో దిగుతున్నారు. నాలుగు పర్యా యాలు పోటీలో ఉన్న ఆయన 3సార్లు విజయం సాధించారు. అలాగే టీడీపీ-జనసేన-బిజెపి కూటమి అభ్యర్థిగా తెలుగుదేశం నుండి బండారు సత్యానందరావు పోటీలో ఉన్నారు. ఈయన 8వ సారి కొత్తపేట బరిలో దిగు తున్నారు. గత మూడుపర్యాయాలుగా స్వల్పఓట్ల తేడాతో ఓటమి చెందుతున్న బండారు గతంలో 7 పర్యాయాలు పోటీ చేసి మూడు సార్లు కొత్తపేట శాసన సభ్యునిగా నియమితులయ్యారు. సుదీర్ఘ రాజకీయ అనుభవం కల్గిన సత్యానంద రావు గతంలో జగ్గిరెడ్డి తండ్రి చిర్ల సోమసుందరరెడ్డిపై రెండు పర్యాయాలు గెలు పొందారు. అనంతరం జగ్గి రెడ్డిపై ఒకసారి విజయం సాధించి తన రాజకీయ ప్రస్థానాన్ని కొనసాగిస్తున్నారు. కాంగ్రెస్ పార్టీ తరుపున రౌతు ఈశ్వర రావు (కాశి) బరిలో నిలుస్తున్నారు. వృత్తిపరంగా ఆయుర్వేద డాక్టరుగా పనిచేస్తున్న ఆయన గతంలో ఇండిపెండెంట్ అభ్యర్థిగా పోటీ చేసి ఓటమి చెందారు. బహుజన సమాజ్‌పార్టీ తరుపున కాంద్రు వెంకటేష్ తో పాటుగా సుమారుగా పలు పార్టీలకు చెందిన ముగ్గురు, ఇండి పెండెంట్ అభ్యర్థులుగా నలుగురు కొత్తపేట బరిలో నిలిచారు. గత ఎన్నికల్లో తెలుగుదేశం-జనసేన విడివిడిగా పోటీ చేశారు. ఆ ఎన్నికల్లో తెలుగుదేశం అభ్యర్థికి 78వేలపై చిలుక ఓట్లు రాగా, జనసేన అభ్యర్థికి 35,833 ఓట్లు వచ్చాయి. వైసీపీ అభ్యర్థి చిర్ల జగ్గిరెడ్డికి 82,645 ఓట్లు కైవసం చేసుకుని సుమారు నాలుగు వేల మెజార్టీతో గెలుపొందారు. అయితే ఈసారి తెలుగుదేశం-జనసేన కలిసి పోటీ లోకి దిగడంతో వైఎస్సార్‌సిపి అభ్యర్థి చిర్ల జగ్గి రెడ్డి ఆందోళన లో ఉన్నారు. ఎందుకంటే ఆ ఎన్నికల్లో జనసేన చీల్చిన ఓట్లు తెలుగుదేశం విజయానికి అడ్డుకట్ట వేసాయని అంచనా. ఇప్పుడు కలిసి పోటీచేయడంతో ఆ ఓట్ల ని తెలుగుదేశం ఖాతాలో చేరతాయనేది సుస్పష్టం. సుమారు రెండు లక్షల యాభై వేల ఓట్లు కలిగిన కొత్తపేట



నియోజకవర్గంలో ఈ ఎన్నికలు వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ - తెలుగుదేశం పార్టీ మధ్య మాత్రమే పోటీ నెలకొంటోంది. అమలాపురం పార్లమెంటు పరిధి లోకి వచ్చే ఈ నియోజకవర్గంలో రావులపాలెం, కొత్తపేట, ఆత్రేయ పురం, ఆలమూరు మండలాలు ఉన్నాయి. కొత్తపేట నియోజక వర్గం నుంచి 1955లో కాంగ్రెస్ పార్టీ నుంచి కళా వెంకట్రావు, 1959 ఉప ఎన్నికలు. 1962, 1967లో కాంగ్రెస్ పార్టీ నుంచి మంతెన వెంకట సూర్యసుబ్బ రాజు, 1972లో డి.భానుతిలకం, 1978లో జనతాపార్టీ నుంచి సుబ్బరాజు, 1983లో తెలుగు దేశం పార్టీ నుంచి చిర్ల సోమ సుందరరెడ్డి, 1985లో ఐఎస్ రాజు, 1989లో కాంగ్రెస్ నుంచి చిర్ల సోమసుందరరెడ్డి, 1994, 1999లలో తెలుగుదేశం పార్టీ నుంచి బండారు సత్యనారాయణ రావు, 2004లో కాంగ్రెస్ నుంచి చిర్ల జగ్గిరెడ్డి, 2009లో ప్రజారాజ్యం పార్టీ నుంచి బండారు సత్యానందరావు, 2014, 2019లో వైసీపీ నుంచి చిర్ల జగ్గిరెడ్డి విజయం సాధించారు.

# ఏకపక్ష మ్యాచ్‌లకు చెక్

## హైబ్రిడ్ పిచ్‌లపై ఆట
## ఐపిఎల్‌లో మరో ప్రయోగం
### బ్యాటర్లు, బౌలర్లకు సమాన అవకాశం

**న్యూఢిల్లీ:** క్రికెట్ మ్యాచ్‌ల నిర్వహణపై భారత్ మరో కొత్త ప్రయోగానికి తెరతీసింది. ప్రస్తుత ఇండియన్ ప్రీమియర్ లీగ్ (ఐపీఎల్)-2024, సీజను 17లో ఇప్పటికే కొత్త రూల్స్‌తో ప్రయోగాలు చేస్తున్న బిసిసిఐ మరో ప్రయోగానికి రెడీ అయింది. ఏపక్షంగా సాగుతున్న మ్యాచ్‌లకు చెక్ పెట్టే లక్ష్యంతో దేశంలోనే తొలి సారిగా హైబ్రిడ్ పిచ్‌లను ఏర్పాటు చేసే దిశగా భారత్ క్రికెట్ కంట్రోల్ బోర్డు (బిసిసిఐ) చర్యలు చేపట్టింది. తద్వారా బ్యాటర్లు, బౌలర్లకు సమానంగా సహకరించేలా హైబ్రిడ్ పిచ్‌లను అందుబాటులోకి తీసుకువస్తోంది. ప్రస్తుతం క్రికెట్‌లో నాన్ హైబ్రిడ్ పిచ్ (డస్ట్, గ్రీన్ పిచ్)లు వాడుతున్నారు. ఇందులో కొన్ని బ్యాటింగ్‌కు అనుకూలిస్తే, మరికొన్ని బౌలింగ్‌కు సహకరిస్తాయి. ఈ నేపథ్యంలో ఈ ఐపీఎల్ సీజనులో ఎక్కువ శాతం ఏకపక్షంగా సాగుతున్నాయి. బ్యాటర్లే బాదేస్తున్నారు తప్ప బౌలర్ల విజృంభణ అంతంత మాత్రంగానే ఉంటోంది. ఇలా ఈ సీజనులో 200కు పైగా స్కోరులు తరచూ నమోదవుతున్నాయి. 200+ లక్ష్యం కూడా నిలవట్లేదు. ఇప్పటి వరకూ జరిగిన 55 మ్యాచ్‌ల్లో 30 ఇన్నింగ్స్‌ల్లో 200+ స్కోరు, 12 సార్లు 190-200 మధ్య రికార్డ్ స్కోర్లు నమోదయ్యాయి. సన్ రైజర్స్ హైదరాబాద్ అయితే ఏకంగా రెండు సార్ల ఐపీఎల్‌లో కేవలం నాలుగు మ్యాచ్‌ల వ్యవధిలో అత్యధిక స్కోరు రికార్డును బ్రేక్ చేసింది. రాయల్ ఛాలెంజర్స్ బెంగుళూరుతో జరిగిన మ్యాచ్‌లో సన్ రైజర్స్ 287 పరుగుల స్కోరు చేస్తే, ఆ కొండంత లక్ష్యాన్ని ఛేదించే దిశగా బెంగుళూరు జట్టు 262 పరుగుల స్కోరుకు దగ్గరగా వెళ్లింది. ఇక కోల్‌కతా నైట్ రైడర్స్ 223 పరుగులు చేస్తే, రాజస్థాన్ రాయల్స్ ఆఖరు బంతికి ఆ లక్ష్యాన్ని ఛేదించింది.

ఇలా ఈ భారీ స్కోర్ల పోరున్నింటిలో బౌలర్లు దారుణంగా తేలిపోయారనే చెప్పాలి. వీటన్నింటికి కారణం పిచ్ నుండి సహకారం ఏ మాత్రం వారికి లేకపోవడమే. అందుకే ఒక్క మంచి బంతిని కూడా బౌలర్లు సంధించ లేకపోయారు. ఇటువంటి పరిస్థితుల్లో బ్యాటర్లు, బౌలర్లకు సమానంగా సహకరించేలా హైబ్రిడ్ పిచ్‌లను ఏర్పాటు చేస్తున్నారు. హిమాచల్ ప్రదేశ్‌లోని ధర్మశాల స్టేడియం వేదికగా జరిగే ఐపీఎల్ మ్యాచ్ కోసం ఈ హైబ్రీడ్ పిచ్‌లను ఉపయో గించనున్నారు.

ఈ ట్రాక్‌ల్లో సహజసిద్ధమైన గడ్డిని అమరుస్తున్నారు. వీటితో పాటు 5 శాతం పాలిమర్ కూడా కలిసి ఉంటుంది. దీంతో పిచ్‌లు చాలా సేపు తాజాగా ఉంటాయి. బౌలర్లు సమర్థవంతంగా బంతులు సంధించవచ్చు. స్థిరంగా బౌన్స్ రాబట్టవచ్చు. ఈ హైబ్రిడ్ పిచ్‌లపై తొలి మ్యాచ్ ఈ సీజనులో ఈ నెల 9వ తేదీన పంజాబ్ కింగ్స్‌కు, రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు జట్ల మధ్య హైటెన్షన్ మ్యాచ్ జరగనుంది. ఈ రిజల్ట్ ఆధారంగా త్వరలో అహ్మదాబాద్, ముంబయి స్టేడియంలలో కూడా ఈ హైబ్రిడ్ పిచ్‌లను ఏర్పాటు చేయనున్నారు.



# మహిళా టి20లో ఎదురు లేని భారత్

## బంగ్లాతో 5 మ్యాచ్‌ల సిరీస్‌లో 4 ఆధిక్యత
### ఈ నెల 9 జరగనున్న చివరి మ్యాచ్

**న్యూఢిల్లీ:** బంగ్లాదేశ్ టూర్‌లో ఉన్న టీమిండియా మహిళల క్రికెట్ జట్టు వరుస విజయాలతో ఎదురు లేకుండా పోయింది. బంగ్లాదేశ్ మహిళల క్రికెట్ టీమ్‌తో జరుగుతున్న 5 మ్యాచ్‌ల సిరీస్‌లో భారత్ మహిళా టీమ్ తమదైన శైలిలో విరుచుకుపడుతోంది. వరుసగా నాలుగో టీ20లోనూ బంగ్లాదేశ్ జట్టును చిత్తుచేసి ఐదు మ్యాచ్‌ల సిరీస్‌లో 4-0తో ఆధిక్యంలో నిలిచింది. తాజాగా వర్షం అంతరాయం కలిగించిన మ్యాచ్‌లో ఇండియా 56 పరుగులు (డక్ వర్త్) తేడాతో గెలిచింది. 14 ఓవర్లకు కుదించిన ఈ మ్యాచ్‌లో తొలుత ఇండియా 6 వికెట్ల నష్టానికి 122 పరుగుల చొప్పున స్కోర్ సాధించింది.

హర్మన్ ప్రీత్ కౌర్ 26 బంతుల్లో 39 పరుగులు, 5 ఫోర్లు కొట్టగా, రిచా ఘోష్ 15 బంతుల్లో 24 పరుగులు, 3 ఫోర్లు, ఒక సిక్స్, శృతి మంధాన 18 బంతుల్లో 22 పరుగులు, 3 ఫోర్లు, దయాలన్ హేమలత 14 బంతుల్లో 22 పరుగులు, 2 ఫోర్లు, 2 సిక్సులతో రాణించారు. ఇక షఫిలీ వర్మ 4 బంతుల్లో 2 పరుగులకే ఔట్ అయింది. అలాగే సజీవన్ సజన 5 బంతుల్లో 8 పరుగులు, ఒక ఫోరుతో నాటౌట్‌గాను, పూజా వస్త్రాకర్ 2 బంతుల్లో ఒక పరుతోనే ఔటయింది. ఆ తర్వాత బంగ్లాదేశ్ ఉమెన్ టీమ్ టార్గెట్‌ను 125 రన్స్‌గా లెక్కగట్టగా ఛేజింగ్‌లో ఆ టీమ్ 14 ఓవర్లలో 7 వికెట్ల నష్టానికి 68 పరుగుల స్వల్ప స్కోరు మాత్రమే చేసింది. దిలారా అక్తర్ 25 బంతుల్లో 21 పరుగులు, 2 ఫోర్లు, రుబియా హైడర్ 17 బంతుల్లో 13 పరుగులు, ఒక ఫోరు, షహరోఫా ఖతన్ 11 బంతుల్లో 11 పరుగులు చేసి, 2 ఫోర్లు చేసి బంగ్లాదేశ్ జట్టు స్కోరుకు ఊపిరి పోయగా, రీతు మోని 6 బంతుల్లో ఒక రన్, ముర్షిదా ఖాతూన్ 5 బంతుల్లో ఒక రన్, నిగర్ సుల్తానా 2 బంతుల్లో 1 పరుగుతో పేలవ ప్రదర్శన చేశారు. ఈ మ్యాచ్‌లో ప్లేయర్ ఆఫ్ మ్యాచ్ అవార్డు టీమిండియా ప్లేయర్ హర్మన్‌కు లభించింది. ఇక బాంగ్లాదేశ్, భారత్ మధ్య 5 మ్యాచ్‌ల సిరీస్‌లో ఇప్పటి వరకూ 4 మ్యాచ్‌లు జరగ్గా, చివరి మ్యాచ్ ఈ నెల 9వ తేదీన జరగనుంది.




## విశ్వ క్రీడలకు భారత్ అథ్లెట్ల అర్హత

**న్యూఢిల్లీ:** ప్రతిష్టాత్మక పారిస్ ఒలింపిక్స్‌లో భారత్ పురుషుల, మహిళల 4/400 రిలే జట్లు బెర్తును దక్కించుకున్నాయి. నసావు (బహమన్) వేదికగా జరుగుతున్నప్రపంచ అథ్లెటిక్స్ రిలేస్‌లో భారత్‌కు రెండో స్థానం దక్కడంతో ఇరు జట్లకూ ఒలింపిక్స్‌కు కోటా ఖరారైంది. మహిళల విభాగం రెండో రౌండ్ హీట్‌ను తెలుగమ్మాయి జ్యోతికా శ్రీదండి, రూపాలీ చౌదరీ, ఎంఆర్ పూవమ్మ, సుభా వెంకటేషన్ 3 నిముషాల 29.35 సెకన్లలోనే పూర్తి చేసి 3 నిముషాల 28.54 సెకన్లలో పూర్తి చేసిన జమైకా తర్వాత రెండో స్థానంలో నిలిచారు. మరోవైపు 4/400 రిలే రేసులో మహ్మద్ అనాస్, మహ్మద్ అజ్మల్, అరోకియా రాజీవ్, అమోజ్ జాకబ్‌తో కూడిన పురుషుల జట్టు 3 నిముషాల 3.23 సెకన్ల వ్యవధిలో లక్ష్యాన్ని పూర్తిచేసింది. అమెరికా 2 నిముషాల 59.95 సెకన్ల వ్యవధితో అగ్రస్థానాన్ని దక్కించుకుంది.

## ఏసియన్ బాక్సింగ్‌లో భారత్ గోల్డెన్ పంచ్‌లు



**న్యూఢిల్లీ:** ఏషియన్ అండర్-22 యూత్ బాక్సింగ్ చాంపియన్ షిప్ పోటీల్లో భారత యువ బాక్సర్లు తమ ప్రత్యర్థులను పసిడి పంచ్‌లతో అదరగొడుతున్నారు. ఆస్తానా వేదికగా జరిగిన వేర్వేరు కేటగిరీలలో భారత్ బాక్సర్లు ఐదు స్వర్ణాలను కైవసం చేసుకున్నారు. పురుషుల 48 కిలోల ఫైనల్‌లో బ్రిజేష్ 5-0 తేడాతో కిర్గిస్థాన్‌కు చెందిన ముమినోవ్‌ను మట్టి కరిపించాడు. 51 కిలోల విభాగంలో భారత్ బాక్సర్ ఆర్యన్ కిర్గిస్థాన్‌కు చెందిన కమిలోవ్‌ను ఓడించి భారత్ ఆనందాన్ని డబుల్ చేశాడు. అలాగే 63.5 కిలోల విభాగంలో యశ్వర్థన్ 4-1తో తజకిస్థాన్ బాక్సర్ గపురోవ్ రుస్తన్‌ను చిత్తు చేశాడు.

ఇక మహిళా బాక్సింగ్‌లో సైతం భారత్ గోల్డెన్ పంచ్‌లు విసిరారు. మహిళల 52 కిలోల కేటగిరీలో నిషా 5-0తో కజకిస్థాన్‌కు చెందిన ఒటిస్ బెను మట్టికరిపించగా, 52 కిలోల విభాగంలో లక్ష్మి రిఫరీ స్టాప్ ది కాంటెస్ట్ (ఆర్ఎస్‌సి) నిర్ణయంతో మంగోలియాకు చెందిన నొముండరీపై గెలిచి స్వర్ణం గెలుచుకున్నారు. మరో తొమ్మిది మంది తమ ఫైనల్ బౌట్లలో ఓడి సిల్వర్ మెడల్స్‌తో ఇంటిదారి పట్టారు.

# వాణిజ్యం

## ట్రేడింగ్ వేళలు పొడిగింపు ఇప్పట్లో లేనట్లే!

**ముంబై, మే 7:** డెరివేటివ్స్ సెగ్మెంట్‌లో ట్రేడింగ్ సమయంలో పొడిగించేందుకు నేషనల్ స్టాక్ ఎక్స్ఛేంజ్ చేసిన ప్రతిపాదనను మార్కెట్ నియంత్రణ సంస్థ సెబి పక్కన పెట్టింది. స్టాక్‌బ్రోకర్ కమ్యూనిటీలో ఈ అంశంపై ఏకాభిప్రాయం కుదరకపోవడంతో ఈ ప్రతిపాదనను తిరస్కరించింది. ఎన్ఎస్ఇ చీఫ్ ఎగ్జిక్యూటివ్ ఆశిష్ కుమార్ చౌహాన్ ఈ విషయాన్ని వెల్లడించారు. ప్రస్తుతం దేశంలో ప్రధాన ఎక్స్ఛేంజీలైన బిఎస్ఇ, ఎన్ఎస్ఇ కార్యకలాపాలు మధ్యాహ్నం 3.30 గంటలతో ముగుస్తున్నాయి. క్యాష్, ఎఫ్అండ్ఒ సెగ్మెంట్‌లో ట్రేడింగ్ కూడా అదే సమయంతో నిలిచిపోతోంది. అంతర్జాతీయ పరిణామాలకు అనుగుణంగా వ్యవహరించేందుకు వీలుగా తొలి దశలో ఇండెక్స్ ఫ్యూచర్ అండ్ ఆప్షన్స్ ట్రేడింగ్‌ను సాయంత్రం 6 గంటల నుంచి 9 గంటల వరకు నిర్వహించాలని ఎన్ఎస్ఇ సెబీకి ప్రతిపాదించింది. రెండో దశలో రాత్రి 11.30 గంటల వరకు, మూడో దశలో క్యాష్ మార్కెట్ ట్రేడింగ్ గంటలను సాయంత్రం 5 గంటల వరకు పొడిగించాలి తన ప్రతిపాదనల్లో పేర్కొంది. దేశీయ కాలమానం ప్రకారం, మన మార్కెట్ల అనంతరం యూరోపియన్ మార్కెట్లు ప్రారంభమవుతాయి. అమెరికా మార్కెట్లు రాత్రి 7 గంటలకు తెరుచుకుంటాయి. దీనివల్ల మార్కెట్ అనంతరం అంతర్జాతీయంగా ఏదైనా పరిణామం జరిగితే, దానికి అనుగుణంగా ట్రేడర్లు అప్రమత్తం అవ్వడానికి వీలుంటుందని ఎన్ఎస్ఇ పేర్కొంది. ఎన్ఎస్ఇ చేసిన ఈ ప్రతిపాదన పట్ల కొందరు స్టాక్ బ్రోకర్లు అభ్యంతరాలు లేవనెత్తారు. ట్రేడింగ్ సమయం పెంపు వర్క్-లైఫ్ బ్యాలెన్స్‌పై ప్రభావం పడుతుందని అభిప్రాయపడ్డారు.



దీనివల్ల అదనపు మ్యాన్ పవర్ కూడా అవసరం పడుతుందని, నిర్వహణ పరమైన సమస్యలు ఎదుర్కోవాల్సి వస్తుందని సంప్రదాయ స్టాక్ బ్రోకర్లు, సెబీకి తమ అభిప్రాయాన్ని తెలియచేశారు. డిస్కౌంట్ బ్రోకర్లు మాత్రం గడువు పొడిగింపునకు మొగ్గుచూపారు. ఈ ప్రతిపాదనపై భిన్నాభిప్రాయాలు వ్యక్తమైన నేపథ్యంలో ప్రస్తుతానికి ఈ నిర్ణయాన్ని సెబి పక్కనపెట్టింది. భవిష్యత్తులో బ్రోకర్ల మధ్య ఏకాభిప్రాయం కుదిరితే ట్రేడింగ్ సమయం పెంపు పట్టాలెక్కే అవకాశం ఉంది.

## లావాదేవీల్లో ఫోన్‌పే, గూగుల్‌పే టాప్


**ముంబై, మే 7:** యుపిఐ లావాదేవీల విషయంలో ప్రముఖ ఫిన్‌టెక్ సంస్థ పేటిఎం వాటా నానాటికీ తగ్గుతోంది. ఈ యాప్ వేదికగా చేసే యుపిఐ లావాదేవీలు వరుసగా మూడో నెలా క్షీణించాయి. ఏప్రిల్ నెలకుగానూ ఎన్‌పిసిఐ విడుదల చేసిన గణాంకాలు ఈ విషయాన్ని స్పష్టం చేస్తున్నాయి. పేటిఎం వేదికగా మార్చిలో 1230.04 మిలియన్ లావాదేవీలు జరగ్గా, ఏప్రిల్ నెలకొచ్చేసరికి 9శాతం క్షీణించి 1117.13 మిలియన్ లావాదేవీలు మాత్రమే నమోదయ్యాయి. మొత్తం యుపిఐ లావాదేవీల్లో కంపెనీ వాటా సైతం 8.4శాతానికి చేరింది. ఫిబ్రవరిలో ఈ వాటా 10.8శాతంగానూ, మార్చిలో 9.13శాతంగానూఉంది. ఇక యుపిఐ లావాదేవీల్లో ఫోన్‌పే, గూగుల్ పే హవా కొనసాగుతోంది. 6500 మిలియన్ లావా దేవీలతో 48.8శాతం మార్కెట్ వాటాతో ఫోన్‌పే అగ్ర స్థానంలో కొనసాగుతుండగా, 5,027.3 మిలియన్ లావాదేవీలు, 37.8శాతం వాటాతో రెండో స్థానంలో గూగుల్‌పే కొనసాగుతోంది. లావాదేవీలు, మార్కెట్ వాటా పరంగా తక్కువే అయినప్పటికీ, ఇతర యాప్‌ల నుంచి పెద్దగా పోటీ లేకపోవడంతో పేటిఎం మూడో స్థానంలో కొనసాగుతోంది. క్రెడిట్ కార్డు బిల్లుల చెల్లింపుల కోసం ఉపయోగించే క్రెడ్ యాప్ నాలుగో స్థానంలో ఉంది. ఏప్రిల్ నెలలో 138.46 మిలియన్ లావాదేవీలను ఈ యాప్ నిర్వహించింది. పేటిఎం లావాదేవీలతో పోలిస్తే ఎనిమిదోవంతు మాత్రమే.



యుపిఐలావాదేవీల విషయంలో ఫోన్‌పే, గూగుల్‌పే మొదటి నుంచీ ఆధిపత్యం చెలాయిస్తున్నాయి. పేటిఎం మూడోస్థానంలో ఉన్నప్పటికీ, ఒకప్పుడు మెరుగైన మార్కెట్ వాటా ఉండేది. పేటిఎం పేమెంట్స్ బ్యాంకుపై ఎప్పుడైతే ఆర్‌బిఐ చర్యలు తీసుకుందో అప్పటి నుంచి పేటిఎం లావాదేవీల్లో పతనంమొదలైంది. మార్కెట్‌వాటాలో క్షీణత మొదలైంది. ఆ సమయంలో టాప్-2లో ఉన్న యాప్‌ల మార్కెట్ వాటా పెరుగుదల నమోదైంది. ప్రస్తుతం థర్డ్ పార్టీ అప్లికేషన్ ప్రొవైడర్‌గా పేటిఎం వ్యవహరిస్తోంది. స్టేట్ బ్యాంకు ఆఫ్ ఇండియా, యాక్సిస్ బ్యాంకు, హెచ్‌డిఎఫ్‌సి బ్యాంకు, ఎస్ బ్యాంకులు పేటిఎంకు పేమెంట్ సర్వీస్ ప్రొవైడర్ బ్యాంకులుగా వ్యవహరిస్తున్నాయి. ఈ నేపథ్యంలో పేటిఎం తన స్థానాన్ని పదిలం చేసుకోవడానికి ప్రయత్నాలు చేస్తోంది.

## భారత్ ఎఫ్ఎంసిజి 6.6శాతం వృద్ధి

**న్యూఢిల్లీ, మే 7:** భారతీయ ఎఫ్ఎంసిజి పరిశ్రమ 6.6శాతం వృద్ధిని కనబరుస్తుందని ఒక నివేదిక వెల్లడించింది. 2023 మొదటి మూడు నెలల్లో నమోదైన 3.1శాతం వృద్ధితో పోలిస్తే, ఈ త్రైమాసికంలో వాల్యూమ్ పరంగా దానిని అధిగమించిందని నివేదిక పేర్కొంది. ముఖ్యంగా ఒకప్పుడు పట్టణ ప్రాంతాల్లో ఎఫ్ఎంసిజికి మంచి ఆదరణ ఉండగా, రాను రాను అది కాస్త క్షీణిస్తుంది. ఇదే సమయంలో గ్రామీణ ప్రాంతాల్లో వినియోగ వృద్ధి క్రమంగా పెరుగుతోంది. 2024 మొదటి త్రైమాసికంలో గ్రామీణ వృద్ధి, పట్టణ వృద్ధిని మించిపోయింది. గతంలో పోలిస్తే, ఈ త్రైమాసికంలో 5.7శాతం పడిపోయింది. జాతీయ స్థాయిలో ఆహార, ఆహారేతర రంగాలు రెండూ వినియోగ వృద్ధికి దోహదపడ్డాయి. మార్చి 3, 2024 వరకు మూడునెలల్లో, నాన్-ఫుడ్ కేటగిరీకి ఎక్కువ డిమాండ్ ఉంది. అదే ఆహార రంగంలో వాల్యూమ్ వృద్ధి నాలుగవ త్రైమాసికంలో 5.3శాతం నుంచి వరుసగా 4.8శాతానికి తగ్గింది. దీనికి వ్యతిరేకంగా ఆహారేతర వర్గాలు మెరుగుపడ్డాయి. నాలుగవ త్రైమాసికం 2023లో 9.6శాతంతో పోలిస్తే సమీక్ష కాలంలో 11.1 శాతానికి చేరుకుంది. దీనిలో గ్రామీణ ప్రాంతాల్లో నుంచి 12.8శాతం వృద్ధి చెందింది. ప్రత్యేకించి వ్యక్తిగత సంరక్షణ, పర్సనల్ కేర్ అండ్ హోమ్ కేర్ విభాగాలకు మంచి ఆదరణ నెలకొంది. ఎఫ్ఎంసిజి పరిశ్రమలో పెద్ద, చిన్న కంపెనీల మధ్య పోటీ నెలకొంది. పెద్ద కంపెనీలతో పోలిస్తే గత రెండు త్రైమాసికాల్లో చిన్న తయారీదారులు ఆహారేతర విభాగాలలో ఎక్కువ వాల్యూమ్ వృద్ధి రేటును చూపించారని నివేదిక పేర్కొంది.



## నష్టాల్లో ముగిసిన స్టాక్ మార్కెట్లు

**ముంబై, మే 7:** దేశీయ స్టాక్ మార్కెట్ సూచీలు నష్టాల్లో ముగిసాయి. అంతర్జాతీయ మార్కెట్ల నుంచి సానుకూల సంకేతాలు ఉన్నా, సూచీలు గరిష్టస్థాయిలకు చేరడంతో ఇన్వెస్టర్లు లాభాల స్వీకరణకు మొగ్గుచూపారు. ఉదయం సెన్సెక్స్ 73,973.30 పాయింట్ల వద్ద స్వల్ప లాభాల్లో ప్రారంభమైన కాసేపటికే నష్టాల్లోకి జారుకుంది. ఇంట్రాడేలో 73,259.26 పాయింట్ల వద్ద కనిష్టానికిచేరింది. చివరికి సెన్సెక్స్ 383.69 పాయింట్లు నష్టపోయి 73,511.85 పాయింట్ల వద్ద నిలిచింది. నిఫ్టీ కూడా 140.90 పాయింట్లు నష్టపోయి 22,302.50 పాయింట్ల వద్ద నిలిచింది. డాలరుతో మారకంలో రూపాయి విలువ 83.52గా ఉంది. పవర్‌గ్రిడ్ కార్పొరేషన్, ఇండస్ ఇండ్ బ్యాంకు, టాటా మోటార్స్, జెఎస్‌డబ్ల్యూ స్టీల్, హెచ్‌సిఎల్ టెక్నాలజీస్ షేర్లు ప్రధానంగా నష్టపోయాయి. హిందుస్థాన్ యూనిలీవర్, టెక్ మహీంద్రా, నెస్లే ఇండియా, టిసిఎస్, ఐటిసి వంటి షేర్లు లాభాల్లో ముగిసాయి. ఆసియా మార్కెట్లలో సియోల్, టోక్యో, షాంఘై రాణించగా, హాంకాంగ్ మార్కెట్లు నష్టపోయాయి.




## ఆఫీసు అమ్మేస్తున్న అదానీ..

**ముంబై, మే 7:** దేశ ఆర్థిక రాజధాని ముంబైలో అదానీగ్రూప్ కంపెనీ తనకున్న 10 అంతస్తుల ఆఫీసు కార్యాలయాన్ని విక్రయించాలని నిర్ణయించింది. మహానగరంలోని ఎక్కువగా రద్దీ ఉండే కమర్షియల్ ఏరియా అయిన బాంద్రా కుర్లా కాంప్లెక్స్ ఏరియాలో ఉన్న అదానీ రియాల్టీకి చెందిన వాణిజ్య సముదాయాన్ని విక్రయించడానికి సిద్ధమైంది. విక్రయించబోతున్నది అదానీ గ్రూప్ రియల్ ఎస్టేట్ విభాగమైన అదానీ రియాల్టీకి చెందిన కార్యాలయ భవనం అని తెలుస్తోంది. 10 అంతస్తుల ఆఫీస్ బిల్డింగ్ ఇన్‌స్పైర్ బికెసికెసిని విక్రయించేందుకు అదానీ రియాల్టీ కొన్నేళ్లుగా ప్రయత్నిస్తున్న విషయం విదితమే. తాజాగా అదానీ గ్రూప్ ఈ బిల్డింగ్ విక్రయంకోసం అమెరికాకు చెందిన ప్రసిద్ధ ఇన్వెస్ట్‌మెంట్ సంస్థ బ్లాక్‌స్టోన్ గ్రూప్‌తో సీరియస్ చర్చలు జరుపుతున్నట్లు తెలిసింది. ఈ ప్రాపర్టీని అమెరికా ప్రధాన కార్యాలయంగా పనిచేస్తున్న ప్రైవేట్ ఈక్విటీ సంస్థ రూ.1,800 కోట్ల నుంచి రూ.2వేల కోట్లు వెచ్చించి కొనుగోలు చేసేందుకు సిద్ధంగా ఉన్నట్లు సమాచారం. ఇప్పటికే చాలా కాలంగా అదానీ గ్రూప్ రియల్ ఎస్టేట్ డెవలప్‌మెంట్ విభాగం ఈ ప్రాపర్టీని విక్రయించి 10 అంతస్తుల కార్యాలయ భవనాన్ని మానిటైజ్ చేసేందుకు ముమ్మర ప్రయత్నాలు చేస్తున్న విషయం విదితమే. దీని విక్రయానికి అదానీ గ్రూప్ గతంలో బ్రూక్‌ఫీల్డ్ ఇండియా, షాపూర్జీ పల్లోంజీ ఇన్వెస్ట్‌మెంట్ అడ్వైజర్స్‌తో సహా దేశవిదేశాల్లోని ప్రముఖ పెట్టుబడిదారులతో చర్చలు జరిపింది. బ్లాక్‌స్టోన్ గ్రూప్ కూడా ఇంతకుముందు ఆస్తిని కొనుగోలు చేయడానికి ఆసక్తి చూపింది. చాలా సంవత్సరాల తర్వాత అదానీ రియల్టీ మళ్లీ ఆస్తిని కొనుగోలు చేయడానికి అమెరికా సంస్థ ఆసక్తి కనబరుస్తోంది. కరోనా మహమ్మారి సమయంలో అనిశ్చితి కారణంగా 2020లో చర్చలు విఫలమయ్యాయి. అయితే ఇప్పుడు ఆఫీస్ స్పేస్‌కు డిమాండ్ పెరగడంతో బాంద్రా-కుర్లా కాంప్లెక్స్ ప్రాంతం విలువపెరిగింది. కాబట్టి ఈ ప్రాపర్టీని కొనేందుకు అమెరికాపెట్టుబడి సంస్థ తన ఆసక్తిని కనబరుస్తున్నట్లు తెలిసింది.



## ఇంటెల్‌తో మెక్‌కాఫే టైఅప్

**ముంబై, మే 7:** యుఎస్ ఆధారిత సైబర్ సెక్యూరిటీ కంపెనీ మెక్‌కాఫే అమెరికన్‌చిప్ తయారీ సంస్థఇంటెల్ సహకారంతో డీప్‌ఫేక్ డిటెక్షన్ టెక్నాలజీను రూపొందిస్తుంది. కథనాల ప్రకారం మెక్‌కాఫే డీప్‌ఫేక్ డిటెక్టర్ సింథటిక్ కంటెంట్‌ను గుర్తించడానికి ఇంటెల్‌కోర్ అల్ట్రా ప్రాసెసర్‌లలోని న్యూరల్ ప్రాసెసింగ్ యూనిట్ (ఎన్‌పియు)ను వాడు కుంటూ ఏఐ అల్గారిథమ్‌లను అమలు చేస్తుంది. ఇది పని చేస్తుందని కంపెనీ తెలిపింది. ఈ సందర్భంగా మెక్‌కాఫే చీఫ్‌టెక్నాలజీ ఆఫీసర్ స్టీవ్ గ్రోబ్‌మాన్ మాట్లాడుతూ, 'ఇంటెల్‌తో కలిసి పనిచేయడం గొప్ప అనుభవాన్నిస్తుంది. ఏఐ రూపొందించిన డీప్‌ఫేక్‌ల్లో నకిలీ వాటిని గుర్తించేలా కొత్త టెక్నాలజీను వాడుతున్నాం.



డీప్‌ఫేక్ ప్రాసెసింగ్‌కోసం వ్యక్తిగత డేటాను క్లౌడ్‌కు పంపాల్సిన అవసరం లేకుండా విశ్లేషణ మొత్తం డివైజ్‌లోనే జరుగుతుందని మెక్‌కాఫే తెలిపింది. ఈ ప్రక్రియ వినియోగదారు గోప్యతకు ప్రాధాన్యం ఇస్తుందని చెప్పింది. ఈ టెక్నాలజీ పనితీరును 300శాతం మెరుగుపరిచేలా కొత్త విధానం ఉపయోగ పడుతుందని తెలిపింది. రానున్న కొన్ని నెలల్లో డీప్‌ఫేక్ సంబంధించిన విడియోలను కనుగొనేందుకు మరిన్ని ల్యాంగ్వేజీలను వినియోగించనున్నట్లు చెప్పింది. మెక్‌కాఫే డీప్ ఫేక్ డిటెక్టర్ ఏఐ ఆధారిత టెక్నిక్‌లను వినియోగిస్తుంది. ఏఐ ట్రాన్స్‌ఫామ్ ఆధారిత 'డీప్ న్యూరల్ నెట్‌వర్క్' మోడల్‌లతో ఇంటెల్ కోర్ అల్ట్రా ప్రాసెసర్ టెక్నాలజీకు చెందిన ఎన్‌పియును ఉపయోగిస్తున్నాం. దాంతో వినియోగదారులకు శక్తివంతమైన ఏఐ డీప్‌ఫేక్ డిటెక్షన్ సామర్థ్యాలను అందించనున్నామన్నారు.

Printed and Published by GireeshSanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at D.No. 396, Lower Tankbund, Hyderabad - 500 080 Phone : 2764 4999. Fax: 040-27642512, RNI No. 62142/95, Editor : *DamerlaSai Baba, *responsible for selection of news under the PRB Act. Regd.: No.HSD/337/21-22 Air Surcharge: Delhi : 40 Ps.